# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## DEBATES

## OFFICIAL REPORT

Thirty first day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 25th July, 1972.

The House met at Half-past-Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy, in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### INTERNAL ROADS IN PATIGADDA COLONY

391--

* 4-Y Q·—Sri D. Venkatesam (Kuppam):—Will hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether an amount of Rs. 60,000 has been sanctioned by the Government for laying out the interral roads in Patigadda Colony near Begumpet before 31-3-1972;

(b) whether the material, mixing plant etc, brought to the site for this purpose has been shifted to any other place and if so, the reasons therefor;

(c) whether the work has been entrusted to any private contractor or undertaken by the Government themselves; and

(d) whether the work will be taken up and completed during the Financial Year 1972-73 ?

The Deputy Chief Minister (Sri B. V. Subba Reddy) :- (a) Yes, Sir.

(b) Out of the 47 tons of bitumin required for completion of work only 17.40 tons could be procured through Indian Oil Company The Contractor, who brought the machinery, after consuming the available quantity, shifted his machinery to be used on some other work.

(c) The work has been entrusted to a private contractor.

(d) The work will be taken up and completed during the current financial year only provided bitumin is received and weather permits.

Sri D. Venkatesham :—Has the Government received any representation stating that the material supplied is not according to the specifications ?

Sri B. V. Subba Reddy :—We have not received any such complaint from anybody.

Sri D. Venkatesham :—What are the specifications in the agreement?

Sri B. V. Subba Reddy :—Unless we have 47 tons of bitumin all work could not be finished. At that time only 17 tons could be procured. We still require 26 tons to finish the work. The Indian Oil Company has promised to supply the required bitumin now, and the work will be completed soon.

శ్రీ డి. వెంకటేశం :—ప్రస్తుతం ఆ సర్క్యు చేస్తున్నారు. వర్షం ఒకసారి పడితే అవి వెళ్లిపోయేట్లు ఉన్నాయి. చాలా అధ్వాన్న పరిస్థితులలో అక్కడ పనులు జరుగుతున్నాయి. దానిని బాగు చేయించేందుకు ప్రభుత్వం ఏమైనా ప్లానుకొంటుందా?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—వెనిర్ కండిషన్సు చూసుకొని దానిని ఉపయోగిస్తాము కాని if they do not permit, we do not use it.

HOUSING FACILITIES FOR N. G. OS. AT DISTRICT HEAD QUARTERS

392—

* 86 Q.—Sri K. Narasayya (Jangaon) :—Will hon the Deputy Chief Minister be pleased to state :

whether there is any proposal to provide Housing facilities in the District Head Quarters for the N. G. O's in the State?

Sri B. V. Subba Reddy :—Yes, Sir.

శ్రీ కె. నరసయ్య : . ఎంత కాలంనుంచి ఈ స్కీము అమలు జరుగుతున్నది?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—ఈ స్కీము ప్రారంభించి 2 సంవత్సరాలు అవుతుంది. 1972 మార్చి నాటికి 1,100 క్వార్టర్సు పూర్తిచేసి స్వాధీనం చేయడం జరిగింది. ఈ సంవత్సరం

100 quarters are still in progress. There is a scheme for constructing buildings in all the District Headquarters as well as in the city which costs about Rs. 3 crores. If we are able to find the necessary funds, that project will be taken up.

శ్రీ కె. నరసయ్య (పాలకొండ) :—తాలూకా హెడ్ క్వార్టర్సులో కూడా చాలామంది ఎన్. జి. ఓలు ఉన్నారు. వారికి కూడా ఈ ప్రతిపాదన వర్తించేటట్లు చేస్తారా?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—ప్రస్తుతం అటువంటి ప్రతిపాదన ఏమీ లేదు. జిల్లా హెడ్ క్వార్టర్సులోను, సిటీలోను కన్సిడర్ చేయడం జరుగుతున్నది.

శ్రీ కె. పి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—విశాఖపట్టణంలో ఉన్నటువంటి ఎన్, జి. ఓలకు ఇది ఎలా ఉన్నప్పటికి కంపెన్సేటరీ అలవెన్సు ఇవ్వాలని ప్రభుత్వం వారు అనుకొంటున్నారా?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—అది వేరే ప్రశ్న.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా. 7 సంవత్సరాలనుంచి ఈ స్కీము ఉందని అన్నారు. 1,100లు ఇంతవరకు కట్టామని అన్నారు. ఎక్కడెక్కడ కట్టారు? మొత్తం అన్ని డిస్ట్రిక్టులలో కట్టే అవకాశం ఉందా? తెలంగాణాలో ఎన్ని డిస్ట్రిక్టులలో తీసుకున్నారు.

Sri B. V. Subba Reddy :—If it is a question of reading out the details, it will take sometime. Construction of staff quarters at varios places.

| | | | | |
|---|---|---|---|---|
| In the City of Hyderabad | | | ... | 453 |
| Construction of staff quarters at | Vijayawada | N.G.Os. | .. | 94 |
| | | G.Os. | ... | 10 |
| „ | Tirupathi | N.G.Os. | .. | 5 |
| | | G. Os. | .. | 10 |
| „ | Sangareddy | N.G.Os. | . | 36 |
| | | G. Os. | .. | 8 |
| „ | Nizamabad | N.G.Os. | .. | 13 |
| | | G. Os. | .. | 8 |
| „ | Visakhapatnam | N.G.Os. | .. | 125 |
| | | G. Os. | .. | 8 |

I have got all the details with me.

Sri A. Sriramulu (Eluru) :—Is it on rental scheme or on hire-purchase basis?

Sri B. V. Subba Reddy :—We are providing on rental basis. 7½ per cent will be deducted from the salary of the officers.

Sri A. Sriramulu :—Is the Government considering the question of giving these houses on hire-purchase basis?

Sri B. V. Subba Reddy :—That can be taken up at a later stage For the present, they are being given to G. Os. and N, G. Os. on rental basis only.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :—అధ్యక్షా గవర్నమెంటు స్థలాలు టౌన్సులో చాలా ఉన్నాయి. ఆ స్థలాలు కూడా ఈ ఎన్. జి. ఓలకు పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టుకొనడానికి లోను ఇస్తారా? బేసిక్ పేలో 7½% అద్దెకు ఇచ్చేది కాకుండా ఇళ్ల స్థలం ఇస్తూ ఇళ్లు కట్టుకొనేదానికి కూడా అప్పు ఇస్తారా?

Sri B. V. Subba Reddy :—If Associations come forward with such a request, Government will consider, sympathetically and try to allot sites particularly if they are Government sites. For instance the other day at Anantapur they requested. Immediately I asked the Collector to allot the sites if it is not objectionable.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— మొత్తం స్టేటులో ఇళ్లు లేని ఎన్. జి. ఓ. లందరికి ఇళ్ల ప్రొవిజను విషయమై ఎన్ని ఇళ్లు కావలసి వస్తాయని ప్రభుత్వం అనుకొంటున్నది? ఎంతకాలంలోగా ఆ ప్రొవిజను చేయడానికి పూనుకుంటుందో చెప్పగలరా?

Sri B V. Subba Reddy :—Report are being received from Collectors for quarters in all the districts. It is a big problem We would like to solve this problem in a phased programme. Now there is a proposal to construct buildings at a cost of Rs. 3 crores and odd and we are again negotiating for a loan with the L. I. C and the State Government also might be able to find some funds for this scheme.

శ్రీ పి. శ్రీరామమూర్తి (సాగరికటకం) :— అధ్యక్షా 1968లో తెలంగా ఎన్. జి. ఓలకు 100 ఎకరాల సైటు మారేడుపల్లిలో శాంక్షను చేయడం జరిగింది వాళ్ల దగ్గర ఫండ్సు కలక్టు చేసారు. ఆ ఫండ్సు ఎవరి దగ్గర ఉన్నాయి ఇప్పుడు అది ఏ స్టేజిలో ఉంది అది ఎప్పుడు కనస్ట్రక్షను ప్రారంభిస్తారు ఇదే ప్రాతిపదికమీద ఆంధ్ర ఎన్. జి ఓలకు కూడా ఏమైనా హౌస్ క్వార్టర్సులో కనస్ట్రక్టు చేయడానికి అవకాశం ఉందా?

Sri B V. Subba Reddy :—I have no information.

Sri Ch. Parasurama Naidu :—Before we go to the next question, Sir, I invite your attention to the fact that papers relating to today's demands are not at all supplied to us so far-the note about the Excise Demand. Neither yesterday were the papers given to us, nor to day have they been placed on the table of the House.

Mr. Speaker :—I will find out.

## RAODS FROM REPALLE TO NIZAMPATNAM

393—

* 533 Q.—Sri M. Nagi Reddy (Gurajala) :—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the Government have prepared any scheme for laying roads in the coastal area from Repalle to Nizampatnam in Repalle taluk, Guntur District ;

(b) if so, the particulars of the said scheme ;

(c) the estimated expenditure therefor ; and

(d) by what time the said scheme will be completed ?

Sri B. V. Subba Reddy :— The answer is placed on the Table of the House.

## STATEMENT CONTAINING ANSWER TO L. A. Q. No. 533 (STARRED) [* 393]

—o—

(a) Yes, Sir.

(b) & (c) Proforma estimates of the following works have been prepared :

| | | (Rs. in lakhs) |
|---|---|---|
| 1. | Forming and metalling the road from Nizampatnam lock to Nizampatnam | 11.00 |
| 2. | Forming and metalling the road from Nizampatnam to Adavuladeevi with bridge across Paleru | 33.30 |
| 3. | Metalling the road from M. 14/0 of Repalli Pittalavaripalem road via Pedamattapudi | 13.70 |
| 4. | Forming and metalling the road from Molagunta to Kothapalem. | 21.00 |
| 5. | Metalling the road from Pedapalli to Repalli Nizampatnam road in M. 11/0. | 10.00 |
| | | 89.00 |

(b) The above works have not so far been sanctioned. Therefore. the question of indicating the time by which the schemes are to be completed does not arise.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఈ 5 పనులకు సంబంధించి 89 లక్షలు అవుతున్నాయి. ఈ డబ్బుని కేంద్రప్రభుత్వం మనకు ఏమైనా గ్రాంటుగా యిస్తున్నదా లేక అచ్చం మనామే భరించవలసివుంటుందా? కేంద్రప్రభుత్వం యివ్వవలసివుంటే యిప్పటికైనా మంజూరు చేసారా ?

శ్రీ బి వి సుబ్బారెడ్డి :—కేంద్రప్రభుత్వం గ్రాంటు యిచ్చేటటువంటి సమస్య దీనిలో లేదు. కేవలం మన స్టేటుఫండునుంచి మనం ఏదైనా చూసుకోవలసి ఉంటుంది. ఇటీవలనే శ్రీ భగవంతరావుగారు కోస్తల్ డిస్ట్రిక్ట్సుకు సంబంధించినంతరకు కొన్ని రోడ్లు ప్రపోజల్సు పంపించారు. కొన్ని జిల్లాపరిషత్ రోడ్సుకూడా వీరు స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదనకూడా వుంది. ఇందంతాకూడా ఫిషరీసు డిపార్టుమెంటుకు సంబంధించినటువంటిది. Along the coast we propose to lay some road. The scheme is under consideration. We will try to see that it is taken up.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—ఇప్పుడు నిజాంపట్నముంది. ఈ ఫిషరీస్ డిపార్టుమెంటుక్రింద డెవలప్ చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. ఈమధ్య టీము వచ్చి ఇక్కడ సమాధానము చెప్పారు. దీనికి ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి డెవలప్ చేయబోతున్నారు కాబట్టి కొంత కోఆర్డినేట్ చేసి, ఆలస్యము లేకుండా ఏమైనాసరే ఈ రోడ్సు పూర్తి అయితే ఆ రైల్వేలైనుకూడ లింకుకూడ పూర్తి అవుతుంది—నిజాంపట్నంకు ఓడరేవుకు. అందుకని మొత్తం మీద దీనిని కంప్రహెన్సివ్‌గా ఆలోచించి దీనిని ఎక్స్‌పెడైట్ చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—మీరు చెప్పినవిషయాలుకూడ మేము ఆలోచిస్తాము. ఫిషరీసు డిపార్టుమెంటుతో సంప్రదించడం జరిగింది. కాని వాళ్లదగ్గర డబ్బు లేనందువల్ల మళ్లీ మాకే అది రెఫర్ చేశారు. మేము, వాళ్లు ఆలోచనచేసి త్వరలో ఒక నిర్ణయము చేసేటటువంటి ఆలోచన ఉన్నది.

శ్రీ ప్రభాకరరావు :—ఇప్పుడు వారు చదివినవాటికన్నిటికి దాదాపు కోటి రూపాయలు వుంటుందా? తరువాత కోస్టల్ రోడ్సు అన్నారు. వారు చెప్పిన అయిటమ్సులో ఒకటి తప్ప తక్కినవి కోస్టల్ రోడ్సు కావు. అవి తీసుకొంటున్నారు. ఏ స్కీముక్రింద ఫిషరీసు డిపార్టుమెంటు క్రింద తీసుకొంటున్నారా లేకపోతే స్టేట్ హైవేసులో ఇవి ఇంపార్టెంట్ రోడ్సు అని తీసుకొంటున్నారా?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—కోస్టల్ రోడ్సుకు సంబంధించిన రోడ్సుకు 4 కోట్లు ఖర్చు అయ్యేటటువంటివి, ఇప్పుడు అది గవర్నమెంటు కన్సిడరేషనులో ఉన్నది. ఇవన్నీకూడా జిల్లాపరిషత్తు స్వాధీనము చేసుకొనిన తరువాత వాటిని మెయిన్టెయిన్ చేయవలసిన బాధ్యత రోడ్సు అండ్ బిల్డింగ్సు డిపార్టుమెంటుమీద ఉంటుంది కాబట్టి దీనికి ద్రవ్యము ఏవిధముగా కావలసియుంటుందనేది ఆలోచన చేస్తున్నాము

శ్రీ వి. శ్రీకృష్ణ : —ఈ కోస్టల్ రోడ్సు డెవలప్మెంటు విషయంలో సెంట్రల్ గవర్నమెంటు వాళ్లది చాలా అలాట్మెంట్సు ఉన్నాయి. మన సెమినార్లోకూడా ఈ రోడ్సు డెవలప్మెంటుకోసం చాలా అమౌంట్ కేటాయించడంకోసం అవకాశము ఉన్నదని వారు చెప్పారు. అందువల్ల దీనిక సెంట్రలు గవర్నమెంటునుంచి ఫండ్సు తెసుకువచ్చి వీటిని ఆ స్కీమ్సులో చేర్చడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—ఇప్పుడు ప్లాన్ ఫండ్సులోనుండి యేదైనా కొంతవరకు ప్రొవైడ్ చేయాలని అనుకొంటున్నారు. మీరు చెప్పినట్లు మద్రాసు గవర్నమెంటుకు కొంతవరకు సెంట్రల్ గవర్నమెంటు అసిస్టెన్సు ఇచ్చినారు అని వింటున్నాము. దాన్నిగురించి ఫిషరీసుడిపార్టుమెంటు, మేముకూడ విచారించి సెంట్రల్ గవర్నమెంటుతో సంప్రతించడానికి ఏదైనా వీలుంటుందేమో ఆవిధంగాకూడా సహాయము పొందడానికి ప్రయత్నము చేస్తాము.

## Street Lights in Dharmanagar Village

394—

* 588 Q.—Sri P. Sanyasi Rao (Visakhapatnam):—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) why no street lights are provided in Dharmanagar village in Visakhapatnam Municipality, where the residents are predominantly Harijans and other backward classe ;

(b) whether there is no drinking water facilities in the above village ;

(c) if so, the action proposed to be taken to provide lights and taps in that village ?

The Minister for Municipal Administration (Sri M. Manik Rao) :—(a) As there are no proper streets in the area, no street lights could be provided.

(b) There are drinking water facilities in the village. The Municipality has provided 2 public fountains besides one public draw well in the village. There is a proposal to erect one more public fountain.

(c) The Municipality has prepared an estimate for Rs. 42,500 for extending pipeline to Malakonda, Tikkavanipalem and Dharmanagar to serve all the nearby Harijan colonies. The sanction of Public Health Engineering Department is awaited. In view of answer to (a) above the question of providing street lights does not arise.

శ్రీ పి. సన్యాసిరావు :—నాకు బోధపడలేదు. దయచేసి తెలుగులో సెలవివ్వండి

Sri M. Manik Rao—Sir, it is a little difficult for me to answer in Telugu.

Mr Speaker—I shall do it

అక్కడ సరియైనటువంటి వీధులులేవట. అందువలన వీధిదీపాలు పెట్టేటటువంటి సమస్యలేదు. మంచినీటికిగాను మునిసిపాలిటీవారు రెండు పబ్లిక్ ఫవుంటేన్సు ఇదివరకే పెట్టారట, ఇంకొకటి పెట్టేటటువంటి ఆలోచన వున్నది. మునిసిపాలిటీవారు 42,500 తో మాలకొండ, టిక్కావానిపాలెం, ధర్మానగర్ కాలనీసుకు పైపులైన్సు పంపించేదానికి ఒక స్కీము తయారుచేసినారు. పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు డిపార్టుమెంటువారి మంజూరు వేసివున్నారు. 'ఎ' కు ఇచ్చినటువంటి సమాధానమునిబట్టి ఇక వీధిలైట్సుయొక్క ప్రశ్న లేదు.

శ్రీ పి. సన్యాసిరావు :—మొత్తము ఇదంతా వ్రాసినాయిగానివ్వండి. అసలు విషయమేమిటంటే ..

Sri C. V. K. Rao :—Sir, is it a good tradition that where the Minister has got to reply the Speaker should take on his shoulders to discharge that duty. In such a case we shall be in a delicate position because you do not want to put the Speaker in an awkward position. We request you to direct the Minister concerned on a request from the Member to reply.

Mr. Speaker :—When the Minister has expressed his inability to do so. what is the good of my directing him.

Sri C. V. K. Rao :—Can't Minister speak in Telugu? From which country does he come? Timbaktoo or some other country?

Sri M. Manikrao :—I highly object to Mr. C. V. K. Rao's remarks. He is always passing such remarks about the Ministers. Because I could not express in Telugu in respect of certain words, you were kind enough to translate. Unnecessarily, he wants to raise something or the other about these matters. I take serious objection.

Sri C.V.K. Rao :—I am speaking with full responsibility. I want to warn him that he cannot dictate to me.

Sri M. Manikrao :—I do not care. There is a limit to everything.

Sri C.V.K. Rao :—I asked him why he could not give the answer in Telugu. Does he belong to Timbaktu or some other country.

Sri M. Manikrao :—I belong to Hyderabad and I belong to Telangana ...

Sri C.V.K. Rao :—How dare he say ..He has a bad history and he repeats it, If a Minister wants to fight a Member he cannot do that in the House. He should know that he should be obedient to the House.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) :—అధ్యక్షా. తెలంగాణాకు చెందినటువంటి మెంబర్లతో ఆంధ్ర మిత్రులు కొద్దిగా సానుభూతితో వ్యవహరించాలి. ఎందుకంటే తెలుగు భాషలో కొన్ని చిక్కులు ఉన్నాయి.

Mr. Speaker :-I know Telangana people can do much better in Telugu than others.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—అదే నేను మనవిచేస్తున్నాను. వారు ఒకరేకాదు. చాలామంది తెలుగు మాట్లాడేవారు తెలంగాణాలో హిస్టారికల్ బ్యాక్‌గ్రౌండువలన, కర్నాటక, మహారాష్ట్ర, మరి తెలుగులోను సరియైన ఎడ్యుకేషన్‌లోని పరిస్థితులవలన, ఇప్పుడు మేము తెలుగు మాట్లాడినాకూడ ఒక్కొక్కసారి ఉర్దులో వ్యూసు వచ్చిన తరువాత మరల తెలుగులో ట్రాన్స్‌లేట్ చేసుకొని మాట్లాడేటటువంటి ఘటనలుకూడ వస్తున్నాయి. అటువంటప్పుడు, మేము తెలుగులో చాలా చక్కగా ఎక్స్‌ప్రెస్ చేయజాలమన్నంత మాత్రాన స్పీకరుగారు కరెక్టుగా ఒకమార్గంగా తోడ్పడుతూవుంటే, దానిపైన సభ్యులులేచి విమర్శచేయడం అనేది సరియైనదికాదు. ఇది వారుగమనించాలని కోరుతున్నాను.

Sri A Sriramulu :—What is the unparliamentary character of the expression to which the Minister has taken objuction ?

Sri M. Manik Rao :-I take objection to what Sri C V. K. Rao had said and in futur also I am going to say the same thing.

Sri C. V. K. Rao:—What all I said was that a Telugu Minister could not speak in Telugu. I do not understand why Sri Konda Lakshman should go in to the whole thing to such an extent. The dialect may vary. My dialect may also vary, but I want to speak in Telugu.

Mr. Speaker :—We shall take up that issue later on. Let Mr. Sanyasirao put his question, and let the questions be over.

శ్రీ పి. సన్యాసిరావు :—మంత్రిగారు సమాధానం ఏమీ లేదనిచెప్పారు. అయితే భవిషత్‌గురించి చెప్పారు. లేదని సూటిగా సమాధానం చెప్పకుండా ఉన్నారు. లైన్స్ లేవనేదాంట్లో అక్కడి ప్రజలకు లైటింగు ఇవ్వవలసిన బాధ్యత మునిసిపాలిటీకి ఉన్నదా, లేదా అన్నది మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు. వాటర్‌కు ఎస్టిమేట్ చేస్తున్నారట. ఇప్పుడు ఆ ప్రజలకు నీరు లేదు. దానినిగురించి మంత్రిగారు ఏమి ఏర్పాటు చేస్తారు ?

శ్రీ ఎం. మాణిక్‌రావు :—అధ్యక్షా, నేను నా జవాబులో చెప్పాను. The Municipality has provided two public fountains and one public draw-well in the village. There is a proposal to erect one more public fountain. నేను యీ సంవత్సరం ఫామిన్ డ్రాట్‌లో-డ్రింకింగ్ వాటర్ షార్టేజ్ ఉన్నదని చెప్పి అన్ని మునిసిపాలిటీలకు మేము చీఫ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్తునుంచి

ఒక సర్క్యులర్ పంపించాము. గవర్నమెంటు ఆఫ్ ఇండియానుంచి డ్రింకింగ్ వాటర్‌కు తీసుకోవాలంటే పెద్ద చిక్కు ఉంది. మళ్లీ నేను ప్రయత్నం చేస్తూ ఉన్నాను. Where there is acute shortage of water this government can take action అపుడు నేను ప్రపోజల్స్ పంపించాను. We want to know which of the municipalities want how much money. అది కనుక్కొన్న తర్వాత వారు చీఫ్ ఇంజనీర్ పేరు మీద 42 వేల రూపాయల ప్రపోజల్స్ పంపించాము. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మునిసిపాలిటీస్‌కు టెంపరరీగా చిన్నలైన్సులో ప్రొవైడ్ చేసిన దానికి 70 లక్షల రూపాయల డబ్బు అవసరము. ఈ రోజు 32 లక్షలు ఫామిన్ డ్రాఫ్ట్‌నుంచి తీసుకొని జిల్లాలలో ఎక్కడ అవసరము ఉన్నదో అక్కడ ఇచ్చాము. ఈ రిలీజ్‌లో ఇంకా కొన్ని తీసుకోవాలనే ఆలోచన ఉంది. ఈ 42 వేలు ఎస్టిమేటు చేసింది-యీ డబ్బు సాంక్షన్ చేయాలనే ప్రయత్నం రెవిన్యూబోర్డునుంచి చేస్తున్నాము. మొన్న ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను. ఆ స్కీములన్నీ టేకప్ చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు :—లైటింగ్ సంగతి ఏమిటి ?

శ్రీ ఎం. మాణిక్‌రావు :—ధర్మరావ్‌నగర్ స్లమ్ ఏరియా. అక్కడక్కడ గుడిసెలు వేసుకొన్నారు. అది గవర్నమెంట్ లాండ్‌లో ఉంది. స్ట్రీట్‌లైట్స్ కావాలని వారు అడిగింది నిజం. మునిసిపాలిటీ వేయాలన్నది నిజం, అయితే మునిసిపాలిటీవారు ఏమి అంటున్నారంటే లైన్స్ ఉంటే అక్కడక్కడ లైట్స్ పెట్ట వచ్చును. అక్కడక్కడ పాకెట్స్‌లాగా హట్స్ ఉన్నవి, అందువల్ల తీసుకోలేదు. మళ్లీ తీసుకొంటామని చెప్పారు. సన్యాసిరావుగారు సమస్యలు-ప్రకాశంనగర్ వగైరా నాలుగు ఊళ్లు ఉన్నవి. వారికి నేను మనవిచేస్తున్నాను. I am going to Vizag. I will see personally. Whatever is possible there, I will take necessary action.

శ్రీ ఎ. శ్రీరాములు :—అధ్యక్షా, మంత్రిగారు స్ట్రీట్స్‌లేవుకాబట్టి స్ట్రీట్‌లైట్స్ ఎలా ఉంటాయి అని సమాధానం ఇచ్చారు. స్ట్రీట్స్ అన్నవాటికి ఏమైనా స్టాండర్డ్సు ఉన్నవా ? లేకుంటే—అక్కడి ప్రజలు ఎలా తిరుగుతున్నారు ? వారి సమాధానం చాలా కాజువల్‌గా కనిపించింది.

శ్రీ ఎం. మాణిక్‌రావు ; — ఇవి రీసెంట్‌గా డెవలప్ అయిన స్లమ్స్, పాకెట్స్ అక్కడక్కడ గవర్నమెంట్ లాండ్‌లో పెట్టారు. స్ట్రీట్ అంటే-మొదటినుండి ఉండి అటుసైడు, ఇటుసైడు రైట్‌సైడు, లెఫ్టుసైడు కొన్ని కాలనీస్ డెవలప్ అయి ఉంటాయి. అటువంటి స్ట్రీట్స్‌లో ప్రతి 50 గజాలకు ఒక స్ట్రీట్ లైట్ పెట్టాలని ఉంది. అట్లా సిస్టమాటిక్‌గా స్ట్రీట్ లేకపోవటంవల్ల ఇది స్ట్రీట్‌కాదు కాబట్టి ఎట్లా స్ట్రీట్ లైట్ పెట్టాలని ఒక ఆలోచన ఉంది. అది డెవలప్ అయితే అక్కడ స్ట్రీట్ లైటు పెట్టాలనే ఆలోచన ఉంది.

శ్రీ పి. వి. రమణ (అనకాపల్లి) :—వైర్స్ తీసుకువచ్చేటప్పుడు ప్రమాదం కాబట్టి వీధులు కావాలి అంటారు. వీధులు లేకుండా మధ్య స్థలాలు ఉండి గుడిసెలు ఉంటే-వెదర్‌ప్రూఫ్‌వైర్ తీసుకువచ్చి అక్కడలైట్ వేయటానికి అవకాశం ఉంటుందికదా. అక్కడ వీధులు ఏర్పాటు చేయటం సమస్య కాదు, మధ్య స్థలాలు

Elections to the Andhra Pradesh Legislative Assembly held in March, 1972 after making necessary amendments to the Andhra Pradesh Municipal Councils (Conduct of Elections) Rules, 1965. The proposed amendments to the said Rules have not yet been finalised.

(c) As early as possible.

(d) Yes, Sir.

(e) (1) Change in Marking system on the ballot paper by the voter.

(2) Introduction of counter foil ballot paper; and

(3) signing of the ballot paper by the Presiding Officer before it is issued to the voter.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—డి.కి సమాధానం చెపుతూ. ఎలక్షన్స్‌లో ఏమైనా చేంజెస్ ఉంటాయా అంటే—ముద్రలు వేయడంలో చేంజ్ అని చెప్పారు. నా ఉద్దేశ్యంలో ఎలక్షన్స్‌లో చేంజ్ అంటే చైర్మన్ ఎలక్షన్ డైరక్టుగా తేవడానికి ఆలోచన ఉన్నదా? కాన్‌స్టిట్యుయన్సీస్ డివిజన్స్‌లో పంచాయితీలు లాగా, ఒకటి పెద్దదిగా, ఒకటి తక్కువగా ఉండకుండా సీరియల్ నంబర్‌ను బట్టి చేస్తారా? మహిళలు ఎక్కువ ఉన్నచోట మహిళల సీటు, షెడ్యూల్డ్ ట్రైబ్స్, షెడ్యూల్డ్ కాస్టు ఎక్కువ ఉన్నచోట ఆ సీట్సు పెట్టి అలాంటి పద్ధతిలో చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—వార్డ్స్ డిలిమిటేషన్ చేసినప్పుడు యాజ్ పర్ ది సెన్‌సెస్ రిపోర్టు ఆఫ్ 71, ఆ పద్ధతి నుంచి రిజర్వ్ సీట్సు, వుమన్ సీట్సు, జనరల్ సీట్సు, పాప్యులేషన్ పర్సంటేజ్ వైజ్ జనరల్ ప్రొసీజర్ ప్రాకారం చేస్తున్నారని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—చైర్మన్ ఎలక్షన్ డైరక్టుగా జరపుతారా? ఇప్పుడు కాన్‌స్టిట్యుయన్సీస్ ఎలా ఉన్నాయి అంటే—ఒకచోట 1,000 ఓట్లు, యింకో వార్డులో రెండు వేలు, మూడు వేలు ఓట్లు అలా ఉన్నాయి. ప్రభుత్వ పక్షం గెలిచే చోట 1,000 ఓట్లు చేసుకోవడం, ప్రతి పక్షం గెలిచే చోట మూడు వేల ఓట్లు పెట్టడం కాకుండా సీరియల్ నంబర్‌నుబట్టి—పంచాయితీ ఎన్నికలకు పెట్టారు. ఎన్ని ఓట్లు ఉంటాయో చూసి అన్నీ ఈక్వల్‌గా కాన్‌స్టిట్యుయన్సీస్‌కు డివైడ్ చేసి చేశారు. అలా చేస్తారా?

శ్రీ ఎం. మాణిక్‌రావు :—డిమిలిటేషన్‌కు, మొత్తం వార్డువైజ్ ఒక వార్డులో ఎంత ఉండాలి, టోటల్ పాపులేషను ఎట్లా డివైడ్ చేయాలి, ఎన్ని సీట్సు కావాలి అనేదానికి ప్రొసీజర్ ఉన్నది. Last two years there is a High Court decision and strictly they have maintained the physical boundaries of the places. ఆ ప్రకారంగా ఈ సంవత్సరం డిలిమిటేషన్సు, వార్డ్సు జరుగుతాయని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు ప్రశ్న అడిగేటప్పుడు సిస్టమ్ ఏమిటి అని అడిగితే చెప్పాను. డైరక్టు ఎలక్షను కావాలనే దానిని గురించి, మునిసిపల్ చాంబర్ మెంబర్స్, యితర సభ్యులందరు, అపోజిషను లీడర్స్, అప్పర్ హౌస్,

లోయర్ హౌస్‌లో ఉన్నవారందరితో మాట్లాడాను. Consensus of opinion of the members is better to have direct election. That is under active consideration of the Government.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—మంత్రిగారు సి.కి సమాధానం యిస్తూ యాజ్ ఎర్లీ యాజ్ పాసిబిల్ అంటున్నారు. పేపరులో ఫస్టు అక్టోబరుకల్లా మునిసి పాలిటీస్ అన్నీ కాన్‌స్టిట్యూట్ చేస్తాము అన్నారు. యాజ్ ఎర్లీ యాజ్ పాసిబిల్ అంటే ఏమి అర్థం ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—టరమ్స్ లెక్కనుంచి చూస్తే ఫస్టు అక్టోబరు నుంచి రావాలి.

శ్రీ వై. వెంకటరావు :—యాజ్ ఎర్లీ యాజ్ పాసిబిల్ అంటే అర్థం ఏమి ? ఆగస్టు లోపల సాధ్యం అవుతుందా ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—ఫస్టు అక్టోబరులో పెట్టాలని ప్రభుత్వానికి ఆలోచన యున్నది. గౌరవ సభ్యులు క్రొత్త ప్రపోజల్ తీసుకొని వస్తే ఆ ప్రపోజల్ మంచిగా ఉంటే గవర్నమెంటు ఒప్పుకుంటుంది. అపోజిషనువారు చెప్పినది ప్రభుత్వం చాల ఆలోచన చేసి ఒప్పుకుంటుంది. వారి సలహాలు ఆలోచనలో ఉంటాయి. ఫస్టు అక్టోబరు యాజ్ పర్ ది షెడ్యూల్ ఉన్నదని మనవిచేశాను.

శ్రీ ఎమ్. ఆర్. డీన్ (విశాఖపట్నం-2) :—అసెంబ్లీకి పెట్టిన వోటర్స్ లిస్టునే మునిసిపల్ కౌన్సిలరు ఎలక్షన్సుకు పెడతారు. అందులో అనేక తప్పులు ఉన్నాయి. అందులో వోటర్సు నూటికి 20 పేర్లు లేవు. అటువంటి సందర్భంలో మళ్ళీ లిస్టు తయారు చేస్తారా ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—పద్ధతి ప్రకారంగా ఎలక్షను డేటు నోటిఫై అవు తుంది. If a particular name is not there it is to be included. అని చెవుతారు.

శ్రీ ఎమ్. ఆర్. డీన్ :—ప్రింటు చేయించిన దానిలో అనేక తప్పులు ఉన్నాయి. అవి కరెక్టు చేసి క్రొత్త లిస్టులు తయారు చేస్తే బాగా ఉంటుందని ప్రజలు అనుకుంటున్నారు. అలా తయారు చేయడానికి వీలు ఉన్నదా ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—ఆలోచన చేస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మంత్రిగారు సమావేశం వేసి సలహాలు తీసుకొన్నప్పుడు మోర్ డెమొక్రాటిక్ సిస్టమ్ ఆఫ్ ఎలక్షన్సు వచ్చే పద్ధతిలో ఫంక్షనింగ్ కూడ అట్లా జరిగే పద్ధతిలో మునిసిపల్ యాక్టు అమెండింగ్ బిల్ తీసుకువస్తాము అన్నారు. ఆరు నెలలు దాటకుండా టైమ్ లిమిటు పెట్టి ఈ లోపల కమిషనర్సు అన్ని పార్టీలతో కూడిన అడ్వయిజరి బాడీస్ ఫంక్షను చేసేటట్లుగా అరేంజ్‌మెంట్సు చేసి ఆరు నెలల లోపల డెమొక్రాటిక్‌గా ఎలక్షన్సు జరపడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

శ్రీ ఎమ్. మానిక్‌రావు :— గౌరవసభ్యులు కృష్ణగారు చెప్పినట్లు మా కమీషనర్స్ ఆరు నెలలు చూసుకుంటారు. అడ్వయిజరి కమిటీస్ అవసరం ఉండదు.

గౌరవసభ్యులు సంవత్సరం కన్న ఎక్కువ ఉంటే కమిటి పెట్టాలి అని చెపితే గవర్న మెంట్ ఆలోచన చేయవచ్చు. కాని ఈ సలహా తమరు యిచ్చినారు. We are considering.

శ్రీ వి. కృష్ణ :— ఆ సమావేశంలో చాల స్పెసిఫిక్‌గా సజెషన్స్ యిచ్చాము. వారిమీద వదిలిపెడితే ఉన్న కౌన్సిల్స్ కంటె అధ్వాన్నంగా ఉంటుంది. Remedy will be worse than the desease. కాబట్టి ఏవైనా సలహా సంఘాలుగా పెట్టి ఆరు నెలలలో ఫంక్షనింగ్ బాగా జరగాలనేదానిని యాక్సెప్టు చేస్తారా ?

శ్రీ ఎమ్. మానిక్‌రావు :— గౌరవసభ్యులు యిచ్చిన సజెషన్‌ను చాల గౌర వంగానే చూస్తున్నాము. ఆలోచన చేస్తాము.

శ్రీ ఎ. అప్పన్నదొర :— 64 లో క్రొత్త యాక్టు చేసినప్పటికికూడ అప్పుడు ఉన్న అమాత్య శేఖరులు యాజ్ ఎర్లీ యాజ్ పాసిబుల్ ఎలక్షన్ పెడతాను అని స్పెషల్ ఆఫీసర్‌ను పెట్టారు. మూడు ఏండ్లు తీసుకొన్నారు ఎలక్షన్ కండక్టు చేయ డానికి. ఆ మూడు ఏండ్లు, 5 ఏండ్లు యిప్పుడు ఉన్న ప్రాక్టీస్‌ను కంటిన్యు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎమ్. మానిక్‌రావు :— సంవత్సరాలు కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. పరశురామనాయుడు (పార్వతీపురం) :—అసెంబ్లి ఎలక్టొరల్‌రోల్స్, మునిసి పల్ కౌన్సిల్ ఎలక్టొరోల్స్ అవుతున్నాయి. మొన్న ఎలక్షన్‌లలో జరిగిన అనుభవం. 1972 ఎలక్షన్‌కు ఎలక్టొరోల్స్ తయారైంది. అంతకుముందు 70 లో ప్రింట్ అయిన ఎలక్టర్‌రోల్‌లో ఉండే మనుష్యులలో కనీసం 15 పర్సంట్ లేరనో, చచ్చి పోయినట్లు, బ్రతికివున్న వారినీ తీసుకువచ్చి ఎదుట నిలబెట్టిన వారిని కూడా చచ్చి పోయినట్లు ఒక మాసివ్ స్కేల్ రికార్డు అయింది అన్నారు. అంమలో ఏదో ఒక మనిషి పేరు లేదు, అప్లికేషన్ పెట్టుకుంటారనే సాధనం కాదు. సరైన ఎలక్ట రోల్ మునిసిపాలిటికి ఉండాలి. ఎలక్షన్ జరపాలి అంటే రివిజన్ జరిపి చేస్తారా అని కోరుతున్నాను. నేను కూడ మునిసిపల్ కౌన్సిలర్‌గా పాల్గొన్నాను. వార్డుల ఏర్పా టులో— ఒక వార్డులో రెండు వేల వోటర్స్, ఒక వార్డులో మూడు వేల ఓటర్స్ యిలా ఏర్పాట్లు జరిగిఉన్నాయి. వాటిని ప్రభుత్వం వారు అప్రూవ్ చేశారు. పంచా యితీ ఎలక్షన్స్‌లో యిటువంటి పొరపాట్లు జరగకుండా ఒకటినుంచి కొసవరకు ఉండే వాటిని సమానంగా పంపకం చేశారు. అది గవర్నమెంట్ యాక్సెప్టు చేసిన విధానం. అందరికి ఆమోదకరమైన విధానం. ఈ విధానం మునిసిపల్ వార్డ్సు ఫార్మేషన్‌కు కూడ అవలంబిస్తారా ?

శ్రీ ఎమ్. మానిక్‌రావు :—ఇప్పుడే మనవిచేశాను. వైజాగ్ వార్డ్సు, డిమిలి టేషన్ వచ్చినప్పుడు హైకోర్టు డిసిషన్ యిచ్చినది. You must follow the strict procedure on the physical boundaries. ఈ పద్ధతి ఉండాలి అని ఒక డైరక్టివ్ యున్నది. దానిని ప్రభుత్వం ఆలోచన చేసి ఆ పద్ధతిని చేయాలని మనవి చేస్తున్నాను. మునిసిపాలిటీలు 15, 16 కాన్‌స్టిట్యుయన్సీస్ చేసినప్పుడు 100, 300, 400 ఎక్కువ అవుతుంది. ఎందువల్లనంటే—ఫిజికల్ బౌండ్స్ ఆఫ్ ది రోడ్స్ ఆ ప్రకారంగా జరుగుతుందని మనవిచేస్తున్నాను.

Sri A. Sreeramulu :— This delimitation has been done in a very haphazard manner. There are instances where Commissioners have violated the rules issued by the Government. Will the Government review the whole structure if instances are put before it that there has been a clear violation of rules prescribed for delimitation of wards ?

Sri M. Manik Rao :— I am very proud to say in the House that out of 63, 46 or 48 have unanimously passed resolutions as to what the Government has done is perfect. We have only about 7 or 8 municipalities which have got complaints. If any hon. Member brings to my notice, I am prepared to consider about it.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— సి. వి. కె. రావుగారి కాల్ అటెన్షన్‌కు జవాబు యిస్తూ నవంబరు 14 కు క్రొత్త కౌన్సిల్స్ వచ్చేటట్లుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఆ మాటవిని మునిసిపాలిటీలలో ప్రతి వార్డులో కొన్ని వేల రూపాయలు పోటీపడి యిప్పటికే ఖర్చు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం వాయిదా వేయదలచుకుంటే ఖచ్చితంగా యింకా రెండు సంవత్సరాలు జరపము అని చెపితే ఆ బాధలు అన్నీ మిగిలిపోతాయి. ఇప్పుడు హరిజన వాడలలో ఉండే వార్డ్సు జనరల్ సీట్స్, టౌన్‌లో ఉండే వార్డ్సు రిజర్వ్‌డ్ సీట్స్ చేసినారు. ఇది ఏ బేసిస్‌మీద చేసినారు. కావాలనే చేసినారు. దీనిలో మీ ఉద్దేశ్యం ఏమిటి ?

శ్రీ యం. మాణిక్‌రావు :— ప్రభుత్వం ఉద్దేశం ఎప్పుడూ మంచిగానే ఉటుందని మిత్రులు శ్రీనివాసులురెడ్డిగారికి మనవిజేస్తున్నాను. 14 నవంబరుకు క్రొత్తవాడీ వచ్చేది-మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు గురించి, కార్పొరేషన్ యొక్క యాజ్ డిఫరెంటు మునిసిపల్ యాక్ట్ యాజ్ డిపరెంట్. కార్పొరేషన్ ఎలక్షన్సు 14 నవంబరుకు వస్తున్నవని గౌరవసభ్యులకు మనవిజేశాను. ఇంక డిలిమిటేషన్ ఆఫ్ వార్డ్సు విషయంలో ఒక ప్రొసీజరు ఉంది. ఆ వార్డులో హమ్యెస్టు పర్సెంటేజ్ హరిజన్సు వస్తే అది హరిజన్ వార్డుగా డిక్లేర్ చేయడం జరుగుతుంది. ఆ ప్రొసీజర్ దానికి సంబంధించి వుంది. అది పబ్లిష్ చేస్తారు, 30 రోజులు నోటీసు, అబ్జెక్షన్సు కాల్‌ఫర్ చేస్తారు There is an election procedure which the Government is very carefully considering and we are following it.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఎలక్షన్సులో లేడీస్‌కుకూడా రిజర్వేషన్ వుందా? లేడీస్‌మాత్రమే అక్కడ కంటెస్టు చేయాలని జెంట్సు చేయడానికి వీల్లేదని ఆ విధంగా యీ ఎలక్షన్సులో లేడీస్‌కు రిజర్వేషను వుందా? తరువాత, వారి టర్మ్ ఎంత? మూడు సంవత్సరాలా, ఐదు సంవత్సరాలా? తరువాత, నవంబరులో జరుపుతామని మంత్రిగారు స్టేట్‌మెంటు యిచ్చారు కాని, యిక్కడ యాజ్ ఎర్లీ యాజ్ పాసిబుల్ అంటున్నారు. దేనిని మేము నమ్మాలి? వారి స్టేట్‌మెంట్స్‌లో దేనికి మేము విలువ యివ్వాలి? హౌస్‌లో ఒకటి చెబుతారు, బయట ఒకటి చెబుతారు. మేము దేనికి విలువ యివ్వాలి?

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడే చెప్పారుగదమ్మా. కార్పొరేషన్‌కు నవంబర్ 14 న క్రొత్తబాడీ వస్తుందని, రాష్ట్రంలోని యితర మునిసిపాలిటీస్ విషయం నేను చెప్పలేదు అన్నారుగదా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మునిసిపాలిటీస్ విషయమే చెప్పారు.

శ్రీ యం. మాణిక్‌రావు :— మునిసిపాలిటీ వేరు; కార్పొరేషన్ వేరు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— దేనికి సంబంధించి అయినప్పటికి, పేపర్‌లో ఒక స్టేట్‌మెంటు వస్తుంది. వారు హౌస్‌లో చెప్పేది వేరొకటిగా ఉంటుంది. దేనికి మేము విలువ ఇవ్వాలి; దేనిని సరియైనదని మేము అర్థంచేసుకోవాలి? రెండేసి మాటలు మాట్లాడుతారు. సరే, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం యివ్వండి.

శ్రీ యం. మాణిక్‌రావు :— ప్రతి మునిసిపాలిటీలో రెండు మూడు లేడీ సీట్సు ఉంటాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఉంటాయి అంటున్నారు. ఎక్కడ ఉన్నాయి రిజర్వుసీట్సు లేడీస్‌కు?

Sri M. Manik Rao:—Ladies have got a seat.

Mr. Speaker:— What Mr. Manika Rao, is my face so unattrative you always turn to the ladies? (Laugher)

శ్రీ సి. వి. కె. రావు :— మునిసిపల్ చట్టంప్రకారంగా జూలైకి కొత్త కౌన్సిల్స్ ఏర్పడాలి. అట్లాచేస్తే, అది శాసనాన్ని గౌరవించడమవుతుంది. గవర్నమెంటు ఇంకా మూడు నెలలు పొడిగించింది. అంటే ఇప్పుడున్న కౌన్సిలును పొడిగించడమన్నమాట. ఇది అక్టోబరు ఎండ్ అవుతుంది. కొత్త కౌన్సిల్సు నవంబరుకల్లా రావాలి. ప్రభుత్వం ఎందుకని డెమొక్రటిక్ ప్రొసీజరు అవలంబించలేము? ఇకపోతే అవి రద్దుచేసి, స్పెషల్ ఆఫీసర్స్‌ను వేశామంటే అది అన్ డెమోక్రటిక్ ప్రొసీజరు అవుతుందని నేను హెచ్చరిస్తున్నాను. కాబట్టి, యీ మూడు నెలలు తదుపరి ఎలక్షన్సు జరపడానికి పూనుకోవడం సరియైనదని నేను అంటున్నాను. దానిపై మంత్రిగారు ఏమంటారు?

శ్రీ యం. మాణిక్‌రావు :— నేను మనవిజేశాను. దీనిని ఎడాప్టు చేయడానికి ఒక ప్రొసీజరు ఉంది. There is some procedure also. Government has given a decision. ఈ పద్ధతి మార్పు చేస్తుందని నోటిఫై చేశాము. అబ్జెక్షన్సు రాలేదు. అందుకే, యీ ప్రాసెస్ అంతా జరుగుతున్నది మూడు నెలలు అయినతరువాత, ఎలక్షన్సు జరుపుతారా, లేదా? అని సి. వి. కె. రావుగారు అడుగుతున్నారు—నేను మనవిజేశాను. ఎలక్షన్సు జరిపించడానికే యిప్పుడు తయారుగా వున్నాము; అదే గవర్నమెంటు ఆలోచన. గౌరవసభ్యులు అందరూ కొత్త పద్ధతి తేవాలని ఆలోచన చేస్తున్నారు. ఆ కొత్తపద్ధతి ప్రకారం ఎలక్షన్సు జరిపించడానికి టైము పడుతుంది. చేస్తారా, లేదా అంటే ఇప్పుడే త్వరగా చెప్పమంటే కష్టమవుతుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— డిలిమిటేషన్ ఆఫ్ వార్డ్సు. రిజర్వేషన్ ఆఫ్ సీట్సు విషయంకూడా మంత్రిగారు ఎందుకు చెప్పడంలేదో నాకు అర్థం కావడంలేదు. ఇందులో చెప్పదగినన్ని డిస్‌పారిటీస్, ఇన్‌జెస్టి చాలా వున్నాయి. 750 సీట్సుకు రెండువేలు, మూడువేలుదాకా యిప్పుడు వుంది. ఇలాంటి డిస్‌పారిటీస్, ఇన్‌జస్టిస్

చాలా ఉన్నాయి ఈ విషయాలను చర్చించారు, అభిప్రాయాలు తీసుకున్నారు; రేపు ఆగస్టులోనే అమెండింగ్ బిల్లు తీసుకొచ్చి, పాస్‌చేయించి, ఎలక్షన్సు జరిపించి డెమోక్రటిక్ ఫంక్షనింగులోకి తీసుకురావాలి. ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? డిస్కస్ చేశారు; అభిప్రాయాలు చెప్పారు; ప్రభుత్వంవద్ద వున్నాయి. దానికి ఎక్కువ టైము పట్టనక్కరలేదు. రేపు ఆగస్టునెలలో ఆ అమెండింగ్ బిల్లు తీసుకువస్తారా?

యం. మాణిక్‌రావు :—ఎలక్షను ప్రొసీజరు ఏమైనా మార్పు వుంటే, రూలుకు అమెండుమెంటు తీసుకురావాలంటే ప్రభుత్వం తీసుకువస్తుంది. డిలిమిటేషన్ ఆఫ్ వార్డ్సు విషయం నేను చెప్పాను. ఒక ప్రొసీజరుగా మేము చేశాము.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—మనకు ఏమి కావాలో అది యాక్టులో పొందుపరచుకోవచ్చు. ఇదివరకు మునిసిపాలిటీ యాక్టులో, పంచాయతీ యాక్టులో వరుసగా, వోటర్సులిస్టునుబట్టి, వార్డ్సు సంఖ్య పెట్టుకుంటే అప్పుడున్న మునిసిపల్ మినిస్టర్ గారు అన్‌డెమొక్రటిక్‌గా చేశారు. యాక్టులో మనం ప్రొవైడ్ చేయవచ్చు. ఎలక్షను ప్రొసీజర్ యాక్టులో ప్రొవైడ్ చేయవచ్చు. యాక్టు, రూల్సు అన్నీ అనుకూలంగా ఫ్రేం చేయవచ్చు. డెమొక్రటిక్ మెథడ్ ప్రకారం ఎలక్షన్సు జరపడానికి, రిజర్వేషన్ ఆఫ్ సీట్సు, డిలిమిటేషన్ ఆఫ్ వార్డ్సు సక్రమంగా చేయడానికిగాను రేపు ఆగస్టు సెషన్‌లో అమెండింగుబిల్లు తీసుకువస్తారా?

Sri M. Manik Rao:—Most of the Municipalities have unanimously decided. This Government is going in a most democratic way and mostly we are adopting what the pepole wanted.

## DRINKING WATER PROBLEM IN SECUNDERABAD AND ITS SUBURBS

397—

* 1184 Q.—Sri L. Narayana (Secunderabad):—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) the short term and long term measures taken by the Hyderabad Municipal Corporation to solve the drinking water problem in Secunderabad and its suburbs;

(b) why the Manjira Pipe line is often getting broken, thereby causing hardships to the people; and

(c) who is responsible for this and what steps are being taken by the Government to prevent recurrence of such breakdown?

Sri M. Manik Rao:—(a) Among the short term measure, water is being conveyed by lorries to the areas not served by Water Supply Distribution system and also to areas where there is distribution system but scarcity is felt due to want of sufficient pressure. In addition bore-wells are being dug throughout the town whereever there is scarcity. As a long term measure remodelling of water supply scheme for Secunderabad was taken up and it is in progress and will be completed in about 2 years.

(b) Due to failure of power supply and due to fluctuation in voltage.

(c) Nobody can be said to be particularly responsible for this. The matter is taken up with the Andhra Pradesh State Electricity Board to avoid the voltage veriations and power failure, to the extent possible so that the breakdowns can be minimised.

శ్రీ యల్. నారాయణ :—మాసంలో రెండు మూడు సార్లు బ్రేక్ డౌన్ అవుతుంది; ఫెయిల్యూర్ అవుతుంది వాటర్ లేక. సికింద్రాబాదులో పరిస్థితి యీవిధంగా ఉన్నది. అయిదు సంవత్సరాలనుంచి, దాదాపు మంజీరా వాటర్ స్కీము వచ్చినప్పటినుంచి ప్రతి మాసం రెండు మూడు రోజులు నీళ్లు లేకుండా పోతున్నవి. లారీస్‌తో సప్లయ్ చేయిస్తామంటున్నారు మంత్రిగారు. మూడు నాలుగు లారీస్ తప్ప మొత్తం సికిందరాబాద్‌కు సప్లయ్ రావడం లేదు. రోజుకు పొద్దున్న ఒక గంట, సాయంత్రం ఒక గంట, రాత్రి రెండు గంటలు నీళ్లు వేసవికాలములో వదలబడు తున్నవి. అందువల్ల చాలా అవస్థ పడుతున్నారు. మొన్న ఆదివారం నాడు మంచినీరు పూర్తిగా లేదు. ప్రతిసారి యీ హౌస్‌లో మంత్రిగారు మంచిగానే చేస్తున్నాం అంటున్నారు. లాంగ్‌టర్మ్, షార్టుటర్మ్ అంటున్నారు. బోర్ వెల్స్ వేశాము అంటున్నారు. సికిందరాబాదు ఏరియాలో మూడు నాలుగు బోర్ వెల్స్ తప్ప లేవు. ఈ వాటర్ ప్రాబ్లెం విషయంలో శ్రద్ధ తీసుకుంటారా ?

శ్రీ యం. మాణిక్‌రావు :—అసలు మంజీరా వాటర్ స్కీము 25 మైళ్లనుండి రావాలి. దానికి మొత్తం మూడు, నాలుగు పంపింగ్ స్టేషన్స్ ఉన్నాయి. ఎక్కడయినా మధ్యలో ఒక పంపింగ్ స్టేషన్ ఫెయిల్ అయితే, దానికి హైలీ స్పీడ్ మీటర్స్ ఉన్నాయి—ఓల్టేజ్‌లో ఏమాత్రం తేడావచ్చినా అది పని చెయ్యదు. ఇంక, మధ్యమధ్య అక్కడక్కడ ఎగ్రికల్చరిస్టు బోర్‌చేసి వాటర్ తీసుకుంటున్నారు, దానిపై పోలీసుతో కేసుపెట్టడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. ఆ సమస్యకూడా నేను అర్థం చేసుకున్నాను. ఆ డిఫెక్టును రెక్టిఫై చేయడానికి ప్రయత్నిస్తున్నాను. కాని, ఎలక్ట్రిసిటీ మన చేతుల్లో లేదు. అప్పుడప్పుడూ వోల్టేజ్ ఫెయిల్యూర్ జరుగుతున్నది. మూడు నాలుగు లారీలుపెట్టి యిప్పిస్తున్నాము. మేము డబ్బు యిప్పించడానికి ప్రయత్నిస్తున్నాం. మంజీరా సెకెండ్ ఫేజ్ '75లో వస్తుందని, యీ డిఫెక్ట్సు వస్తున్నాయని ఆలోచించి, పది లక్షల రూపాయిలు కార్పొరేషన్‌లో, ఫామిన్ రిలీఫ్ క్రింద తీసుకుని, 200 బోర్‌వెల్స్ వేసుకుంటే-యీ బోర్ వెల్ డ్రింకింగ్‌వాటర్‌పర్పస్ నిమిత్తం కాదు-యితర పర్పసెస్ కొరకు; 81 బోర్ వెల్స్ వేశాము: ఇంకా వేస్తున్నాము. Most of the people of the locality are happy with the bore wells. Regarding Secunderabad area, I realise their difficulty. I will try to set right the things.

సైఫ లైను డిఫెక్టువస్తే ఆ రోజుకు నీరురాదని పేపర్లలో పబ్లిష్ చేస్తారు. హైదరాబాదు పట్టణం జనాభా రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ చిక్కువల్లనే ఒక ఫేజు ప్రోగ్రాం పెట్టుకొని కె. ఎల్ రావుగారితో కూడా క్రితం నెల ఒక మీటింగు పెట్టాము. చీఫ్ ఇంజనీరు, ముఖ్యమంత్రిగారు మేమంతా కలిసి ఆలోచనచేసి పెద్ద పెద్ద పరిశ్రమలకు నీరిచ్చే పరిస్థితి ఉండడం లేదని నాగార్జునసాగరునుంచి నీరు తేవాలా, లేక శ్రీశైలం నుంచి-కృష్ణా వాటరు తేవాలా అనేది ఆలోచిస్తున్నాము. ప్రపోజలు ఉన్నది. ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మను, పబ్లిక్ హెల్తు చీఫ్ ఇంజనీరు-ఇటువంటి ముగురు వ్యక్తులతో ఒక సబ్ కమిటీవేసి మూడునెలలలోపల గవర్నమెంటుకు రిపోర్టు

యివ్వాలన్నాము. పిర్రిలిమినరీ సర్వేచేస్తే శ్రీశైలంనుంచి హైదరాబాదుకు 100 మైళ్లు ఉన్నది. మొత్తంలైనుకు 92 క్రోర్సు అవుతుంది. From Srisailam to Hyderabad, it is 100 miles. నాగార్జునసాగరునుంచి తీసుకోవాలంటే 92 మైళ్లు అవుతుంది. We have to pump 40 to 45 miles and the rest of 65 miles we get gravitation from Srisailam and Nagarjunasagar, it is 92 miles. The whole area we have to pump and it is a very difficult thing. Therefore, keeping all these things in view, we have submitted some of the schemes to the Government India.

హౌసింగ్ మినిస్టర్స్ సమావేశం జరిగినప్పుడు మహారాష్ట్ర గవర్నమెంటు, మదరాసు గవర్నమెంటు 5 వ ప్లానులో అర్బన్ డెవలప్‌మెంటు క్రింద........

Mr. Speaker :—We are in the question-hour, Mr. Manik Rao.

Sri M. Manick Rao :—I am always getting this problem, Sir. Hon. Members must know what are the things this Government is doing.

శ్రీ ఎల్. నారాయణ :—ఇంతవరకు ఎన్ని బోర్డువెల్స్ వేశారు ?

శ్రీ ఎం. మాణిక్‌రావు :—84 వెల్స్.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—సికింద్రాబాదులోనే కాదు, హైదరాబాదులో కూడా వాటరు లారీల మీద సప్లయి చేస్తామంటారు.

లారీ సప్లయి చేస్తే మూడు నాలుగు రోజులకంటే ఎక్కువ ఇవ్వరు. Water lorries should have special tanks. Where are you going to get them from ? We are not going to release those things. Women have got to get up at 1 O'clock in the night and bring water. You know the typical Indian mentality, Sir, if the food is not ready in the morning, the husband beats her ? What is this, Sir. What are we trying to do ? మంజీరా వాటర్ పైప్‌లైను కాకుండా పాపులేషను ఎక్కువ అయిపోయింది కాబట్టి పైప్‌లైను వైడెన్ చేయాలని మాట్లాడతారు. ఇందులో ఫాక్టు ఏమిటి ?

శ్రీ ఎం. మానిక్‌రావు :—నీళ్ల బాధ ఉన్నది. సంవత్సరంలో ఆరు నెలల నీళ్ల బాధ ఉన్నది. మా ఏరియాలో లేడీస్ ఎర్లీ మార్నింగ్ లేచి 2-4 ఫర్లాంగులు నడిచివెళ్ళి నీళ్లు తెచ్చుకుంటున్నారు. They are more healthy to-day, Sir. Atleast they are taking morning walk. But, keeping this difficulty in view, I have got special attention for this and Hyderabad city and some of the bigger cities in Andhra Pradesh, we are considering to take steps. But this involves finances and Government is not in a position to give this I am asking the Government of India to give some money for this. I am trying.

Smt. B. Sarojini Pulla Reddy :—Sir, the hon. Minister should not take this so lightly. They are not rich women to go for morning walk. They do not suffer from diabetes or anything. They are very hard working women. దంచుతారు, విసురుతారు. వారికి ఎక్సర్‌సైజు ఎందుకు ? The same old thing he is saying. I have been hearing this from Sri Brahmananda Reddy and now from Sri Manik Rao. It goes on and on. It is not right. These are the necessities of life.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—క్రితం సమావేశంలో కూడా యిది వచ్చింది. మంజీరా నుంచి పైపులద్వారా నీరు తెప్పించితే సికిందరాబాదుకు నీటి కొరత లేకుండా ఉంటుందని చెబుతారు. ఆ పైపులు క్రాక్ అవుతూ వుంటాయి, నీరు రాక బాధ ఉంటోంది. మా ప్రాంతములో ఎక్కడెక్కడ నీళ్లు దొరుకుతాయని బిందెలు వేసుకొని ఇంటింటికీ వస్తుంటారు. డబ్బు లేదు, చేస్తాము, పైప్‌లైన్సు వేస్తున్నాము వోల్టేజి పడిపోతుంది అంటే పైప్‌లైనులు వేసేటప్పుడు యీ సంగతి తెలిసిందా ? They are paying heavy taxes, inspite of that, they are not getting water.

Sri A. Sreeramulu :—Sir, two hours discussion may be permitted on this, Sir.

Mr. Speaker :—We shall see.

శ్రీ ఎం. మాణిక్‌రావు :—వారు ఎంత బాధ పడుతున్నారో అంతకంటే నేను కూడా ఎక్కువ బాధ పడుతున్నాను. మంజీరా స్కీముకు ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు శాంక్షను చేసింది. వర్కు ప్రోగ్రెస్‌లో ఉంది.

DIRECT RECRUITMENT OF SUBORDINATE JUDGES

398—

* 944 Q —Sri Vanka Satyanarayana (Penukonda) : -Will the hon· Minister for Medium Irrigation and Law be pleased to state :

(a) whether the 8th annual conferene of the East Godavari District Bar Federation by a resolution requested the Government to pass suitable legislation and make necessary rules for the direct recruitment of atleast 50% of Subordinate Judges from among the members of the Bar and also provide Provident Fund facilities for legal practitioners in the State; and

(b) if so, the action taken thereon?

The Minister for Medium Irrigation and Law (Sri P. Bai Reddy :—(a) No such resolution has been received by Government in Home (Courts) Department or in the High Court.

(b) Does not arise.

శ్రీ వి. సత్యనారాయణ :—తీర్మానం చేసి పంపించారు. ఈ సబార్డినేట్ జడ్జస్ యొక్క రిక్రూటుమెంటు విషయంలో బేసిస్ ఏమిటి ? డైరెక్టుగా ఎంత పర్సంటేజి తీసుకొంటున్నారు ?

శ్రీ పి. బసిరెడ్డి :—ఇప్పుడున్న రూల్సు ప్రకారం డైరెక్టు రిక్రూటు మెంటు లేదు.

శ్రీ వి. సత్యనారాయణ :—ఆ ప్రపోజలు గురించి ఆలోచిస్తారా ?

శ్రీ పి. బసిరెడ్డి :—కొన్ని ప్రపోజల్సు ఉన్నాయి. కానీ ప్రభుత్వం అంత తీవ్రంగా ఆలోచించడం లేదు యిప్పుడు.

## CONSTITUTION OF SOCIAL WELFARE COMMITTEE

399—

* 557 Q.—Sarvasri D. Venkatesam, M. Nagi Reddy and G. Suryanarayana:—Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) whether the Government has constituted the Social Welfare Committee during the year 1971-72;

(b) whether it is a fact that the Committee has not at all met so far;

(c) whether the Government propose to reconstitute a Committee for the year 1972-73; and

(d) if so, who are the members of the said Committee?

The Minister for Social Welfare (Sri M. V. Krishna Rao):—(a) Yes, Sir.

(b) No, Sir. The Committee met on 1-12-1971.

(c and (d) The matter is under consideration of Government.

శ్రీ డి. వెంకటేశం :— ఆ సమావేశంలో ఏమైనా తీర్మానాలు చేస్తారా? అందులో ప్రతిపాదనలు ఏమిటో తెలియచేస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—తీర్మానాలు ఏమైనా చేశారా అన్నారు. ఎజెండా డిస్కషన్ చేశారు. అందులో చాలా ఉన్నాయి.

శ్రీ వై. వెంకట్రావు (వేమూరు) :—వాటి వివరాలు ఇప్పుడు చెప్పవచ్చును కదా. లేదా టేబులుపై పెట్టించండి.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— చాలా అంశాలున్నాయి. 57 అంశాలున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—టేబిలుపై పెట్టించండి.

శ్రీ డి. వెంకటేశం :—1972-73 కమిటీ కాన్స్టిట్యూటు చేయాలి అన్నారు. ఎంతకాలంలో కాన్స్టిట్యూటు చేస్తారు?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—కన్సిడర్ చేస్తున్నాము. తొందరగానే చేస్తాం.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—1971-72 కమిటీలో నాన్ అఫీషియల్ సభ్యుల పేర్లు చెబుతారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—మొత్తం 57 పేర్లు ఉన్నాయి. అందరూ నాన్ అఫిషియల్ మెంబర్స్. శాసన సభ్యులు కూడా ఉన్నారు.

## R. T. C. BUS FROM NARASAMPET TO GUDUR

400—

* 787 Q.—Sri M. Omkar:—Will the hon. Minister for Transport be pleased to state:

(a) whether the Government have received any proposals or resolutions from the Gudur Panchayat Samithi in Narasampet taluq,

Warangal District with regard to the running of a R. T. C. bus from Narasampet to Gudur ; and

(b) if so, what action has so far been taken by the Government?

The Ministre for Transport (Sri K. Prabhakara Reddy) :—(a) and (b) The Andhra Pradesh State Road Transport Corporation received a rep esentation from the President, Panchayat Samithi, Gudur for operation of services by Andhra Pradesh State Road Transport Corporation from Narsampet to Bhoopathipet. Hovweer, the route is being resurveyed foooperatin of service upto Gudur.

IMPOVED TYPES OF LOOMS FOR WEAVERS CO-OPERA IVE

401—

* 653 Q.—Sri M. Nagi Reddy :-Will the hon. Minister for Hand Looms and Co-operative Factories be pleased to state :

(a) whether the Directorate of Hand Looms requested the Government for the sanction of Rupees one crore for the purchase and supply of improved types of looms etc. to weavers Co-operative Societies ; and

(b) if so, the action taken by the Government ?

The Minister for Hand Looms and Co-operative Sugar Factories (Sri G. Rajaram): - (a) Yes Sir; for the societies in the Telangana region.

The matter is under consideration of the Government.

(ఎ) ఔను. తెలంగాణా ప్రాంతంలోని సంఘాల కొరకు.

(బి) ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—తెలంగాణాకు సంబంధించిన సంఘాల కొరకు అని సమాధానం చెప్పారు. ఆంధ్ర ప్రాంతంలో కూడా వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలున్నాయి కదా. వాటి విషయం ప్రభుత్వం ఏమి చేస్తున్నది ?

శ్రీ జి. రాజారాం :— హైదరాబాదు సంస్థానంలో పూర్వం ఇండస్ట్రియల్ ఫండ్ అని ఉండేది. అందులో ఈనాడు 144 లక్షల రూపాయిల డబ్బు ఉందని ప్రభుత్వం చెప్పడంతో పరిశ్రమల శాఖకు సంబంధించిన అనేక డిపార్టుమెంటులవారు స్కీములు తయారుచేసి పంపవలసిందని చెప్పారు. హాండులూం డైరెక్టరునుంచి కూడా తెలంగాణాలోని ప్రాథమిక సంఘాలకొరకు పంపబడింది. మొత్తం రాష్ట్రానికి డబ్బు ఎవైలెబుల్‌గా లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—సూచనలు పంపండి అని ఎప్పుడు వ్రాశారు ?

శ్రీ జి. రాజారాం :—23-2-72న ఫైనాన్సు డిపార్టుమెంటుద్వారా పరిశ్రమల డిపార్టుమెంటుద్వారా తెలుపబడింది.

ANICUT TO PEDDAVANKA IN KUPPAM TALUQ

402—

* 1 Q.—Sri D. Venkatesam :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether there is any proposal before the Government on the representation made by Sri D. Venkatesam M.L.A. to Construct an Anicut to Peddavanka of Yamaganipally in Kuppam Tq., Chittoor District.

(b) the Extent of land under culivation at present under the said Vanka ;

(c) whether it is not a fact that Ryots have constructed a small check dam across the said Vanka ; and

(d) whether any investigation has been made, and if so, the results thereof ?

The Minister for Minor Irrigation (Sri K. Gopala Naidu):—

(a) Yes, Sir.

(b) 12.96 acres.

(c) The ryots of Yamaganipally village have formed an earthen bund of length 170' and there is a natural ground escape of 50' to surplus the water.

(d) Preliminary investigation for construction of a dam across Pedda Vanka of Yamaganipally was done and it is found not feasible as it effects the lower riparian rights.

మాన్పించాలి. ఒకవేళ మీరు ఆ 5 శాతం ఉంచాలని అనుకున్నప్పుడు సహకార సంఘాలకు చెట్లనుకూడా పెంచే పద్ధతిని ప్రవేశపెట్టాలి. దానిద్వారా ఆ గీత కార్మికులకు లాభం పొందడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ రకంగా మార్పు చేయవలసిన అవసరం ఉంది. రెండవది ఈ చెట్లను మహాసూర్ చేసే పద్ధతి ఉంది. ఎవరైతే పట్టేదార్లు ఉన్నారో వాళ్ళు వాళ్ల భూములలో ఉన్న చెట్లను గీయకుండా బంద్ చేస్తున్నారు. అక్కడ ఉండే గీత కార్మికులకు భూస్వాములకు ఉన్నటువంటి రాజకీయ కక్షలవల్ల కాని, గ్రామాలలో వచ్చేటటువంటి తగాదాలవల్ల కాని మా భూములలో చెట్లు గీయడానికి వీలులేదని కలెక్టరుగారికి దరఖాస్తు పెట్టి గీత కార్మికులకు నష్టం కల్పిస్తున్నారు. రెండవవైపున ప్రభుత్వానికి కూడా నష్టం కల్పిస్తున్నారు. అందువల్ల ఈ చట్టాన్ని సవరిస్తామని చెప్పారు. కాని మాటలతో కాలం వెళ్ళబుచ్చకుండా అది వెంటనే ఈ సెషన్‌లోనే పెడితే చాలా మంచిగా ఉంటుంది. కాబట్టి ఈ పద్ధతిని రద్దు చేయడానికి ప్రభుత్వం పూనుకొనవలసిన అవసరం ఉంది. తరువాత సారా డిపోలు ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతంలో 107, తెలంగాణా ప్రాంతంలో 72 డిపోలు ఉన్నట్లు మన రిపోర్టులో చూపించారు. కాని ప్రతి తాలూకా కేంద్రంలో డిపో అవసరం ఉంటుంది. సారా ఉత్పత్తి ఏదైతే ఉందో దానికయ్యే ఖర్చు చూస్తే ప్రభుత్వానికి లీటరు ఒక్కంటికి 24 పైసలు మాత్రమే ఖర్చు అవుతున్నది. దీనిపై ఎక్సైజు డ్యూటీ, సేల్సు టాక్సు ఇవన్నీ చూసినాకూడా లీటరుకు 3 రూ.ల కంటే పెరగడం లేదు. కాని ఈ నాడు లీటరుకు 4 రూపాయలపైన వసూలు చేస్తున్నారు. ఈ నాడు గ్రామాలలోనికి వెళితే ప్రభుత్వ సారాను లీటరు 6 రు.ల నుంచి రు. 8ల వరకు. అమ్మకం జరుగుతున్నది. ప్రభుత్వ సారా 6, 8 రు.లు లీటరు అమ్ముతూఉంటే నాటు సారా 1-50 నుంచి 2 రు.ల వరకు అమ్ముతున్నది. మనదగ్గర ఉత్పత్తి అయ్యేదాని కంటె 10 రెట్లు నాటుసారా ఉత్పత్తి అవుతున్న సందర్భంలో ఈ సారా దెబ్బతినడం జరుగుతున్నది. మరి నాటుసారా ఉత్పత్తి 10 నుంచి 12 కోట్ల లీటర్లు అవుతూఉంటే. ప్రభుత్వము సరఫరా చేసేటటువంటి సారా కోటి.20 లక్షలు లీటర్లు మాత్రమే ఉంటు న్నది, ఈ గుడుంబాద్వారా ప్రజలయొక్క ఆరోగ్యానికి నష్టము కలుగుతున్నది. అటు వంటి గుడుంబాను అదుపులో పెట్టేటటువంటి ప్రభుత్వ యంత్రాంగము లేదు. కనుక ప్రభుత్వము సరఫరా చేసేటటువంటి సారాయొక్క రేటు అయినా తగ్గించనట్లయితే, ఈ గుడుంబా సారాకు వెళ్ళేవారు ఎవరూ ఉండరు. ఆ విధంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి వీలవుంది. కనుక ప్రభుత్వము సరఫరా చేసే సారాయొక్క రేటు తగ్గించాలని కోరుతున్నాను. తరువాత ఈ గుడుంబా వ్యాపారస్థులమీద కూడ ప్రభు త్వము చర్య తీసుకోవడంలేదు. చట్టాలు ఉన్నాయని చెప్పుతున్నారు. స్క్వాడ్సు ఉన్నాయని అంటున్నారు. వాటిలో ఉన్నవారు ఈ నాటు సారా డిపోసునేమి కంట్రోలు చేసేటటువంటి పరిస్థితులలో లేరు. ఎందువల్లనంటే వీళ్లందరు కూడ, ఈ నాటు సారా ఉత్పత్తి చేసేటటువంటివాళ్ళు, ప్రభుత్వ యంత్రాంగము అందరు కలిసి ఉన్నారు. వారికి ప్రతి సంవత్సరము, ప్రతి నెల ఆ డిపోసు వెయ్యి, రెండు వేలు, 3 వేలు ఈ విధంగా మామూళ్ళు ఇస్తున్నారు. ఆ విధంగా ఈ ఎక్సైజు అధికారులు, పోలీసు అధికారులు వీళ్ల లంచాలు తీసుకొనిన తరువాత ఆ డిపోలను

బందు చేసేటటువంటి పరిస్థితి ఉండదు. ఎప్పుడో ఒక్కసారి పైనుంచి హెచ్చరిక వచ్చినప్పుడు, ఒకసారి నామకహా దాడిచేసి తప్పించుకొంటున్నారు. కనుక ఇటువంటి పరిస్థితిలో ఈ అవినీతిని అరికట్టడానికి ఈ ప్రభుత్వానికి చేతకాదనే విషయము రుజువై పోయింది. అందువల్ల ప్రభుత్వ సారా రేటు తగ్గించడంవల్లనే ఇది సాధ్యమవుతుంది తప్ప మరొక విధంగా కాదు. ఈ కల్లు దుకాణాలు గ్రామ గ్రామానికి వేరు వేరుగా పాట పెట్టడంలేదు. అనేక గ్రామాలు ఒక గ్రూపుగా చేసి ఆ గ్రూపును వేలము పెట్టడంద్వారా మామూలు గీత కార్మికుడు గాని, పేద రైతు గాని, ఈ పాటలో పాల్గొనేటటువంటి అవకాశము లేదు. అందువలన అది ఎవరికి పోతుందంటే, లక్షలు, కోట్లు గడించినటువంటి గ్రామాలలో ఉన్నటువంటి భూస్వాములకు గాని లేక పట్టణాలలో ఎప్పుడూ ఆ ముస్తేదారు విధానముపై బ్రతికేటటువంటి గీత కార్మికులలో ఉన్నటువంటి పెద్దవారు. వీరు ఆ గ్రూపును పాడడము దానిని విపరీతంగా లక్షలకు పెంచి పాడడము, ఆ తరువాత తాను ఈ మామూళ్ళను ఇచ్చుకోడానికి, ఆ కల్లు తయారు చేసేచోట్ల, లక్ష, రెండు లక్షల లీటర్ల కల్లుకు, దానికి 20 రెట్లు మైదా పిండి, యూరియా, షుగర్ మొదలైనవి కలిపి కల్లు తయారు చేస్తున్నారు ఆ విధంగా తయారు చేసి అమ్మడంవలన అది తాగినటువంటి ప్రజలయొక్క ప్రాణాలకు కూడ ప్రమాదము కలిగేటటువంటి పరిస్థితులు ఉన్నాయి. కాని ఈ గ్రూపు ముస్తేదారులు చేసేటటువంటి ఈ విధానాన్ని ప్రభుత్వము చూచి చూడకుండా ఉన్నారు. ఎందుకంటే వీరు ఎన్నికలలో ప్రభుత్వ పార్టీకి వేలకొలది, లక్షలకొలది రూపాయలు ఇస్తున్నారు. కనుక ఈ గ్రూపు ముస్తేదారులమీద చేయి వేస్తే దమ్ములు ఈ ప్రభుత్వానికి లేవు. ఈ గ్రూపు ముస్తేదారుల క్రింద ఈ గీత కార్మికులకు లాభము కలిగేటటువంటి విధానము ఈ ప్రభుత్వానికి లేదు. అందువల్ల ఈ గ్రూపు ముస్తేదారి విధానాన్ని ప్రభుత్వము రద్దు చేయాలని కోరుతున్నాను. వీటిని రద్దుచేసి ఏ గ్రామానికి ఆ గ్రామానికి వేలము పెట్టాలి. అప్పుడు ఆ గ్రామంలో ఉండేటటువంటి గీత కార్మికులు రెండు వందలకు, మూడు వందలకు పాట పెట్టుకొనే అవకాశము ఉన్నది. అక్కడ కూడ భూస్వాములు పోటీ పడడం జరుగుతూ ఉన్నది. అందుచేత, అసలు ఈ వేలము పద్ధతినే బందుచేసి ఈ సహకార సంఘాలకు ఇవ్వడం మంచిది. ఆనాడే నిజంగా కార్మికులకు లాభము కలుగుతుంది. అప్పుడు ఆ కల్లు ప్రజలకు సరిపోయేటంత సహకార సంఘాలకు వస్తుంది కాబట్టి ఆ విధంగా ప్రజలకు మంచి వస్తువు దొరుకుతుంది, ప్రభుత్వానికి ఆదాయము కూడ వస్తుంది, అటు కార్మికుడు కూడ బాగుపడతాడు. కాబట్టి ఈ విధానాన్ని ప్రభుత్వము ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇక గీత కార్మికులు చెట్లు ఎక్కి కల్లు తీస్తూ ఉంటారు. ఆ తాటి చెట్లు చాలా ఎత్తుగా ఉంటాయి. ఆ చెట్లు ఎక్కి కల్లు తీయడానికి ఇంకొకరికి చేతగాని పని. ఈ గీత కార్మికులు కల్లు తీసే సందర్భంలో అపాయము కలిగి క్రింద పడినట్లయితే, ఇంక అతనికి చావు తప్పితే మరేమి లేదు. ఆ విధంగా ప్రాణాపాయము కలిగినటువంటి ఈ గీత కార్మికుల విషయంలో ఆ కంట్రాక్టరు గాని లేక ప్రభుత్వము గాని నష్టపరిహారము ఇస్తారా అంటే ఇవ్వడంలేదు. అందువల్ల ప్రాణాలు కోల్పోయేటటువంటి ఈ గీత కార్మికులకు ఆ కంట్రాక్టరు గాని లేకపోతే ప్రభుత్వము గాని నష్టపరిహారము ఇచ్చేటటువంటి పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరు

తున్నాను. ఇతర ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు ఏదైనా అటువంటి ప్రమాదాలు కలిగి ప్రాణాలు కోల్పోయినప్పుడు, అక్కడ యాజమాన్యము గాని, ప్రభుత్వము గాని జోక్యము కల్పించుకొని ఆ కుటుంబానికి నష్టపరిహారము ఇస్తున్నారు. ఈ గీత కార్మికులది కూడ ఒక వృత్తికి సంబంధించిన పరిశ్రమ కాబట్టి వీరికి కూడ ఆ విధంగా సౌకర్యము కలిగించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తరువాత, ఈ గీత కార్మికుల సమస్యలను ఆలోచించడానికి వివిధ రాజకీయ పార్టీలతోటి ఈ గీతా సంఘాలకు అడ్వయిజరీ బోర్డు ఒకటి ఏర్పాటుచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇతర వృత్తులకు ఏ విధంగా వారి వెల్ఫేరు కొరకు ఫండ్సు ఏర్పాటు చేస్తున్నామో, ఆ విధంగానే ఈ టాపర్సు వెల్ఫేర్ ఫండు అనేది కూడ ఒకటి ఏర్పాటు చేసి దానికి ఈ సహకార సంఘాలలో వచ్చేటటువంటి దబ్బులో 1 పర్సెంటో, 2 పర్సెంటో కేటాయించి ఆ విధంగా ఈ వృత్తులవారిని ఆదుకోడానికి ప్రయత్నం చేయాలి. మరి ఈ వేలము పద్ధతి, ఈ గ్రూపుల పద్ధతి ఇకనైన్నా రద్దు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. నారాయణ :— అధ్యక్షా, ఎక్సైజు డిమాండుమీద మంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి నివేదికను నేను బలపరుస్తూ ముఖ్యంగా ఆ నివేదికలో రూల్ 24 సవరించడం గురించి, సహకార సంఘాలను పెంచేదానిని గురించి ఇరువది పర్సెంటు నుంచి 5 పర్సెంటుకు తగ్గించడం గురించి ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా మన పునాది సమస్యలపైన మినహాయింపులు లేకుండా కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని తమద్వారా మంత్రిగారిని కోరుతూ ఉన్నాను. ముఖ్యంగా ఈనాడు పెద్ద పెద్ద గ్రూపులలో హరాజులు పెట్టే పద్ధతి ఉన్నది. దీని ఫలితంగా వచ్చే లాభము ప్రభుత్వానికి గాని, ప్రజలకు గాని కాదు. వారికి లేకపోగా, కొంతమంది భాగ్యవంతులు లాభాలు సంపాదించుకోడానికి, లంచగొండి తనాన్ని పెంపొందించ డానికి ప్రధానంగా తోడ్పడేటటువంటి ఈ పద్ధతిని తీసివేయాలని కోరుతున్నాను. మా వరంగల్లులో ఒక గ్రూపు ఉండేది. ఇంతకుముందు ఈ విధానము చూచి రెండు సంవత్సరాలు తొలగించారు. 69-70 లో గ్రూపు తీసివేస్తే రూ. 1,68,448 రెంటల్ వస్తే, తరువాత 70-71 లో ఈ గ్రూపు పద్ధతి తీసివేసినందువలన రూ. 1,97,672 రెంటల్ వచ్చింది. మరి 68-69 లో గ్రూపు పెట్టిన తరువాత రూ. 1,46,069 వచ్చింది. ఈ విధంగా 50 వేలు రూపాయలు గవర్నమెంటు వారికి తక్కువైనా గాని భాగ్యవంతులకు లాభము కలగాలనేటటువంటి పద్ధతి సరియైనది కాదు. ఇప్పుడు ఒక గ్రూపు ఉన్నది. ఈనాడు వాళ్ళకు వచ్చేది రూ. 1,46,000. ఈ గ్రూపు సిస్టంలో లక్షా, ఒకటిన్నర లక్షా, రెండు లక్షలు పెట్టాలంటే ఎవరో పెద్ద పెద్ద వారికి అవకాశము ఉంటుంది గాని చిన్నవారికి అవకాశము ఉండదు. అంతే కాకుండా ఈ గ్రూపు తీసుకొనేటటువంటి వారు ఏ కొద్దిమంది కార్మికులనో పనికి తీసుకొని తక్కినవారికి పని లేకుండా పోతున్నది. దీనివలన సుమారు 4 వేలమంది నిరుద్యోగముతో ఉండవలసిన పరిస్థితి ఉన్నది. కనుక ఇది కార్మికులకు పేదవారికి ఏ విధంగాను తోడ్పడే విధానము కాదు, అందుచేత ఇది పనికిరాదని నిరసన చేస్తున్నాను.

కల్తీ నిరోధంకోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. అసలు యీ గ్రూపులలోనే కల్తీ జరుగుతున్నది. సామాన్య గీత పారిశ్రామికులు కల్తీ చేయటంలేదు. కల్తీ పల్లెలలో జరగటంలేదు. కల్తీ పోవాలంటే యీ గ్రూపుల విధానం తీసివేయాలి. ఈ గ్రూపుల విధానంవల్ల వారు క్లోరోఫారమ్ తీసుకువచ్చి కలిపి ప్రజలకు ప్రమాదకరంగా చేస్తున్నారు. కాబట్టి యీ గ్రూపువిధానం తీసివేయవలెనని కోరుతున్నాను. సహకార సంఘాలద్వారా యీ గీత పారిశ్రామికులకు యీ గీతపరిశ్రమ యివ్వాలనేది వారి చిరకాల వాంఛ. ప్రకృతిసిద్ధమైన ఈ చెట్లకు యీ పారిశ్రామికులు తమ శ్రమ శక్తి ధారపోస్తే ఫలితం వస్తున్నది. దాని ఫలితంగా ప్రభుత్వానికి రెవిన్యూ వస్తున్నది. కాబట్టి ఆ గీత పారిశ్రామికుడుకూడ బ్రతకాలనేది ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని గీత పారిశ్రామికులు నిరుద్యోగులు కాకుండా వారు యీ ఉద్యోగంతో బ్రతకాలంటే-ఆ పారిశ్రామికులకే దాని ఫలితం వచ్చేటట్లుచూడాలి. వారే దాని ఫలితం అనుభవించాలి. మధ్యదళారుల విధానం తీసివేయాలి. మధ్యదళారులు వచ్చి యీ పరిశ్రమలో హర్రాజు పాడి, పారిశ్రామికుల శ్రమనుకూడ హర్రాజు చేసుకొనే విధానం విడనాడాలి. ఈనాటికి 10 % మాత్రమే సొసైటీలకు ఇచ్చారు. 10 పర్సెంట్ ఏమిటి-మొత్తం అంతా మీరెవిన్యూకు ఒక రూపాయి తగ్గకుండా వున్నప్పుడు-ఆ గీతపారిశ్రామిక సంఘాలకే ఇవ్వటానికి ఎందుకు ప్రభుత్వం ఆలోచించటంలేదు. తెలంగాణాలో దీనివల్ల రెవిన్యూ 12 కోట్ల రు. లు వస్తున్నది. పారిశ్రామికులకు ఇస్తే-ప్రభుత్వానికి వచ్చే ఆ రెవిన్యూలో ఒక రూపాయికూడా తగ్గదని గ్యారంటీ ఇస్తున్నాను. రెవిన్యూలో ఒక రూపాయి తగ్గకుండా వున్నప్పుడు-ఆ సొసైటీలకే ఇస్తే-సామాన్య గీత పారిశ్రామికులకు లాభం కలుగుతుందనేది ప్రభుత్వం ఎందుకు విస్మరించాలి? ఇదిచేస్తే గీతపారిశ్రామికులకు ఉద్యోగం దొరుకుతుంది. వారి కుటుంబం బాగుపడుతుంది. వారంతట వారు స్వయంపోషకంగా బ్రతకటానికి వీలవుతుంది. కాబట్టి ప్రభుత్వం ఆ పారిశ్రామికుల సొసైటీలకు ఇవ్వటానికి ఉదారంగా నిర్ణయం చేయాలి. సొసైటీలకు 5 పర్సెంటు ప్రతి సంవత్సరం పెంచమంటున్నారు. ఇది న్యాయమైన పద్ధతికాదు. ఏదో ఒక రేటు, ఒక ఉజ్జాయింపు, ఒక అంచనా పెట్టుకొని రేటు నిర్ణయించాలి. 6 పర్సెంట్ పెంచాలంటే-ప్రతివాడు సొసైటీ వదలిపెట్టిపోతాడు. మా రిప్రజెంటేషన్ మీద వరంగల్లుజిల్లా కలెక్టరు పరిశీలించి-5 పర్సెంటు పెంచాలంటే దీనివల్ల సొసైటీలకు మోయలేనంత భారం అవుతుందని, హర్రాజు కట్టేదగ్గర చెట్టు ఒక్కింటికి నెలకు 6 రూ. 25 పై. లు ఉంటే హర్రాజు వుండేదగ్గర చాలా తక్కువ వుంటే, సొసైటీలు వున్నచోట్ల అత్యధికంగా 35 రూ. ల వరకు ఉన్నాదని రిపోర్టు పంపించారు. సొసైటీలనుంచి పారిశ్రామికులు ఎట్లా తొలగిపోతారు అనే ఆలోచనతో 5 పర్సెంటు పెంచాలని వుద్యోగులు ఇచ్చిన ఆలోచనను స్వీకరించటానికి వీలులేదు. ఒక రేటు, ఒక ఉజ్జాయింపు ఒక అంచనా పెట్టుకొని-దానికి తగినంతే పెంచవచ్చునుగాని, 5 పర్సెంటు పెంచాలని అనటం సరియైనది కాదు. హర్రాజు కట్టేదగ్గర చాలా తక్కువ వుండి, సొసైటీలు ఉన్నచోట్ల చాలా అత్యధికంగా ఉన్న విషయం కలెక్టరు కూడ రిపోర్టు పంపించారు. దీంట్లో యీనాడు ఉన్న తారతమ్యాలు మనవిచేస్తాను. జనగామలో రూ. 14,555 నెలకు రెంటల్ అయితే అక్కడ 1158 చెట్లు ఉన్నవి. చెట్టు ఒక్కింటికి సంవత్సరానికి 145 రూ. లు పడుతున్నది. నెల్లుట్లలో

2,655 రూ. లు రెంటల్ వుంటే–అక్కడ 550 చెట్లు వున్నవి. చెట్టు ఒకటికి 58 రూ. లు పడుతున్నది. జనగామ గ్రూపులో–7 గ్రామాలకు సంబంధించి–65 రూ. లు ఒక చెట్టుకు పడుతున్నది. ఆమనగల్లులో 40 రూ. లు రెంటల్ ఉంటే 307 చెట్లు వున్నవి. చెట్టు ఒక్కొంటికి 1–50 పై. పడుతున్నది. అనంతారంలో లెక్కచూస్తే 60 రూ. అద్దె వుంది. అక్కడ 466 చెట్లు వున్నవి. చెట్టు ఒక్కొంటికి 1–33 పై. పడుతున్నది. మరిపెడలో 45 రూ. లు రెంటలు వుంటే అక్కడ 353 చెట్లు వున్నవి. అక్కడ చెట్టు ఒక్కొంటికి 1–55 పై. పడుతున్నది. మాగావురంలో 52 రూ. లు అద్దె వుంటే అక్కడ చెట్లు 350 వుంటే–చెట్టుకు 1–34 రూ. పడుతున్నది. ఈ తీరుగా ఒక గ్రామంలో ఉన్న శేపరుకు ఒక చెట్టుకు 1–45 పై. ఇంకొక గ్రామంలో 1–33 పై. లు ఉండడం–యీ విధంగా తారతమ్యం ఎందువల్ల వస్తున్నది? దీనికి మార్కెట్ లేదా? ఎక్కడైనా మిగిలిపోతున్నదా? లేదు. కల్తీ కలపబడేదిగాని, పారిశ్రామికుడు కృంగిపోయేది కాని యీ తారతమ్యాలవల్లనే జరుగుతున్నది. ఒక కమిటీ వేసి శాస్త్రీయమైన పద్ధతిద్వారా చెట్టుకు ఒక్కొంటికి యావరేజిన 20 రూపాయలనో 30 రూపాయలనో ఒక పద్ధతి పెట్టి మీ రెవిన్యూ తగ్గకుండా ఒక సిస్టమ్ నిర్ణయించాలని మనవిచేస్తున్నాను. అనాలోచితంగా, అశాస్త్రీయంగా 5 పర్సంటు పెంచాలంటే, ఇదివరకు పెట్టిన సొసైటీలన్నీ యీ మోయలేనటువంటి బరువుకు గురై డిసాల్వు చేసుకొని వీధులపాలై, బికారులై పోతున్నారు. ప్రకృతిసిద్ధమైన చెట్లుమీద వారు శ్రమచేసి, మనకు ఇంతో అంతో ఇస్తున్నప్పుడు వారిపైన సానుభూతిగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. కల్తీ విషయంలో బహిరంగంగా ఈనాడు ఫ్యాక్టరీలు పెట్టుకొని క్లొరోఫారమ్ తయారు చేస్తున్నారు. ఈ గ్రూపులకు సంబంధించినవారు అది తీసుకువెళ్ళి కలుపుతున్నారు. అక్కడ సిబ్బంది దానికి పెంచేదానికంటే పారిశ్రామికులకు మామూలు ఇవ్వబడాలి, న్యాయమైనరేట్సుగా మార్చబడాలి. అది చేస్తే కల్తీనిరోధం జరుగుతుంది. పారిశ్రామికులు అభివృద్ధిచెందుతారు. అదిన్యాయంగా ఉంటుంది. కాబట్టి ఈ గ్రూపులు ఎత్తివేయబడాలి, సహకార సంఘాలకు మొత్తం మామూలు యివ్వాలి. 5 పర్సెంటు పెంచాలనే ఈ ఆ శాస్త్రీయమైన పద్ధతితొలగించాలి. ఒక వెల్‌ఫేరుబోర్డుగాని, ఒక కమిషన్‌గాని వేసి న్యాయసమ్మతమైన ధర–రేటు నిర్ణయించి–అది అందరికి వర్తింపజేసే ప్రయత్నం చేయాలి. ఈ ఐదుసూచనలు మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, తమద్వారా ముఖ్యమంత్రిగారిని ఒక విషయం కోరుతున్నాను. రేపటి రోజు ఉదయం ప్రయిమ్ మినిస్టర్‌గారు ఇక్కడకు వస్తున్నారని విన్నాను. రేపు సెషన్ ఉంటే కష్టమవుతుంది కాబట్టి రేపు సెలవు ఇవ్వాలని అడుగుతున్నాను. వారితో మాట్లాడటానికి కనీసం ఇంటర్‌వ్యూ కూడ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

Mr.Deputy Speaker :–Actually the Business Advisory Committee will meet; that will be decided in the Committee. About tomorrow's session the decision will be taken by the Hon'ble Speaker in consultation with the Advisory Committee.

Sri C. V. K. Rao :—The Chif Minister will be knowing when the Prime Minster is coming. She is the head of the entire cou.ty and so what arrangements he is making he can as well tell the House for tomorrow.

శ్రీ పి. వి. నరసింహారావు :—అరేంజ్‌మెంట్స్ దేనికొరకు?

శ్రీ సి. వి. కె. రావు :—ప్రయిమ్‌మినిస్టర్‌గారు వస్తున్నారుకదా. వారు వస్తున్నప్పుడు ఏమి అరేంజ్‌మెంట్స్ చేశారు?

శ్రీ సి. వి. కె. రావు :—మమ్మల్ని ఇంటర్‌డ్యూస్ చేయటానికి వీందు ఏమైనా ఏర్పాటుచేస్తున్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—బిజినెస్ అడ్వయిజరీ కమటీలో మన సిట్టింగ్ గురించి నిర్ణయం అయినతర్వాత తక్కినవి ఆలోచిస్తాము.

శ్రీ ఎడ్ల గోపయ (సూర్యాపేట) :—అధ్యక్షా, అబ్కారీశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండ్‌ను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ప్రభుత్వానికి పారిశ్రామికులకు మధ్య ఉన్న మధ్యదళారులు చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను, దోపిడి విధానాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో గీత పారిశ్రామికులకు ఇతోధికమైన సహాయం జరగాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వపాలసీ ప్రకారంగా—ఐదారు సంవత్సరాలకు పూర్వం—గీత పారిశ్రామిక సహకారసంఘాలు ఏర్పాటుచేసి వాటికి ఇవ్వటం జరుగుతూ ఉండేది. పారిశ్రామికులకు తాము పడిన శ్రమకు ప్రతిఫలం వారికి సక్రమంగా అందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ విధానం ఆ విధంగా అపుడు ఉండినది. కాని, గత సంవత్సరం, ఆ పై సంవత్సరం, అంతకుముందు సంవత్సరం అధికారులు గుత్తె దారులు—ఇద్దరు కలిసి కుట్రలు పన్ని టెక్నికల్ విధానం అని చెప్పి, సహకార సంఘాల వల్ల ఉపయోగం లేదని చెప్పి—గ్రూపుల విధానం అని చెప్పి ఒక విధానం నిర్ణయించి, సహకార సంఘాలకు ఇవ్వకుండా గ్రూపులకు ఇవ్వటం జరుగుతున్నది. దానివల్ల ఎంతో ఉత్సాహంగా పనిచేసి, తమ శ్రమకు తగిన ప్రతిఫలం సక్రమంగా వస్తుందన్న ఆశతో ఉన్న గీతపారిశ్రామికులకు ఎంతో నిరుత్సాహం ఏర్పడింది. ఈ సంవత్సరం కొన్ని సంఘాలు ఏర్పాటు చేసుకొనటానికి దరఖాస్తులు పెట్టుకోవటం జరిగింది. కాని కొంతమంది అధికారులు యీ సంఘాలను ముందు నడవనిస్తారా అనే అనుమానం కలుగుతున్నది. దయచేసి మంత్రిగారు ప్రత్యేకంగా దీనిమీద శ్రద్ధ తీసుకొని పారిశ్రామిక సహకార సంఘాలకు యితోధికమైన సహకారం కలుగజేసి పారిశ్రామికుల యొక్క శ్రమకు సరైన ప్రతిఫలం వచ్చేలాగా చేస్తారని ఆశిస్తున్నాను. పారిశ్రామికుల గ్రూపులను విడదీయడానికి ప్రత్యేకమైన శ్రద్ధ గైకొనాలని మనవిచేస్తున్నాను. మైపోజ్ అనే విధానమును విడదీసి రక్షణ కల్పించకుండా చేసి పారిశ్రామికులకు ఆ గ్రామాలలోపల చెట్లను గీసుకోడానికి అవకాశం కలిగేటట్లుగా మంత్రిగారు, సబ్‌కమిటీ వారు నిర్ణయం తీసుకొన్నందుకు ధన్యవాదాలు చెపుతూ ఉన్నాను. సారా కల్తీలను, బట్టీలను నిరోధించడానికి అబ్కారీ శాఖలో ఉన్న అధికారులు పనికిరారు. అబ్కారీ శాఖలో ఉన్నవారు బట్టీలనుగాని, కల్తీసారాలను గాని పట్టుకుంటారు అంటే నాకు విశ్వాసం లేదని మనవిచేస్తున్నామ. ప్రత్యేకమైన ఆదాయాలు వారికి ఉన్నాయి.

అందుకని వారు పట్టించుకోరు. ఆ సారా కల్తీలను, బట్టీలను పట్టుకోడానికి ప్రత్యేకమైన అధికారులను ఏర్పాటు చేసి, స్వచ్ఛంద సేవకులు అనే వారిని ఏర్పాటు చేసి ఆ కల్తీలను, బట్టీలను నిరోధించడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. 197-71 లో ఏవైతే సహకార సంఘాలను సాంకేతిక పద్ధతి మీద తీసివేసి వాటికి మాన్యాలు ఇవ్వకుండా నిరోధించిన వాటిని పునర్విచారణ చేసి తిరిగి ఆ సహకార సంఘాలకు మాన్యాలు ఇప్పించడానికి తోడ్పడతారని ఆశిస్తూ విరమించుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :—అధ్యక్ష మహాశయా. నేను ఈ మద్యపానమును గురించి మాట్లాడేటప్పుడు ఈ పద్దు మీద వచ్చే ఆదాయవ్యయాలను గురించి గాని, పరిపాలన యంత్రాంగంలో ఉండే లోపాలోపాలను గురించి గాని, త్రాగే వారికి సప్లయి చేసేదానిలో కల్తీల గురించి గాని మాట్లాడదలచుకోలేదు. ఒకప్పుడు మన కాంగ్రెస్ పెద్దలు ఏ కారణంగా మద్యపానాన్ని రద్దు చేసినారో, తిరిగి మన ప్రభుత్వం దీనిని ఎందుకు ప్రవేశపెట్టినది అనేది మాత్రమే చర్చించ దలచుకొన్నాను. జాతిపిత గాంధిమహాత్ముని కోరిక. అప్పుడు కాంగ్రెస్ పెద్దలు ఆలోచన చేసినారు. దానిలో కొంత కష్టనష్టాలు ఉన్నప్పటికి కూడ ఖచ్చితంగా అమలుపరచాలని మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టారు.

శ్రీ సి. వి. కె. రావు :—అప్పుడు కాంగ్రెస్ పెద్దలు లేరు.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :—నా అభిప్రాయంలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు. గాంధిమహాత్ముని సిద్ధాంతరీత్యా నష్టం ఉన్నా కష్టం ఉన్నా ప్రభుత్వం ఆనాడు దీనిని ముఖ్యంగా తీసుకొని ప్రవేశంపెట్టింది. జాతిలో అట్టడుగున ఉన్నటువంటివారు ఆర్థికంగా, సాంఘికంగా అన్నివిధాల వెనుకబడినజాతులకు ఇది ప్రమాదకరంగాతయారైంది. వారు కుటుంబ పోషణలోనే అనేక అవస్థలపాలు అవుతున్నారనే ఉద్దేశ్యంతో వారిని ఉద్ధరించే నిమిత్తం ఆనాడు వారు ఆ నష్టాన్ని భరించడానికి సిద్ధమై ప్రవేశపెట్టారని అభిప్రాయపడుతున్నాను. అటువంటప్పుడు మనవారు ఎందుకు ప్రవేశపెట్టినారనేది నాకు సందేహాస్పదంగానే మిగిలిపోతున్నది. ఆర్థికరీత్యా దెబ్బతిన్నామనే దృష్టితో తిరిగి ఆర్థిక వనరులు పెంపొందించేదానికి ప్రవేశపెడితే, దీనిని ప్రవేశపెట్టిన వెంటనే వచ్చిన లోటును భర్తీ చేసుకొనేదానికి వ్యవసాయ రైతులమీద చాలవరకు పన్నులు ఎక్కువ చేశారు. కారణం ఏమిటి అంటే—ఈ లోటును భర్తీ చేసుకొనేదానికి అని చెప్పడం జరిగింది. లోటు అనేది ప్రతి సంవత్సరం కనబడుతూనే యున్నది. ఈ సంవత్సరం కూడ చాలలోటు. చాల పన్నులు వేయవలసిన పరిస్థితులు ఉన్నాయి. అటువంటి పరిస్థితులలో తిరిగి ఎందుకు ప్రవేశపెట్టినారని అడుగుతున్నాను. దీనిని ప్రోత్సహించి, అట్టడుగున ఉన్నటువంటి పేద ప్రజానీకాన్ని యింకా దెబ్బతీసేకన్న యింకోవిధంగా రాబట్టుకోదలచుకొన్నట్లయితే మార్గాలు లేవా అని ప్రశ్నిస్తున్నాను. దొంగతనం మీద పన్ను వేసి డబ్బు సంపాదించుకోవచ్చు. వ్యభిచారం మీద పన్ను వేసి డబ్బు సంపాదించుకోవచ్చు ఇది అంతకన్న అధమం అని నేను భావిస్తున్నాను. సక్రమంగా అమలు జరగడం లేదు కనుక తిరిగి ప్రవేశపెట్టినారు అనిస్తే

సక్రమంగా అమలు జరపబడిపోవడానికి కారణం ఏమిటి? ప్రభుత్వ లోపభూయిష్టంగా ఉంది కదా? సక్రమంగా జరగలేదని ప్రభుత్వం తెలిస్తే, ఏది సక్రమంగా జరుగుతుందని అనుకోవాలి? ఇంకా పెద్ద పెద్ద సమస్యలు, పెద్ద పెద్ద విషయాలు తీసుకురాబోతున్నారు. అవన్నీ సక్రమంగా జరిపేదానికి సరిగా ఉన్నప్పుడు దీని ఎందుకు చేయలేక పోయింది అని ప్రశ్నిస్తున్నాను. అక్రమ పద్ధతులలో పనులు చేసేదానికన్నా జాతీయ వృత్తులు ప్రోత్సహించడం మంచిదని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకముందు జరగకుండా ఉండేదానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? ఇక ముంది నేను కాంగ్రెసు కాకుండా యిండిపెండెంట్‌గా ఉన్నా గాంధేయ సిద్ధాంతాల మీద నమ్మకం ఉన్నవాడిని కనుక మద్యపానం రద్దుచేసి దీనిని యింకో విధంగా ఎప్పుడు రాబట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :—అధ్యక్షా, క్రితం సంవత్సరం ఆంధ్ర ప్రాంతంలో 9 నర కోట్ల రూపాయలు కల్లు సారాయి రాగా ఈ సంవత్సరం 8.32 కోట్లు వచ్చినది. దీనికి కారణం ఆంధ్రదేశంలో ఉన్న అతివృష్టి, అనావృష్టి అని అనుకోను. ఒకటే ఒక కారణం, రెంటర్‌కు రక్షణ లేకపోవడం. రాను పాటపాడి అధికవ్యయం పెట్టినప్పుడు తను సంపాదించదలచుకొన్నప్పటికి రాను సారా అమ్మదలచుకొన్నప్పుడు ఆ రెంటర్‌కు రక్షణ లేకుండా, గ్రామాలలో నాటు సారా అమ్మేవారిని అయితేనేమి కల్లు అమ్మేవారిని అయితేనేమి, యితర వ్యక్తులను మన ప్రభుత్వం పట్టుకోలేక పోతున్నారు. పైగా వారి వద్ద లంచాలు తీసుకొని ఎక్సైజ్ డిపార్టుమెంటు వారు రెంటర్‌కు రక్షణ లేకుండా, ఓకే చేసే వ్యాపారాన్ని, చెరుచేసే ఆందోళనను గుర్తించకపోవడంవల్లనే సుమారు కోటి రూపాయలు ఆదాయం తక్కువ వచ్చినదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. గీత వారికి ఉన్న సమస్యలు మా దగ్గరకు వచ్చే ప్రతినిధులద్వారా అర్థం చేసుకొన్నదానినిబట్టి ఆంధ్రదేశంలో చెట్లు గీసుకొనే హక్కు వారికి లేదు. ఆ ప్రాంతంలో పట్టాదారు దాను ఈ చెట్లు గీసుకో నివ్వను అంటే ఎంత పాట పాడినా ఈ పారిశ్రామికుడు ఆ చెట్టు గీసుకోవడానికి అవకాశం లేకుండా ఆంధ్ర ప్రాంతంలో ఉన్నది. తెలంగాణలో ఏ విధంగా యున్నదో అదేవిధంగా ఆంధ్రప్రాంతంలో కూడ పాట పాడినటువంటి గీతపారిశ్రామికులు చెట్లు గీసుకొనే దానికి ఉచితమైన శాసనం చేసి వారికి ఆ హక్కు కలుగచేయాలని మీకు నేను మనవి చేస్తున్నాను. గ్రామాలలో ఉన్న గీతపారిశ్రామికులు కలారిలు. రాజకీయపార్టీలు, ఓట్లు వేసే సందర్భంలో వీరికి వ్యతిరేకమైన వారు, భూస్వాములు పాటలు పాడి యితర ప్రాంతాల నుండి, తెలంగాణాలో ఉన్న గీత పారిశ్రామికులను తీసుకువచ్చి వారికి ఆ వృత్తి లేకుండా చేసేవారు నష్టం ఉన్నది కనుక ఆ గ్రామంలో కో ఆపరేటివ్ సొసైటీలు పెట్టి ఆ కోఆపరేటివ్ సొసైటీలో గీత పారిశ్రామికులకు అవకాశం కలుగజేసి వారి యొక్క వృత్తి కాపాడుకొనే విధంగా రక్షణ చేయాల్సి వలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉన్నదని మనవి చేస్తున్నాను.

ఇకపోతే, ఇంతకుముందు సారా త్రాగితే ఎక్కువమంది చనిపోయేవారు కాదు. ఇప్పుడు మనం పెట్టిన తరువాత, సారావలన చాలామంది అనారోగ్యులై మరణిస్తున్నారనే విషయాలు తెలుస్తున్నాయి. దీనికి ఒక ప్రధాన కారణం కనబడుతున్నది.

ప్రభుత్వ సారాలో ఆల్కహాల్‌గాని, యితర రసాయనిక మందులు గాని కలిపి, ప్రభుత్వ సారా కొద్దిగా తీసుకొచ్చి, దానిలో యివన్నీ కలిపి, అమ్మడంవల్ల దానిని త్రాగినవారు అనారోగ్యులవుతున్నారు; చనిపోతున్నారనే విషయం దీనిని పరిశీలిస్తే అర్థమవుతున్నది. కనుక, ప్రభుత్వ సారాలో యీ పాటదారుడు. యీ రెంటర్ కల్తీ కలపకుండా, ఆల్కహాల్ యితర విషపదార్థాలు కలపకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపై వున్నది కాబట్టి, దీనిపై తగిన నిఘా వేయవలసిన అవసరం వుంది. అందుకు తగిన కార్యక్రమాన్ని తీసుకోవలసిన బాధ్యత మనపై వుంది. పోతే, గవర్నమెంటు సారాకంటే కూడా ప్రైవేటు సారా దుకాణాలు ఎందుకు పెరిగి పోతున్నాయి? దానికి కారణం ఉంది. మన ఫ్యాక్టరీలో సారాను లీటర్ 24 పైసలకు కొంటే అదే లీటర్ సారా నాలుగు రూపాయలకు అమ్ముతున్నారు. చాలా ధర వేసుకుని యీ పాటదారులు గవర్నమెంటు సారా అమ్ముతున్నారు. నా ఉద్దేశమేమంటే — లీటర్ 24 పైసలకు సారాను కొన్నప్పుడు, దానిని నాలుగు రూపాయలుగాకుండా, రెండు రూపాయలు, రూపాయిన్నర చొప్పున అమ్మినట్లయితే నాటుసారా రేటుతో సమానంగా యీ సారాకూడా రెంటర్ అమ్మేట్లు చూస్తే, అప్పుడు దానిపై పే వాళ్లు తిరుగుతారు. అప్పుడు నాటుసారా త్రాగవలసిన అవసరం ఉండదు కాబట్టి, నాటుసారా దుకాణాలు తెరవవలసిన అవసరం ఉండదు.

ఇకపోతే, మన రాష్ట్రానికి, మన ప్రజలకు సంబంధించిన ఒక విషయాన్ని నేను మనవిచేస్తాను. మనం పంచాయితీ రాజ్యం పెట్టాము. కనీసం ఒక రోడ్డు వేయడానికిగాని లేక గ్రామాలలో పంచాయతీ బోర్డు ఆఫీసు కట్టించడానికిగాని లేక పై సంబంధిన కార్యక్రమాన్ని చేయడానికిగాని పంచాయతీ బోర్డుకు నిధులు లేవని మనకు తెలుసు. కోటానుకోట్ల రూపాయలు ఎక్సయిజ్ డ్యూటీగాను యితరత్రా, యీ రెంటర్స్ స్థానికులు చెల్లిస్తున్న విషయం మనకు తెలుసు. కాని, అందులో ఒక్క పైసా కూడా ఆ గ్రామ పంచాయతీకి చెందకుండా ఉన్నది. కనుక మీ ద్వారా ప్రభుత్వానికి, మంత్రిగారికి నేను మనవిచేసేదేమంటే — యీ ఎక్సయిజ్ రాబడిలో నుంచి ఏమయినా కొంత వాటాను గ్రామపంచాయతీలకు కేటాయిస్తే గ్రామాలు బాగు పడడానికి, యీ నిధులద్వారా గ్రామసీమలను తీర్చిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుంది. అందువలన, ఎక్సయిజ్ రాబడిలోనుంచి కొంత వాటాను గ్రామ పంచాయతీలకు అప్పగించాలని మనవిజేస్తున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయం ఉంది. చిన్న చిన్నవారు, మూడెకరాలు, నాలుగెకరాలు వున్నవారు సారా పాటలు, జల్లు పాటలు పాడుతున్నారు. 20 వేలు, 25 వేలు, వారి తలకుమించిన భారం ఏర్పడుతున్నది: ఈ మధ్యలో వారికి వున్న ఆస్తిని తీసుకొచ్చి అన్యాక్రాంతం చేస్తున్నారు. తిరిగి బకాయీలు వసూలు చేయడానికి పోయినప్పుడు వారి పేరుతో ఒక్క సెంటు కూడా లేనందువల్ల చాలా కేసులలో రైటాఫ్ చేయడం జరుగుతున్నది. అందువలన, ఈ అన్యాక్రాంతాలను నిషేధించాలి, అన్యాక్రాంతాలు చేసినప్పటికి, పాట బైముకు అతనికి వున్న ఆస్తిపై మనం వెళ్ళడానికి వీలుగా వుండాలని మనవిజేస్తున్నాను.

ఇంక, యీ పాటదారులు, యీ ఎక్సయిజ్ డ్యూటీలో జరిగే అన్యాయం చూస్తుంటే, యిది పనికిరాని డిపార్టుమెంటుగా తయారయిందని చెప్పాలి. పాటదారుకు సరియైన రక్షణ చేకూర్చలేని పరిస్థితిలో, సిబ్బంది లేక, యీ డిపార్టుమెంటు వుంది. అందువలన, యీ డిపార్టుమెంటు, వారుకూడా నీతి నిజాయితీతో వుండేట్లుగా దీనిని తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతయినా ఉన్నది. అలాగే ఎక్సయిజ్ రాబడిలో కొంత వాటాను గ్రామ పంచాయతీలకు యిచ్చి గ్రామ పంచాయతీలను బాగు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. కిషన్‌రావు :—అధ్యక్షా, నేను కల్లుతాగను; కాని, కల్లు ఆరోగ్యానికి, చాలా మంచిదని చెబుతూ నా ఉపన్యాసాన్ని ప్రారంభిస్తున్నాను. బీర్ ఏవిధంగా నయితే ఆరోగ్యానికి మంచిదని సెలవిస్తూవుంటారో, అదేవిధంగా మంచి కల్లు, కల్తీ కలపని కల్లు సేవించడంవలన ఆరోగ్యం అభివృద్ధి అవుతుంది. దానిని అపహాస్యం చేయవలసిన అవసరం లేదు. మంచి కల్లు ఆరోగ్యానికి మంచిదని చెబుతూ నేను ప్రారంభిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—కల్లుగురించి హౌస్‌తో ఎడ్వర్‌టైజ్ చేయవచ్చునా ?

మిస్టర్ చైర్మన్ :—అది అడ్వర్‌టైజ్‌మెంట్ కాదు, వారి అభిప్రాయం.

శ్రీమతి టి. ఎన్. అనుసూయమ్మ :—మద్యపానం మంచిది కాదని మహాత్మా గాంధి చెబితే, కల్లు మంచిదని కాంగ్రెస్ మెంబర్ చెబుతున్నారు.

మిస్టర్ చైర్మన్ :—హెల్త్ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి చెబుతున్నారు.

శ్రీ పి. కిషన్‌రావు (చేవెళ్ల) :—నేను తాగను. కాని అది ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నాను. ముఖ్యంగా, నేను చెప్పవలసిన విషయమేమంటే—చాలా చెట్లు కొట్టేశారు; నరికివేశారు, అందువల్ల, మంచి కల్లుకు అవకాశం లేదు. ఇదిలేక కాంట్రాక్టర్లు కల్తీ కలుపుతున్నారు. తరువాత, ట్రీ టాక్స్ 12 రూపాయిలు వసూలు చేస్తున్నారు, ఆ ట్రీటాక్స్‌ను లాండ్ రెవిన్యూ హెడ్ క్రింద క్రెడిట్ చేస్తున్నారు. పట్టేదారుకు రెండురూపాయిలు యిస్తామన్నారుగాని ఆ పేమెంటు చాలా ఇర్రెగ్యులర్‌గా వున్నదని మనవిజేస్తున్నాను. మూడు సంవత్సరాలవరకు పట్టేదారుకు ఆ రెండు రూపాయలు యివ్వని కేసెస్ చాలా వున్నాయని మనవిజేస్తున్నాను. ఈ రెండు రూపాయలు సరిగాయివ్వడం లేదు అసలు పట్టేదారుకు ఎవరు యిస్తారు ; పట్టేదారు ఎవరు ? ట్రీమార్కర్ స్టేట్‌మెంట్ తయారుజేస్తే, దానిని ఇనస్పెక్టర్, సర్కిల్ ఇనస్పెక్టర్ వెరిఫై చేసి, తహసిల్దారుకు సబ్మిట్ చేయాలనివుంది చట్టంలో అట్లాగాకుండా రెవిన్యూ ఇనస్పెక్టరుయొక్క వెరిఫికేషన్‌వల్ల పేమెంట్‌చేసి, సులభమైన ప్రొసీజర్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. ఎందుకంటే, పట్టేదారు ఎవరు, ఎవరి పేర భూమివుంది, ఎవరు సేద్యం చేస్తున్నారు, సర్కిల్ ఇనస్పెక్టరు, ఎక్సయిజ్ సబ్–ఇనస్పెక్టరు, ట్రీ మార్కర్ వీరు స్టేట్‌మెంట్ తయారు జేయడం, యీ పెద్ద ప్రొసీజర్‌ను మార్పుచేసి, దీనిని సులభతరం చేయమని కోరుతున్నాను.

కనుక, యీ గ్రూప్స్ విడదీసి, చిన్నచిన్న కాంట్రాక్టుల పాట్లని, గ్రామాల వారీగా వేలం వేస్తే ఆదాయం పెరుగుతుంది, చిన్నవారు లాభపడుతారు కాబట్టి, ఆ విధంగా చేయవలసినదిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగయలంక) :—అధ్యక్షా, గీత పని కొరకు ఆంధ్ర రాష్ట్రంలో సహకార సంఘాలద్వారా, వారికి వృత్తులు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం తలపెట్టి, ఆంధ్రప్రాంతంలో యీ రోజువరకు—యీ యారక్ కంట్రాక్టర్స్ ఎవరయితే వున్నారో, వారికి—యీ బీదలకు, ఇన్కం బిజినెస్పై కాంట్రాక్ట్సువారికే యిస్తూ, గీత పనివారికి చాలా అన్యాయంగా ట్రీట్ చేస్తున్నారని మనవిజేస్తున్నాను. వీరు పూర్వంనుంచికూడ షెడ్యూల్డు కాస్టు, కమ్యూనిటీస్లో వుంటూ, ఏవిధమైన సహాకారం ప్రభుత్వం నుండి అందకపోవడం, వారు ఆదేవృత్తిలో యీ రోజువరకు స్థిరపడడం జరిగింది. అందుచేత, ప్రభుత్వం, వారికి ఫినాన్షియల్ ఎయిడ్ యిచ్చి, కోఆపరేటివ్స్ క్రింద ఫారమ్ చేసి, ప్రతి గ్రామంలో యీ గీత పని వారికి కల్లు చెట్లను హండోవర్ చేసి వారి తాలూకు వృత్తికి సహాయపడవలసినదిగా కోరుతున్నాను. గవర్నమెంటు సారాయి పేరుతో ప్రభుత్వం దేశంలో అరాచకాన్ని తీసుకొచ్చిపెట్టింది. 9 కోట్ల రూపాయలు మన ఆంధ్రప్రాంతంలో ప్రభుత్వానికి లాభం వస్తున్నది. కాని, యీ అరాచకంవల్ల ఎన్ని ప్రాణాలు పోతున్నాయి? ఎంత నష్టం గ్రామాలకు కలుగుతున్నది? ఇదికూడా ప్రభుత్వం ఆలోచించి తిరిగి మద్యపాన నిషేధ చట్టం తీసుకువచ్చి అమలు జరిపితే బాగుంటుంది. లీటర్ ఒక్కంటికి నాలుగు రూపాయల చొప్పున యారక్ కాంట్రాక్టర్సుకు యివ్వడం, దానిపై ప్రాఫిట్కు లిమిట్ లేకుండా పది రూపాయలకు అమ్ముకోనివ్వండి, ఎంతకయినా అమ్ముకోనివ్వండి, వారి యిష్టానికే విడిచిపెడుతున్నారు. దానివల్ల, సామాన్యమైన కార్మికుడు, యీ సారా ధరను భరించలేక, నాటుసారాకు పోవడం, అందులో ఏమివున్నా తాగడం జరుగుతున్నది. అందువల్ల ఎంతో మంది చనిపోతున్నట్లు మనం రోజూ వింటూవున్నాం. ప్రభుత్వ దృష్టికి వస్తూనేవుంది. ఈ అన్యాయాన్ని ప్రోత్సహిస్తూ, యీ నాటుసారాను ప్రభుత్వమే అమ్మిస్తున్నదా, జనాభా తగ్గవలెను ప్రయత్నిస్తున్నారా? అని నేను అడుగుతున్నాను. ఇంక సారా ఇండస్ట్రీ గురించి, సోషలిజం, సమానత్వం అని చెబుతున్నారు. ప్రైవేట్ ఫ్యాక్టరీస్కు డిస్టిలరీస్ ఏర్పాటు చేసుకోడానికి ప్రభుత్వం ఏవిధంగా పర్మిట్స్ యిస్యూ చేస్తున్నది? ప్రజలు యీ విషయాన్ని గుర్తిస్తున్నారని చెబుతున్నాను. కో-ఆపరేటివ్ వుంది. ఆంధ్రలో ఎన్ని షుగర్ ఫ్యాక్టరీస్ వున్నాయి; కోట్లకొలది నష్టం వస్తున్నది. ప్రైవేటు ఫ్యాక్టరీస్ వారిని లాభాలు పెంచుకోమని, వారికి యీ ఆల్కహాల్ డిస్టిలరీస్ ఏర్పాటుచేసుకోమని పర్మిట్సు యిస్యూచేశారంటే ప్రభుత్వం సహకార సంఘాలు అంటే ఎటువంటి అభిప్రాయంలో వుందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని చెబుతున్నాను. లాండ్ సీలింగ్ తీసుకున్నాం. అర్బన్ సీలింగ్ తీసుకువస్తున్నాం. దేశంలో డబ్బువున్నవర్గాన్ని క్రిందకు, బీద రైతాంగాన్ని మీదకు తీసుకువెడుతున్నాం అంటున్నారు.

ప్రభుత్వం అమ్ముచున్న సారాను రోజుకు 10-15 రూపాయలు పెట్టి కొని త్రాగే వాడు ఉండరు. స్వాతంత్ర్య రజతోత్సవ సంవత్సరంలో మద్యపానవిషేధ చట్టం తెచ్చి గాంధీగారి సిద్ధాంతాలను అమలు చేయాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. వీరప్ప :— అధ్యక్షా, ఈ గీత కార్మికుల కొరకు ఏర్పాటుచేసినారో, వారు బాగుపడటం కోసం యీ కార్మికుల ఏర్పాటుచేసిన వారికి మాత్రం దీనివల్ల ఉపయోగం లేకుండాపోతున్నదనేమాట మంత్రిగారు గమనించాలని నేను మనవిచేస్తున్నాను. అసలు మద్యపానం చేయడమే హానికరమైన పని. ఒక విధంగా యిది చెడు వృత్తి. దీనిని ప్రవేశపెట్టడం ద్వారా ఆ కార్మికులకు ఏవిధమైన సౌకర్యాలు అందుతున్నాయనేది గమనించాలి. ఇదివరకు కో-ఆపరేటివ్ సంస్థలకు అప్పజెప్పినప్పుడు ఎంతవరకు బాగుపడినారు, యీ టాపర్సు ఎంతవరకు అభివృద్ధిలోనికి వచ్చారు. ఆ తరువాత కాంట్రాక్టు సిస్టములో సేల్సు పెట్టినప్పుడు కార్మికులు గుత్తాధిపత్యం క్రింద వారికి ఏ విధమైన జీతభత్యాలూ లేక ఎట్లా బాధపడ్డారో మంత్రిగారికి అర్థమయ్యే ఉంటుందని అనుకొంటాను. కో ఆపరేటివ్ సంస్థలు ఏర్పాటుచేసి వారికే యిస్తే ఆ లాభనష్టాలు వారికే ఉంటాయి. అందువల్ల సత్వరమే వీటిని కో ఆపరేటివ్ సంస్థలకు యివ్వాలని కోరుతున్నాను. అట్లాచేస్తే యీ కార్మికులకు సేవ చేసినవారమవుతాము. ప్రస్తుతం వున్న సేల్సులో ఏ కార్మికుడైనా సహాయం చేసినారా అనేది వారి యిన్‌స్పెక్టర్ల ద్వారా సమాచారం సేకరిస్తే ఏ కార్మికుడు కూడా పాల్గొనలేదని మనకు అర్థమవుతుంది. ఏ కార్మికుడు కూడా పాల్గొనకుండా, పెద్ద పెట్టుబడిదారులు పోటీ, సబ్ లీజులకు కూడా యిస్తున్నప్పుడు యీ విషయం మంత్రిగారికి తెలుసా, తెలియదా? మంత్రిగారు గ్రామీణ ప్రాంతంనుంచి వచ్చారు కాబట్టి యిది వారికి కూడా తెలిసే ఉంటుంది. ఇది యదార్థం, అసెంబ్లీలోని చాలమంది సభ్యులకు తెలిసే ఉంటుంది.

తరువాత, కరెప్షనుకు చాలా ప్రధాన పాత్ర వహిస్తున్నది యీ ప్రొహిబిషను డిపార్టుమెంటు. వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన యీ మంత్రిగారు యీ కరెప్షనును నిర్మూలనం చేయడానికి శ్రద్ధ తీసుకొని, దీనిని నాశనం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటారని మనవిచేస్తున్నాను. అసలు సారాయే అనారోగ్యానికి దారితీసేది, చెడ్డ వస్తువు. అటువంటప్పుడు అందులో కూడా కల్తీలు చేస్తుంటే యింకా అనారోగ్యం కాబట్టి దీనిని అదుపులో ఉంచాలని కోరుతున్నాను. కల్తీలు లేకుండా ఉండాలంటే కో-ఆపరేటివ్ సంస్థలకు యిస్తేనే సాధ్యమవుతుంది. సారా ఎక్కడ నుంచో వస్తుంది, ఎవరో తయారు చేస్తారు—డిస్ట్రిబ్యూషనులో అమ్మేవారికి ఏమీ తెలియదు. అట్లా గాకుండా కో ఆపరేటివ్ సొసైటీలద్వారా అయితే తయారుచేసేది వాళ్ళే, పంపిణీ చేసేది వాళ్ళే కాబట్టి కల్తీ లేకుండా చేయడానికి వీలుంటుంది. అసలు యీ ఆక్షను పద్ధతినే నేను ఒప్పుకోవడంలేదు. ఇక గ్రూప్ సిస్టం అంటే అది చాలా విరుద్ధమైన విషయం. కాంట్రాక్టరు దశలో 40-50 రూపాయలు సంపాదించుకొని—పెట్టుబడికి రావడం విడ్డూరం. కొన్ని కొన్ని విలేజస్ చేయడం యింకా విరుద్ధం. ఒక గ్రామంలో ఒకరికి ఆధిపత్యం ఉంటుంది, ఆ గ్రామంలోనే వారు చేసుకోలేనప్పుడు ఏ గ్రామాలు యిస్తే కార్మికులకు చేసుకునే శక్తి ఉండదు. వారు యీ వృత్తిలో ఎప్పటికీ పైకి రావడం ఉండదు. కాబట్టి వెంటనే తెలంగాణాలోవలె కో ఆపరేటివ్

సంస్థలకు అప్పచెప్పాలని నేను సవినయంగా మనవిచేస్తున్నాను చెట్ల పద్ధతిలో యిప్పుడున్న పద్ధతి మార్చాలి. ఎవరి భూమిలోవున్న చెటు గీస్తున్నాడో, ఆ చెట్టు ఎవరిదో గీసేవానికి తెలుస్తుంది, పాటదారుడెవరో ఆ చెట్టుగసేవారికి తెలుస్తుంది కాబట్టి డైరెక్టుగా డబ్బు యిచ్చుకొనే పద్ధతి పెట్టాలి. ఇచ్చేవారికీ, పుచ్చుకొనేవారికీ తెలుస్తుంది కాబట్టి మధ్య సర్టిఫికేట్స్ అనవసరం. అట్లా చేస్తే కాంప్లికేషన్సు ఉండవు దీనిని కో ఆపరేటివు డిపార్టుమెంటుకు అప్పజెప్పి కార్మిక లోకానికి సేవచేయాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

شری سید رحمت علی (آصف نگر) - عالیجناب اسپیکر صاحب - میں ایک ایسے موضوع پر بات کرنے کھڑا ہوں جو میرے لئے بہتر موقعہ ہے - لیکن میں عالیجناب منسٹر صاحب کی خدمت میں دو چار گزارسات کرنا چاہتا ہوں - خاص طور پر شہر حیدرآباد میں جو سیندھی خانے ہیں انکا ذکر کرنا میرے لئے اسلئے ضروری ہے کہ گورنمنٹ نے بہت عرصہ قبل اسباب کا تصفیہ کیا تھا کہ شہر کی آبادی والے علاقوں میں جو سیندھی خانے ہیں انہیں آبادی سے دور منتقل کیا جائیگا لیکن آج تک اس فیصلہ پر عمل نہیں ہوسکا - بہت سے گنجان محلوں میں خود میری کانسٹی ٹیوانسی کے علاوہ حیدرآباد کے مختلف حصوں میں سیندھی خانے واقع ہیں - ملک پیٹھ کانسٹیٹیوانسی - آصف نگر کانسٹیٹیوانسی - اور بانرس نورہ کانسٹیٹیوانسی میں یہ واقع ہیں - شہر کے ۵۰ مربع میل کے دائرے میں سیندھی خانے آبادی کے بیچ میں دکھائی دیتے ہیں اسوجہ سے ان محلوں میں رہنے والوں کو بڑی دشواریوں کا سامنا کرنا پڑتا ہے -

اسکے علاوہ ایک اور بات کی طرف میں آپ کو متوجہ کرنا چاہتا ہوں - سکندرآباد کالج کے بالکل بازو سیندھی خانہ واقع ہے - عثمانیہ یونیورسٹی کے وائس چانسلر نے مجھ سے ایک مرتبہ شکایت کی - وائس چانسلر صاحب نے بڑے ہی دکھ کے ساتھ یہ بات بھی کہی کہ طویل مراسلت کے باوجود وہ سیندھی خانہ وہاں پر قائم ہے - نہ صرف یہ بلکہ کالج کی کمپونڈ کی دیوار نہ ہونے کی وجہ سے کالج کی زمین پر بھی انکروچمنٹ ہوا ہے جسکا نتیجہ یہ ہے کہ کالج میں پڑھنے والے لڑکے سیندھی پی کر کالج کو آتے ہیں - اس لئے میں گزارش کرونگا عالیجناب چیف منسٹر صاحب اور منسٹر صاحب متعلقہ سے کہ اس کالج کے پاس سے اور محلوں میں جو سیندھی خانے واقع ہیں انہیں وہاں سے فوری دور کیا جائے -

اسکے علاوہ آجکل گڑمبہ کا جو کاروبار چل رہا ہے وہاں صورتحال یہ ہے کہ آبادی میں جو چھوٹے چھوٹے سلم ایریاز ہیں (میں یہاں افضل ساگر سلم ایریا کا ذکر کررہا ہوں) میں کم و بیش پانچ چھ اسپرٹ کی دکانیں ہیں - لوگ صبح میں منہ دھونے سے پہلے اسپرٹ پیتے ہیں - اسپرٹ حالانکہ شراب نہیں ہے لیکن زہر جیسی شئے ہے - اسکا کاروبار کھلی چھٹی کے طور پر چل رہا ہے اور پولیس کی

طرف سے غفلت برتی جا رہی ہے۔ اسکے علاوہ سیتا رام باغ کے پاس جو سیندھی خانہ قائم کیا ہے اسکے بارے میں متعدد لوگوں سے شخصی طور پر ربط پیدا کے وجود نہیں کچھ نہیں لایا گیا۔ میں عالیجناب منسٹر صاحب سے اسبات کی درخواست کرتا ہوں کہ آپکے گورنمنٹ کی طرف سے جو فلائنگ اسکوڈ قائم ہے وہ ناجائز طور پر جو سپلائی سیندھی اور زہر فروشی کا کام کیا جا رہا ہے۔ اس پر پابندی عائد کرے مجھے آپ نے جو وقت دیا ہے اسکے لئے میں آپکا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా, మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేసి మూడు సంవత్సరాలైనది. అంతకు మునుపే, మద్యనిషేధ చట్టం అమలులో ఉన్నప్పుడే, ఈ చట్టాన్ని కొంచెం సవరణ చేసి, పటిష్టపరం చేయాలనే ఉద్దేశంతో ఒక సెలక్టు కమిటీని వేయడం జరిగింది. అందులో నేను కూడా సభ్యునిగా ఉండడం నా అదృష్టం. ఇప్పటి ముఖ్యమంత్రిగారు, అప్పటి విద్యా మంత్రిగారు కూడా అందులో సభ్యులుగా ఉంటూ వచ్చారు.

(Mr. Deputy Speaker in the Chair.)

మద్యనిషేధ చట్టం ఉన్నప్పుడే దొంగ సారాయి కాస్తున్నారు. రవాణా చేస్తున్నారనే ఉద్దేశంతో ఆ రోజున చట్టంలో అందుకు సంబంధించిన క్లాజును మరీ పటిష్టపరం చేయాలనే అభిప్రాయంతో ఆ విధంగా చేసేవారికి పనిష్మెంట్ స్ట్రింజెంట్ చేసారు. దొంగ సారాయి కాచేవారికి, రవాణా చేసేవారికి, దగ్గర పెట్టుకొన్న వారికి రెండు సంవత్సరాల ఖైదు మరియు రు. 2.000 లు ఫైన్ అని పెట్టారు. ఆర్ (లేక) అని కాకుండా అండ్ (మరియు) అన్నారు. ఆ చట్టం యొక్క మద్యనిషేధ చట్టం రద్దుచేసిన తరువాత ఇంకా ఎక్కువగా కనిపిస్తున్నది. మద్యనిషేధ చట్టం రద్దుఅయి మూడు సంవత్సరాలైన తరువాత ఇప్పుడు ఈ చట్టం ఎంతవరకు అమలు జరిగింది, ఫలితం ఎంత వరకు ప్రజలకు ఉపయోగపడింది, ఎంతవరకు ప్రభుత్వానికి ఉపయోగపడింది, ఎంత వరకు ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చడానికి వినియోగపడింది అనేది పర్యవేక్షణ చేయవలసి ఉంది. దేశంలో ఈ రోజున ఐ.కె.టి. ఒకటిన్నర కోట్ల లీటర్ల సారాయి మాత్రమే ప్రభుత్వ పరిశ్రమలలో కాని ప్రవేటు రంగంలో కాని ఉత్పత్తి అవుతున్నది. ఆ విధంగా ఉత్పత్తి కావడమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఈ రోజున సరఫరా అవుతున్నది. అన్ని డిపోలకు అంగళ్లకు సరఫరా చేస్తున్నారు. దొంగ సారాయి, ఇల్లిసిట్ లిక్కర్ అనేది 12 కోట్ల లీటర్లు తయారు అవుతోందని ఇప్పుడే మిత్రుడు చెప్పాడు. నా వద్ద ఆ స్టాటస్టిక్స్ లేవు కాని ప్రభుత్వ స్టాటస్టిక్స్ కూడా అవే ఐనట్లయితే అది నిజంగా ఘోరమైన విషయం చట్టం సంపూర్ణంగా అమలు కాలేదని నిరూపణకు ఇంతకంటె అవసరం లేదని చెబుతున్నాను. ఈ చట్టం నిరుపయోగం ఐపోయింది. ఈ చట్టం నిరుపయోగం కావడానికి కారణం ఏమిటి? ఎవరు దీనికి బాధ్యులు? ఎక్సైజ్ డిపార్టుమెంటు అంటేనే కరప్షన్‌కు లంచగొండి తనానికి మారు పేరు, మరో స్వరూపం. అది మంత్రిగారు కూడా ఒప్పుకుంటారని అనుకుంటాను. కానిస్టేబిలునుంచి పెద్ద ఆఫీసరువరకు, ఏ అంతస్తులోని వారైనా

సరే, ఎక్స్‌ప్రెస్ కాదు. బట్టీలు పెట్టి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో కుటీర పరిశ్రమ మాదిరి తయారవుతున్న దొంగ సారాయి వ్యాపారంలో డిపార్టుమెంటు ప్రోత్సాహం ఉంది, కన్నైవెన్స్ ఉంది. ఎవరో కాచుకునే వారు బ్రతుకు తెరువు కోసం ఇల్లిసిట్ అరక్ ట్రాఫిక్ చేస్తే ఊరుకోడం కాదు. దీనికి ప్రోత్సాహం డిపార్టుమెంటు వారు ఇస్తున్నారు. వారికి ఆదాయం పోతుంది. ఇది గ్రామాలలో ప్రతిచోట మేము చూస్తున్న వ్యవహారం. దీనికి మరొక ప్రూఫ్ అవసరం లేదని చెబుతున్నాను. దొంగ సారాయి కాచడం తగ్గేట్లు చూడడం పెద్ద ప్రశ్నగా మిగిలి పోయింది. ఇదివరలో చాలా మందిమి వాదించే వారం — ఇది సోషల్ లెజిస్లేషన్, చట్టరీత్యా త్రాగకూడదంటే త్రాగడం ఆగిపోదు, దీని పర్యవసానం దొంగ సారాయి కాచడం, ఇతర ప్రాంతాలనుంచి తీసుకురావడం తప్ప ఏమీ ఉండదు. దానితో మోరల్ డిగ్రెడేషన్, సోషల్ ఇల్ ఎఫెక్ట్స్ ఉంటాయి, సోషల్ రిఫార్మర్స్ చేయవలసిన పని ప్రభుత్వం చేపట్టి ప్రయోజనం లేదు అని ఆ రోజులలో వాదించే వారం. మద్య నిషేధం రద్దు చేసిన తరువాత కూడా ఆ చెడ్డ ఇంపాక్ట్, సోషియో కాన్‌సిక్వెన్సెస్ అట్లాగే ఉండిపోవడం ఘోరమైన వ్యవహారం. మరల దీర్ఘంగా ఆలోచించవలసి ఉంది. ఇల్లిసిట్ అరక్ తయారు కావడం మాత్రమే కాదు. ఇతర రాష్ట్రాలనుంచి ఎక్కువగా దిగుమతి అవుతున్నది. దీనివల్ల సంవత్సరానికి కోటి రూపాయిల ఆదాయం ప్రభుత్వానికి రావలసింది పోతోంది. 29-5-72 నాటి ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక చిన్న వార్త పబ్లిష్ ఐనది. "Due to steady flow of illicit liquor and beer from neighbouring States into Andhra Pradesh the Government is sustaining a huge loss of revenue of about Rs. 1 crore annually according to liquor distributors here. Sales tax and excise duties in other States being comparatively low smugglers are making a roaring business. The State Government gets a lion's share of the abnormal price of alcohol. It gets four-fifths of the price while the manufacturer distributor, wholesaler and retailer share the one-fifth. The manufacturing cost of a 48 nips is Rs. 50 only but it mounts to Rs. 265 with an excise duty of Rs 145 and sales tax of Rs. 55 and transport C. S. T. and export duty Rs. 15."

రూ. 265 లు ఖరీదైన బాక్స్ ప్రొడక్షన్ వెల రూ. 50 లు మాత్రమే. మొత్తం వెలలో ఐదు పాళ్ళలో నాలుగు పాళ్లు ప్రభుత్వం వేస్తున్న లెవీలు, ఎక్సైజ్, సేల్సు టాక్స్ వగైరాలు. ఇవన్నీ రూ. 215 లైతే మిగిలిందే అసలు వెల. అంటే ఇక్కడ బాటిల్డ్ అరక్‌కు ఇల్లిసిట్ అరక్‌కు ఖరీదులో ఎంత తేడా ఉందో చూడండి. Because of the higher cost of the arrack manufactured, people are not taking it so easily as that of illicit arrack, ఏనాం ఉంది. అక్కడ ఎక్సైజ్ డ్యూటీ చాలా తక్కువగా ఉంది. అసలు లేదేమో కూడా తెలియదు. మద్రాసులో రూ. 1 లు మాత్రమే ఉంది. పాండిచేరిలో రూ. 10 లు ఉంది. ఇక్కడ రూ. 21.50 లు ఎక్సైజ్ డ్యూటీ ఉండడంవల్ల ఇక్కడకు సులభంగా రావచ్చును. సముద్రంపైన కాని రోడ్డుపైన కాని లారీలపైన కాని తీసుకువచ్చి చాలా భాగం మన రాష్ట్రంలో ఇల్లిసిట్ అరక్ వ్యాపారం చేస్తున్నారనేది అర్థం అవుతుంది. మనం యిక్కడ పరిశ్రమలలో తయారు చేసిన అరక్ ఖర్చు కాకుండా, ఎక్కువ

ఎక్సైజు వేయడంవల్ల ధరలు పెరగడంవల్ల దాని మూలంగా కేవలం మార్కెట్టు లేనటువంటి పరిస్థితి ఉంది కనుక దీని గురించి మంత్రిగారు దీర్ఘంగా ఆలోచించి యిది ప్రూరలీ ప్రిన్సిపుల్స్ ఆఫ్ ఎకనామిక్స్ పైన ఆధారపడి ఉంది కనుక ఎక్సైజు డ్యూటీ తగ్గించడం, ధర తగ్గించడం చేస్తే ఎక్కువ ఖర్చవుతుంది పరిశ్రమకు అవకాశం పెరుగుతుందని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకురామయ్య :—అధ్యక్షా, ఆబ్కారీ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఆబ్కారీ శాఖలో ఎంత అవినీతి ఘోరంగా ఉన్నదో మాకు పల్లెటూర్లలో ఉండేవారికి చూస్తుంటే అర్థం కాదు. ఒకవైపు బహిరంగంగా వేలం పెట్టి బట్టీల ద్వారా అంగళ్ళ ద్వారా సారాయి, కల్లు అమ్మమని ప్రభుత్వం చెబుతున్నది. ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగా వస్తుందని మద్యపాన నిషేధమును రద్దు చేసి ఆబ్కారీ చట్టమును అమలు జరిపినారు. కాని ఆదాయం రాలేదంటే దానికి కారణం వర్షాభావం అన్నారు. అది సరికాదు. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లనే ఆదాయం తగ్గింది. ఒకవైపు బహిరంగంగా అంగళ్ళతో సారా అమ్ముతుంటే యింకొకవైపు పరోక్షంగా ఎక్కడనో సారాయి బట్టీలను పెట్టి సారా తయారు చేయించి అమ్మడంవల్లనూ తయపెట్టినందువల్లనూ వేరే ఎవరూ వేలం పాటకు రావడం లేదు. ఆ విధముగా ఆదాయం రాకుండా పోతున్నది. పరపతి సంఘాలు పెట్టి గీతపనివారలకు పని కల్పించాలని ప్రభుత్వం తలపెట్టింది కాని అమలు పరచలేదు. నాటు సారావల్ల బీదప్రజానీకం జబ్బులకు లోనవుతున్నారు. నాటుసారా కల్తీలవల్ల జబ్బులు వస్తున్నవి. కల్తీ నివారించాలంటే ప్రభుత్వం గట్టి చర్య తీసుకోవాలి. అప్పుడే ప్రజల ఆరోగ్యం బాగుపడుతుందని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) :—అధ్యక్షా, మన ఆంధ్ర రాష్ట్రంలో బీద ప్రజానీకం దురదృష్టవంతులని మనవిచేస్తున్నాను. మహాత్మాగాంధీ స్వాతంత్ర్య పోరాటంలో అన్నింటి కంటె మద్యపాన నిషేధాన్ని ఎక్కువ ప్రోత్సహించి దానికోసం బ్రహ్మాండమైన ఉద్యమం నడిపారనే విషయం యిప్పటికీ ఎవరూ మరువరాని విషయం. అటువంటి ఆశయాన్ని నెరవేర్చడానికి మన పెద్దలు యావదాంధ్ర రాష్ట్రంలో ఒక ధ్యేయంగా పవిత్రమైన ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టినారు. తరువాత మన ప్రభుత్వానికి చేతకాని తనంతో సక్రమంగా అమలుపరిచే యోగ్యతలేక సాహసబుద్ధిలేక పునః యిది పూర్తిగా విఫలమైనదనే ఆలోచనతో తీసుకువచ్చి మద్యపాననిషేధాన్ని రద్దుచేసి యీ మహామారి కల్లు సారాలను తీసుకువచ్చి అంగళ్లలో అమ్మడానికి ప్రయత్నంచేశారు. అయితే ఆ కాలంలో మద్యపాననిషేధం ఉన్నప్పుడు అక్కడక్కడ బట్టి సారాయి ఉండడం దానిని కావలసినంతమంది త్రాగడం జరిగి ఉండవచ్చు. అయితే పేదప్రజలు, ముఖ్యంగా గ్రామాలలో ఉండే స్త్రీలు, పిల్లలు దానిని సేవించకుండా చాలానెమ్మదితో ఆర్జించినది సక్రమంగా వినియోగించుకునేవారు. మద్యనిషేధం రద్దయినతరువాత కాంట్రాక్టర్లు పెట్టిన కృత్రిమ సారాత్రాగి దురవస్థలతో రోగాలపాలవుతున్నారు. బాధపడుతున్నారు, దీనిని

మంత్రిగారు, ప్రభుత్వమూ గమనించాలి. బట్టీసారా అనేది యీ రోజు పోయిందా అంటే ఎప్పుడూపోలేదు. ఎక్కడా తగ్గలేదు. కొన్ని సందర్భములలో పెరిగినవి పిలుంటుంది. కాబట్టి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలి. విద్యార్థులు, పిల్లలు విచ్చలవిడిగా బ్రాందీ, విస్కీ త్రాగడం చూస్తే ఆశ్చర్యంగా ఉంది. చిన్నపిల్లలు పాడయిపోతున్నారు. రేపు మనజాతి ఏమవుతుందోనని భయంగా ఉంది. మంత్రిగారు దీర్ఘంగా ఆలోచించి క్రమబద్ధంగా చట్టబద్ధముగా మద్యపాననిషేధాన్ని రీ-ఇంట్రొడ్యూస్‌చేసి గాంధీగారికి ఋణం తీర్చుకోవాలని యీ ప్రతిపాదన శ్రద్ధగా ఆలోచించాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. చిట్టినాయుడు (పాడేరు) :— అధ్యక్షా, అబ్కారీ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. సాధారణంగా ప్రతిజిల్లాలో తాలూకాలోకూడా స్థానికంగా ఉన్నటువంటి ప్రజల అభిప్రాయాన్నిబట్టి, ప్రజాప్రతినిధుల అభిప్రాయాన్నిబట్టి కొన్ని కొన్ని స్థలాలలో అబ్కారీ షాప్స్ ఏర్పాటుచేయడం జరిగింది. కాని ఆ అబ్కారీషాప్స్ కూడా ప్రభుత్వ ఉద్దేశ్యప్రకారంగా పాటల టైము వచ్చినప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన స్థలాలలో అమలుకావడంలేదు. ఎందుకంటే ప్రభుత్వం తరఫున ఉన్న అబ్కారీకి సంబంధించిన ఆఫీసర్సు సక్రమంగా పనిచేయడంలేదు. డిపార్టుమెంటు లోపం దానికి కారణం. ప్రభుత్వం నిర్దేశించిన ఆయాస్థలాలలో అధికారులకు యింటరెస్టున్న స్థలాలలో ఏదో ఒక రూపేణా ఆయా షాప్స్ పాడకుండా అపుదలచేస్తున్నారు. అంతేకాకుండా కూడా అని నాకున్నఅనుభవం రీత్యా మనవిచేస్తున్నాను. మద్యపాననిషేధం అమలు రద్దుచేసినతరువాత విచ్చలవిడిగా ఆ శాఖలో లంచగొండితనం పెరిగింది. బట్టీ సారాయి వండేవారు, డిపార్టుమెంటుకు సంబంధించిన పోలీసు సిబ్బంది ఎప్పుడూ వారూవారూ కలుసుకుని చేస్తుండే చేష్టలు చూస్తే వారూ వీరూ కలిసి ఒక డిపార్టుమెంటుగా ఉండేమోనని భావించడం పొరపాటు లేదనిపిస్తున్నది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సారా అంగళ్లలో కాకుండా విడిగా బట్టీసారాయి విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారు. అందుచేత పునః పరిశీలనచేసి గాంధీగారి ఆశయాలకు అనుగుణంగా సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటుచేస్తాం, రామరాజ్యం ఏర్పాటుచేస్తామని చెప్పుకునేదానికి అనువుగా మద్యనిషేధాన్ని మళ్ళీ యింట్రొడ్యూస్‌చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అప్పుడు నిజాయితీగల కాంగ్రెసువారు ఏదయినా అంతోయింతో దేశానికి స్వతంత్రం కావాలని పోరాడిన ఆశయాలకు సత్ఫలితాలను పొందడానికి యిష్టంవచ్చినట్లు దొంగసారా మూలకంగా డబ్బులు సంపాదించుకుని ప్రభుత్వాన్ని మోసంచేసే పరిస్థితి ఏర్పడింది. విశాఖపట్టణముజిల్లా పాడేరుతాలూకా గిరిజన ప్రాంతము. ఆ రూరల్ ఏరియాస్‌లో చాలఅన్యాయము జరుగుతోంది. ఈ ఏజన్సీ గిరిజనప్రాంతాలకు సంబంధించి ప్రజలు ఆయాప్రదేశాలలోవున్న వాతావరణ పరిస్థితుల వల్ల ఎక్కువగా కల్లు, సారాయి త్రాగే అలవాటును కలిగివుంటారు. అటువంటి సందర్భములలో ఆయాప్రజలు త్రాగకతప్పదు. అటువంటి సందర్భాలలో ప్రొహిబిషన్ డిపార్టుమెంటు అధికారులు దీనిని ప్రోత్సహిస్తున్నట్లు, కొన్నిస్థలాలలో కొన్ని దొంగ

సారా దుకాణాలు ఏర్పాటుచేసి ప్రభుత్వాన్ని, ప్రజలను మోసముచేస్తూ ప్రభుత్వానికి వచ్చేఆదాయాన్ని రానివ్వకుండా వారి సొంతము చేసుకొంటున్నారు. ఆయా ప్రాంతాలలో యీవిధంగా ఖర్చుఅవుతున్న డబ్బు ప్రభుత్వానికి చిక్కకుండా ప్రజలకు వుండకుండా చేయుటవల్ల ప్రభుత్వానికి యీ శాఖవల్ల నష్టాలు వస్తున్నవి. ప్రభుత్వాదేశాను ప్రకారము ఆయాస్థలాల్లో పెట్టిన షాపుల పాటపెట్టించి ప్రభుత్వానికి ఆదాయమువచ్చే ఏర్పాటు చేయించడము అవసరమని మనవిచేస్తున్నాను. ప్లెయిన్స్‌కి, ఏజెన్సీ ఏరియాస్‌కి చాల వ్యత్యాసము వుంది. ఏజన్సీ ఏరియాస్‌లో డబ్బువున్నవారు గాని, ఉద్యోగరీత్యా వున్న గిరిజన ప్రజలు చాలతక్కువ అన్నివిధాల వెనుకబడి వున్నారు. వారికి వున్న అలవాట్లనుబట్టి కల్లు, సారాయి త్రాగక తప్పదు. అకారణము చేత రూరల్‌ఏరియాస్‌లో సారాయికి వున్న రేటును కొంతతగ్గిస్తే బాగుంటుంది. గవర్నమెంటు సారాయి రేటుకు ప్రయివేటువారు వండుతున్న దొంగసారాయి రేటుకు చాల తేడావుంది. అక్కడ తయారుచేస్తున్న బెల్లపు సారాయి చాల చీప్‌గా కిడుతున్నట్లు నాకు స్థానికముగా తెలిసిన విషయము. గవర్నమెంటు రేటు ఎక్కువగా వుండడమువల్ల దీనిని కొని త్రాగే శక్తి వారికిలేదు. ఉన్నఅలవాటును విడిచిపెట్టలేమనే అభిప్రాయాన్ని అక్కడున్న ప్రజలు చెబుతున్నారు. అందువల్ల ఏజన్సీ ఏరియాస్‌లో వీలైనంతవరకు యీ రేట్లు కొంతతగ్గించే ఏర్పాటుచేస్తే బాగుంటుంది. పాడేరు ఏరియాలో ఎక్కువమంది గిరిజనులు. 6 పంచాయతీ సమితులు కలిగిన ఏరియా. ప్రభుత్వ ఉద్దేశ్యము ప్రకారము మా గిరిజన ఏరియాలో యీ అబ్కారీ సదుపాయాన్ని కలుగచేస్తారని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. హనుమంతరావు (చాగల్లు) :— అధ్యక్షా, ఈ డిమాండులో ఏవిధమైన సమాచారమును పొందుపరచలేదు. ఇచ్చిన 4 పేజీల పుస్తకములోను ఎటువంటి వివరణ లేదు. కల్లు, సారాయి ఆదాయము వ్యయము, మిగులు ఎంతఅనేది ఏమీ దీనిలో పొంద పరచలేదు.దుకాణాల విక్రయాన్ని గురించి రెండు విషయాలు మనవిచేస్తాను. సారాయి దుకాణాల పాట వేసేటపుడు మిత్రులు సెలవిచ్చినట్లు ఇల్లిసిట్ వ్యాపారము జరగడాన్ని ప్రొహిబిషన్ డిపార్టుమెంటు ప్రోత్సహించడంవల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయము పడిపోతున్నది. నెలకు ఇన్ని లీటర్లు అని ప్రతి దుకాణానికి నిర్ణీతమైన కోటాను ఏర్పాటు చేస్తారు. సంవత్సరంపొడవునా ఆ నిర్ణీతమైన కోటాప్రకారము తీసుకొనడము సాధ్యము కాదు. వేసవికాలములో అమ్మడుకాదు. అమ్మడు అయ్యే నెలల్లో ఎక్కువగా తీసుకొనే అవకాశమును యిచ్చినట్లయితే పాటదారుకు నష్టము రాకుండా వుంటుంది. నిడదవోలు విషయములో మంత్రిగారికి రిప్రజెంటు చేశాను. ఆఫీసులో కర్వీసుపెడుతూ ఇంతవరకు తేలలేదు. ఈ షార్టు డ్రాయల్‌కి మిగతా రెండు నెలల్లో పెర్మిషన్ యివ్వడానికి ఆర్డరు ఇంతవరకు రాలేదు. ఒక నెలా 20 రోజులలో 20 వేల లీటర్ల షార్టు డ్రాయల్ అమ్ముకోకపోతే సుమారు 80 వేల రూపాయలు నష్టము వచ్చే యిబ్బంది వుంది. ఇంత నష్టమును వచ్చే సంవత్సరం భర్తీ చేసుకోవాలంటే పాత పాట ఎట్లా పెరుగుతుందో ఆలోచించండి. కోఆపరేటివ్ సొసైటీలకు కౌలుకి యిచ్చేదాన్ని గురించి దీనిలో మెన్షన్ చేశారు. తెలంగాణా ఏరియాలో 1410

దుకాణాలు కోఆపరేటివ్ సొసైటీలకు కౌలుకు యిచ్చినట్లు వ్రాశారు ఈ సంవత్సరం ఇంకా 600 దుకాణాలు పెంచినట్లు తెలుస్తున్నది. కాని ఆంధ్రప్రాంతములో 1006 కోఆపరేటివ్ సొసైటీలు వుంటే ఇంతవరకు ఒక్క దుకాణాన్ని కూడ కోఆపరేటివ్ సొసైటీలకు యివ్వడానికి పెర్మిషన్ యివ్వలేదు. ఈ సంవత్సరానికి 200 దుకాణాలు యివ్వబోతున్నట్లు తెలుస్తున్నది. తెలంగాణాలో ఇంతకుముందే యిచ్చి ఇంతవరకు ఆంధ్రలో ఒక్క దుకాణాన్ని యివ్వకపోవడము ఎంత ఆశ్చర్యకరమైనదో ఆలోచించవలసి వుంటుంది. వెనుకపడిన గౌడ కులస్థులు ఈ సొసైటీలు పెట్టుకొని రాష్ట్ర తాటిబెల్లం కోఆపరేటివ్ ఫెడరేషనునుంచి 1950 నుంచి అప్పులు తీసుకొంటూ ఈ సొసైటీలను మెయిన్‌టెయిన్ చేసుకొంటూ వచ్చారు. ఆ సొసైటీలకు అటువంటి అవకాశము కల్గించలేదు. 1006 సొసైటీలు రిజిస్టరు అయివున్నవి. వచ్చే పాటకాలమునుంచి అయినా కల్లుదుకాణాలను ఆ సొసైటీలకు ఇచ్చే అవకాశమును కల్గించాలని కోరుతున్నాను. రాష్ట్ర తాటిబెల్లం కోఆపరేటివ్ ఫెడరేషను ప్రతి సొసైటీకి కావలసిన అప్పులను మంజూరుచేస్తూ ఆ సొసైటీలను బలపరుస్తున్నారు. సారా దుకాణాలను ఆ సొసైటీలకు కౌలుకు ఇచ్చినట్లయితే వారినుంచి దుకాణాల బాడుగ బకాయి వుంటే ఆ బకాయీలకు హామీ వుండడానికి ఫెడరేషనువారు ఒప్పుకుంటారు. ఈ ఫెడరేషను మా నియోజకవర్గములో వుంది కాబట్టి మేము ఆ ప్రయత్నము చేస్తాము. సొసైటీలు ప్రభుత్వానికి యివ్వవలసిన దుకాణాల బాడుగను చెల్లించలేని పరిస్థితులలో రాష్ట్ర తాటిబెల్లం కోఆపరేటివ్ ఫెడరేషను హామీ వుంటుందని గ్యారంటీ యిస్తున్నాను. మన రాష్ట్రములో అనేక షుగర్ ఫాక్టరీలు వున్నవి. ఎంతో మొలాసిస్ తయారు అవుతున్నది ఇతర రాష్ట్రాలనుండి దొంగతనముగా తక్కువరేటుకు దిగుమతి అవుతున్నట్లు చెబుతున్నారు మన రాష్ట్రంలో వున్న షుగర్‌ఫ్యాక్టరీలనుండి వచ్చే మొలాసిస్‌నుండి సారా తయారుచేయడానికి అవకాశం వున్నది. కాని దానిని సరిగా వుపయోగించుకోకుండా ఇతర రాష్ట్రాలనుండి దొంగరవాణా చేసుకొని అమ్ముతున్నారు. కనుక దానిని అరికట్టటానికి మన రాష్ట్రంలోనే గవర్నమెంటు సారాను తయారుచేసే ఫ్యాక్టరీని నెలకొల్పాలని కోరుతున్నాను. ప్రొహిబిషన్ డిపార్టుమెంటు 1948 వ సంవత్సరములో ఏర్పడింది అప్పటినుండి ఆ డిపార్టుమెంటులో ప్రమోట్ అయినవారు ఏ కేడరులోనివారినికూడా ప్రమోట్ చేయలేదు. నేను పశ్చిమగోదావరి జిల్లా సంగతి చెబుతున్నాను. ఎక్సయి డిపార్టుమెంటులో వున్నవారికి 61 సంవత్సరం నుండి ఇంతవరకూ కూడా ఇంక్రిమెంట్స్ లేవు. ప్రభుత్వం ఆ డిపార్టుమెంటువారిని ఎలా లంచగొండితనానికి ప్రోత్సహిస్తున్నదో ఒక ఉదాహరణ చెబుతాను. డిపార్టుమెంటువారు యూనిఫారమ్ వేసుకొని తిరుగుతూ వుంటారు. వారి యూనిఫారమ్‌కు గవర్నమెంటు ఒక్క పైసా ఖర్చుపెట్టటంలేదు. అలాగే మొఫసిల్‌లో స్టేషన్ అద్దె కూడా ప్రభుత్వం యివ్వటం లేదు. వారు తమ యూనిఫారమ్‌కోసంకాని, స్టేషను అద్దెకుకాని లంచాలు తీసుకోవలసివస్తున్నది. అటువంటివాటిని అరికట్టించటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, సారా తయారుచేసే ఫ్యాక్టరీ మన రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ఆంధ్ర ఏరియాలో మొత్తం కోపరేటివ్ సొసైటీలకు కల్లు లీజ్‌కు యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఆర్. ఎస్ :—అధ్యక్షా, నేను ఎక్సయిజు డిమాండును బలపరుస్తున్నాను. ఈ సంవత్సరం ఒక కోటి 38 లక్షలు ఈ డిపార్టుమెంటులో నష్టం వచ్చిందని చూపారు. దానికి కారణం కరువు, క్షామం అని వ్రాశారు అవి నిజంకాదని నేను ఋజువు చేస్తాను. రోజు రోజుకు నాటుసారా తయారుకావడం హెచ్చు కావడమే దానికి కారణమని మనవిచేస్తున్నాను. గవర్నమెంటు బట్టీలదానికంటె నాటుసారావల్ల ఎక్కువ ప్రాఫిట్స్ వస్తాయని నాటుసారా అమ్ముతున్నారు. విశాఖపట్టణంలో నేను చూశాను. పాల బిందెల్లో పాలు అని చెప్పి తీసుకువచ్చి సారా అమ్ముతున్నారు. సముద్రంలో కొందరు, ట్యూబులమీద ఈది ట్యూబులలో సారా తీసుకువస్తున్నారు. నేను ప్రొహిబిషన్ డిపార్టుమెంటువారికి దీనినిగురించి చెప్పినా దానినిగురించి చర్య తీసుకోలేదు. విశాఖపట్టణంలో బార్స్‌లో, హోటల్స్‌లో వ్యభిచారంకూడా ఎక్కువగా జరుగుతున్నది. మేల్ స్టూడెంట్సు కాకుండా ఫిమేల్ స్టూడెంట్సుకూడా వుంటున్నారు. 1971 డిసెంబరు 25 వ తేదీన ఒక హాస్టల్‌లో గరల్స్ ఫారెన్ లిక్కర్‌తో ఎంటర్‌టెయిన్ చేశారు. నేను అక్కడే వున్నాను. నేను రిపోర్టు చేశానుకాని చర్య తీసుకోలేదు. ఫారిన్ బాటిల్స్‌లో ఇంజక్షన్‌ద్వారా ఇండియన్ లిక్కర్స్‌ను నింపి పోసిం చేసి అమ్ముతున్నారు. అది కూడా కంప్లయింట్ చేసినా ఏమి చర్య తీసుకోలేదు. ప్రతిచోటా సాఫ్ట్ డ్రింక్స్ ఇస్తే విలువ లేదని హాట్ డ్రింక్స్ ఇస్తున్నారు. విశాఖపట్టణంలో పాలిమార్ నుండి వచ్చే వేస్టు స్టఫ్‌తో సారాయి తయారు చేస్తున్నారు. ఆ పొల్యూషన్‌వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నది. నేను హెల్తు డిపార్టుమెంటువారికి కంప్లయింట్ చేశాను, కాని ఇంతవరకూ ఎలాంటి చర్యా తీసుకోలేదు. ఆంధ్రా యూనివర్శిటి విద్యార్థులు, ప్రొఫెసర్స్ రిసెర్చి చేసి తగిన చర్యలు తీసుకోవాలని గవర్నమెంటుకు వ్రాశారు. ఇక మందుల షాపులలో జింజర్ అని పేరుతో సారాయి అమ్ముతున్నారు. ఆ విషయం నేను డెప్యూటి కమీషనర్‌కు, సూపరింటెండెంట్‌కు వ్రాశాను. దానిపై ఏమి చర్యా తీసుకోలేదు. పొల్యూషన్ విషయంలో ఆంధ్రా యూనివర్శిటి విద్యార్థులు, ప్రొఫెసర్స్ రిసెర్చి చేస్తున్నారు వారిని అడిగితే వారు డీటైల్స్ ఇస్తారు కనుక వెంటనే ప్రభుత్వం వారిని అడిగి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri Syed Hasan (Charminar) :—We have before us a six-page booklet that has been given in the name of a Note on the Demand. It is nothing but boasting on paper. None of the schemes that were mentioned in the Note were ever implemented and they are nothing but boastings. For example, it has been mentioned at page 5.

"The success of excise administration and the proper realisation of excise revenue depends largely on the eradication of illicit distillation "

It has been said that they have provided special squads, so many inspectors, staff and so much funds. I am not aware of what is happening in the Districts. In the twin Cities, however, since the time I first became a Member of this House, I have been after the Police and Excise Department staff and asking them that raids should be made on Gudumbakhanas and illicit liquor dens. If today any

Member is prepared to go with me to certain localities in the evening, they can see for themselves the shops whese Gudumba or illicit liquor are very easily available, It is high time for the Minister to prove that he is sincera about what has been mentioned in the booklet and it will be one more feather in his cap.

Another point is about the lease to cooperatives. Either the hon. Minister is not aware of this, or the fact is that, being aware, he finds himself helpless in the matter It is not the real tappers' societies who are being provided with these facilities. They are the capitalist people who find it easier for them to continue in the trade. They had formed the societies and a political assistance is being rendered to these persons and they are continuing their trade in some other name with they find convenient this time. Similarly this sort of cooperative societies which have been mentioned there on page 2 of the note, are getting the facilities. It is mentioned there that orders have been issued that they should continue with the trade without such 'baitas't Been further auctioned, they are being allowed to continue with the trade. It is high time for the hon. Minister and for the Government to look into the matter and see whether the real persons are being benefitted or the per ons who find it convenient to go into this trade in some name or other, in some pretext or other.

Then about check against adulterated stuff. It is also part and parcel of what I have mentioned earlier. How can you check the adulterated stuff when you and your squad and the entire machinery of the department is not at all interested in this? Only thing is, you must make surprise raids. Is the hon. Minister prepared or are his officials prepared to come along with us to go to different places and different localities where this illicit liquor is made. this adulterated liquor is made and see for themselves how easily it is being sold in the market?

Next, about the Act, The Act made some two years back is a defective one and the result is many a time and all the time, we find people are going and challenging this Act in the High Court by writ petitions. The result is that they get stay orders and our revenue is badly affected. I would give an example, Sir, about this Act· The offence of sale of illicit liquor by a person is made compoundable and the person is free to do his trade or continue with his trade again. But if illicit liquor is in possession of a certain person, even a bottle of illicit liquor—Then it has been made compulsory that such a person would be punished for 2 years This is a very efective Act, Magistrates and those who try these cases find it very difficult to understand, as to how when a person selling the Ilicit liquor is allowed to com pound the offence, the person who is found in possession of it is made to undergo two years imprisonment.

Regarding issue of licences for alchohol, this R. S. 3 L. I. licence is being issued with political motives. Nothing but political motive are behind this. We find that persons who have these licences are receiving such alchohol at Rs· 1·25 or a little more than that per gallon. These persons are selling at Rs 20 or 40 per gallon. The

rate fluctuates in black market or open market as in the case of gold rate. It is done with nothing but political motive. Your elections are over. You have collected enough funds and it is time you should be honest and you should see that whatever is collected, goes to the revenues of the Government. By doing this, we find that the important drugs which are made by Warner Hindustan or Synthetic Drugs or other firms are being deprived of this alchohol which is provided with political motive. Government is not in a position to provide this alchohol to important chemical industries, after providing to other licence holders with political motive.

Then, corruption is very much prevelent in the department. We all know it. It cannot be denied. One Mr. Gopal Rao, Deputy Commissioner, Kurnool, in the Excise Department, because he was very close to the former Deputy Chief Minister, was allowed to proceed on leave inspite of specific corruption—levelled against him instead of being suspended. Later, after one year or so, he has been again reinstated; whereas I am told and it is a fact that in the Anti-Corruption Department or the Court which tries such cases, many charges have been proved. This is not one case that I am referring to. But corruption is very much rampant in the Excise Department. Either you have to increase the salaries of those who collect such revenue or you have to dispense with such department which is nothing but a continuous corruption.

I hope that the hon. Minister would consider these points and be serious in replying to them.

శ్రీ కె. రామనాధం :—అధ్యక్షా, మద్యనిషేధాన్ని ఎత్తివేయాలని తిరిగి ఆబ్కారీ పాటలు జరిపించాలనే నిర్ణయము తీసుకోడానికి ఎక్కువగా తోడ్పడుతున్నటువంటి విషయము అక్కడ జరుగుతున్నటువంటి అవినీతి, మనకు వస్తుందనుకుంటున్న ఆదాయం. రెండు సంవత్సరాల తరువాత చూస్తే, యీ రోజు ఆశించిన ఆదాయము గాని ఆ డిపార్టుమెంటులో వున్నటువంటి అవినీతి గాని దొంగ సారా దొంగ కల్లు యితరత్రావుండే మద్యనిషేధ క్రియాలు గాని ఏవి తొలగించబడినట్లు కన్పించడము లేదు. ఈ డిపార్టుమెంటు ద్వారా కావలసినంత ఆదాయము వస్తుందని ఆశించాము. కాని తీరాచూస్తే, మొట్టమొదట ప్రారంభపు సంవత్సరము గావుండా, గతసారి ఆంధ్ర ప్రాంతానికి 10 కొట్ల 9 లక్షల ఆదాయము వస్తే నిరుడు సంవత్సరము చూస్తే 8 కోట్లకు దిగజారి పోయింది. ఈ సంవత్సరము పాడబోయే పాటలో ఆ మొత్తము కూడా వుండదనే భయము వేస్తుంది, ఇది అందరికి తెలిసిన విషయమే. నిజము ఆలోచిస్తే, యీ వచ్చేటటువంటి ఆదాయము కూడా—యిప్పుడు కల్లు సారా విషయంలో జరుగుతున్న తీరుచూస్తే-బలవంతంగా బూస్టు చేయడమేగాని వాలంటీర్‌గా వచ్చే పాటలు కావని తెలుస్తున్నది. ప్రతి సారా దుకాణానికి మినిమం గ్యారంటీ అని పెట్టడం జరిగింది. ఇన్ని లీటర్సు కనీసము అమ్మితీరాలని రుద్దడం జరిగింది, అది ఖర్చు అయినప్పటికీ కాకపోయినప్పటికీ కొంత మొత్తాన్ని కనీసముగా కట్టవలసి వుంటుంది, అందువల్ల వారు భయపడి పాటకు వెళ్లకుండా వున్నారు, ఈ పాట పాడే పద్ధతిలో కూడా. లక్షాధికారులు కలసి గూడుపుఠాణి చేసి పాటలు పాడే

అవకాశము వుంటుంది, ప్రతి షాపు వేలం వేయడం జరుగడము లేదు. చాలా పట్టణాలలో అంతటికి కలిపి అన్ని షాప్స్‌కు కలిపి ఒక వేలం వేయడం జరుగుతోంది. ఇన్ని షాప్స్ పెట్టుకోవాలని, ఒకొక్కొక్క షాప్‌కు వేలం వేయడం అనేది లేదు.

ఆ రూపంలో కూడా డిపాజిట్లు ఎక్కువగా ఇవ్వడం, తరువాత మొత్తం అంతా మినిమం గారంటి ఇవ్వడం జరుగుతోంది. ఆదాయాలు, ఆస్తులు ఎక్కువగా ఉన్నవారు పాటలో పాల్గొనడం జరుగుతోంది. సర్వసామాన్యంగా జరిగే విషయం ఏమంటే యీ పాట పాడేవారు ఒక గూడుపుఠాణీగా ఎప్పుడి పాట ఎక్కువగా పాడు తున్నారు ఆస్థి ఉన్నవారల పేరుతో పాటకుట్టేసి మొత్తం అంతా ఎగకొడుతున్నారు. కోర్టుకు వెళ్ళడం, రాజ్యాంగ విరుద్ధంగా ఉందనడం జరుగుతోంది వాటి కట్టె మినిమం గారంటి విషయంలోగాని, కట్టవలసిన పెనాలిటిస్ విషయంలోగాని ఎగకొడుతుండడం గత రెండు సంవత్సరాల మన అనుభవం చూస్తే తెలుస్తుంది తాత్కాలికంగా పాట ఎక్కువగా పాడడం జరిగి తరువాత వారు ప్రభుత్వానికి కట్టడం లేదు. ఎలాగు ఇది జరుగుతోందో చెప్పాలంటే చిన్న చిన్న బిట్స్‌గా చేసి పల్లెలలోగాని పట్టణాలలో గాని ప్రతి దుకాణం వేరు వేరుగా అమ్మకం చేస్తే సక్రమంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ పాటలో పాల్గొనే అవకాశం ఉంటుంది. అలాగ కాకుండా మినిమం గారంటి అని అంతనా పొంతనా లేని ఒక అంచనా ప్రకారం ఇంత కట్టాలని అంటె ఎవరిని కల్తి సారా అమ్మకుండా నిరోధిస్తే అక్కడకు వెళ్ళి కొంటారు. ఎక్కువగా అమ్ముతారు ఎగకొట్టెవారిని పాటలో పాల్గొనేటట్లుగా చేయడం వారికి మినిమం గ్యారంటి పెట్టడం కొంత మొత్తం డిపాజిట్‌గా పెట్టడం ఇది కట్టకుండా ఉండడం అనేది చాలా చోట్ల చూస్తున్నాము. ఎక్కడో పాట ఉన్న చోట్ల గూడుపుఠాణీ పాటలు జరుగు తున్నాయి. మినిమం గారంటి రద్దుచేసి ప్రతి షాపుకు వేరు వేరుగా అమ్మకం పెడితె అంతకంటె సారా ఎక్కువగా అమ్మవచ్చు. ఎక్సైజు డ్యూటి ఎక్కువగా వస్తుంది. యీ కల్తి సారా అమ్మకానికి అవకాశం ఉండదు. ఇప్పుడు ఏదో ఒక రూపేణా స్పిరిట్‌తో మందులు చేస్తాము, ఇది చేస్తాము, అది చేస్తాము అని యీ కంట్రోలు కమోడిటిస్ క్రింద ఏమి జరుగుతున్నది మనకు తెలుసు. అనేక లైసెన్సులు పొంది ఇండస్ట్రీస్ కూడా పెట్టకుండా ఆర్. యస్. పేరుతో పల్లెలకు, బస్తీలకు తెచ్చి యీ స్పిరిట్‌గా ఇక్కడ అమ్ముతున్నారు. కల్తిసారా కాకుండా ఆర్. యస్. స్పిరిట్ కూడా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా చేస్తున్నది. యీ ఆర్. యస్. స్పిరిట్‌కు ఆరినకి సారాకి ఇచ్చే ఎక్సైజు డ్యూటి కూడా ప్రభుత్వానికి రాదు. ఏదో ఒకటి రెండు రూ. ల లాభంతో తిరిగి యీ షాప్సులో అమ్మితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోతుంది. లాభాలు మాత్రం ప్రభుత్వ సారాయి అమ్మినదానికంటె ఎక్కువగా పొందుతున్నారు. యీ రూపేణా మనకు వచ్చే ఆదాయం తగ్గుతున్నది. యీ రకంగా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుకు ఉపయోగ పడే విధంగా ఇవ్వకుండా కొద్దిమందికి లైసెన్సులు ఇవ్వడం వారు సారాయి యీ విధంగా అమ్ముకోవడం ఇవి ప్రభుత్వ ఆదాయాన్ని దెబ్బకొట్టడం జరుగుతున్నది పర్మిట్స్ ఆపడం జరిగింది కాని ఆర్. యస్. సారా బజారులోకి రావడం ఆగలేదు ఇది అంతా మన ఆదాయాన్ని దెబ్బకొట్టె విధంగా ఉంది. ముఖ్యమయిన విషయం ఏమంటే యీ రోజు కాపు సారాయి విషయం చూస్తే ఈ కాపు సారాయి అరికట్టనంత

వరకూ సారాయికి కిట్టుబాటు పాట ఎవరూ పాడరు. అది అరికట్టడానికి సిబ్బంది వేసుకునికాని మరేవిధంగా నయినా అది అరికట్టడానికి ప్రయత్నం చేయాలి. అది అరికట్టకపోతే మన ఆదాయం పెరగదు. పోలీసువారిని అడిగితే వారు మాకు కావలసినంత పని ఉంది, లా అండ్ ఆర్డరు చూడమా, దొంగతనాలు జరుగకుండా చూడమా అంటారు. వారి సహాయం సకాలానికి అందదు. యీ కాపుసారా అమ్మకం అరికట్టడానికి తగిన సిబ్బందివేసి, ఖర్చు అవసరమయితే చేసి ప్రయత్నం చేయాలి. పాటలు కన్‌ఫరము చేసేది త్వరగా వెంటనే చేయాలి. నెమ్మదిగా భావ్యంగా చేస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టపడతామని తెలియచేస్తూ నాకు యీ అవకాశం ఇచ్చినందులకు తమకు కృతజ్ఞత తెలియచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, అబ్‌కారి విషయంలో ఇప్పుడున్న ప్రభుత్వ రూల్సు సమూలంగా మారాలి. యీ మార్పు ఒకవైపు ప్రభుత్వ ఖజానాకు ఆదాయం రావడానికి, గీత కార్మికులు బాగుపడడానికి రావాలి. మద్యపాన నిషేధం అనేది ప్రజలకు విజ్ఞానం వలన రావాలికాని కృత్రిమంగా రాదు. ముఖ్యంగా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం రావడానికి; గీత కార్మికులకు మెరుగు జరగడానికి ఇది ప్రవేశపెట్టాము. ఇందులో ఇతర వృత్తులవారు రాకుండా నిషేధించి ఆ గీత కార్మికుల వృత్తి వారికి అవకాశం కల్పించాలి. అలాగయితే మనకు వచ్చే ఆదాయం పోతుందనే సందేహం రావచ్చు. ఈ ఆదాయాలు, యీ పోటీలు పెద్ద పెద్ద భూస్వాములకే కాని సామాన్య కార్మికులకు మాత్రంకాదు. తరువాత యీ హర్రాజ్ పూర్తిగా రద్దుచేసి రెండుమూడు సంవత్సరాలకు యీ భూసిస్తు మాదిరిగా ఏవరేజి రేటు నిర్ణయించాలి. హర్రాజ్ పద్ధతి లోపభూయిష్టంగా ఉంది. ఉదాహరణకు వరంగల్ జిల్లా గురించి చెబుతాను. వరంగల్ జిల్లాలో ఒక చెట్టు ధర 31_65 పైసలుంది. ములుగు తాలూకాలో 28_41 పైసలు. మానుకొండ తాలూకాలో 6_68 పైసలు ఉంది. ఒక్కొక్క భూస్వామి వారికి పట్టు బలంగా ఉండి పాట తగ్గిస్తున్నారు. డిస్ట్రిక్టు ఏవరేజి రేటు 16_72 పైసలు ఉంది. చెట్ల రాబడి చూస్తే వరంగల్ జిల్లాలో 78,576 చెట్లు ఉంటే రాబడి 24,50,000 రూ.లు ఉంది. ములుగు తాలూకాలో చెట్లు 52,132 ఉంటే ఆదాయం 3,60,000 రూ.లు ఉంది. అంటే సుమారుగా మనకు ఎన్నో లక్షల రూ.లు నష్టం వస్తోంది. గత అయిదు సంవత్సరముల నుంచి చూస్తే ఒక తాలూకాలోనే నష్టం సుమారు ఏడు లక్షల రూ.ల వరకూ ఉంది. ఈ చెట్లకు నంబరు ఉన్న చెట్లు, నెంబరు లేని చెట్లు అంటే బిలా నెంబరు చెట్లు అంటారు. ఈ నెంబరు ఉన్న చెట్లకు ఎంత ఆదాయం వస్తుందో బిలా నెంబరు చెట్లకుకూడ అంతే వస్తుంది. ఈ హర్రాజ్ పద్ధతి తీసేసి చెట్టు ధర నిర్ణయిస్తే అన్ని గ్రామాలలోనూ ఎక్కువ తక్కువ అనే తేడాలు ఉండవు. సొసైటీ విషయం చూస్తే మానుకొండ తాలూకాలో సొసైటీ చెట్టు 10_63 పైసలు ఉంటే హర్రాజ్ పద్ధతిలో 6_62 పైసలు ఉంది. సొసైటీలో ఎక్కువ ధర హర్రాజులో తక్కువ ధర ఉంది. మా నరసంపేట తాలూకా విషయం చూస్తే ప్రతి సంవత్సరం 5 శాతం 6 శాతం పెంచితే ఇప్పటికి మూడింట ఒకవంతు సొసైటీలు రద్దుచేసి హర్రాజు పద్ధతిలో పాడుతున్నారు. ఇది తెనాలి రామలింగని పిల్లి మూతి కాలినట్లుగా ఉంది. మానుకొండ తాలూకాలో జమ్మళ్ళపల్లి మాకల వారి

రాజ్యం, జిన్నారెడ్డి వారి రాజ్యం అది. మహారాజులు ఉన్నారు అక్కడ. జమ్మికుంటపల్లిలో 660 చెట్లకు ధర 85 రూ.లు మాగాపురంలో 350 చెట్లకు 52 రూ.లు మునుగులో 660 చెట్లకు 72 రూ. లు మల్యాలలో 131 చెట్లకు 51 రూ.లు, మరిపల్లిలో 353 చెట్లకు 45 రూ.లు యీ రకంగా ఉంది. అందుచేత యీ భూస్వాములు యీ పద్ధతి చేయకుండా ఉండాలంటే హర్రాజ్ పద్ధతి తీసివేసే అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ సందర్భంలో గీతకార్మికులకు రక్షణ సమస్య వస్తున్నది. మనకందరికీ తెలిసిన విషయం ఏమంటే—గవళ్ళ పెళ్ళం అంటే రోజుకు మూడుసార్లు ముత్తయిదువ మూడుసార్లు ముండ అనే రకమైనటువంటి ప్రమాదానికి లోనయ్యారు ఈ వృత్తి వాళ్ళు. కాని వాళ్ళకు మాత్రం రక్షణ లేదు. వాళ్ళకు రక్షణ గ్యారంటీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. తరువాత ఇప్పపూవు అనేది అడవి ప్రాంతాలలో ఉంటున్నది. దాదాపు అది దొంగ సారాగా పెట్టుకొంటున్నారు. ఈ అబ్కారీ డిపార్టుమెంటువారు ఆ విప్పపూవును ఒక ధర నిర్ణయించి కొంటే అక్కడ ఏరుకొన్న ప్రజలకు కూడా లాభం ఉంటుంది. అది ఆల్కహాల్ అవి తయారు చేయడానికి ఉపయోగించవచ్చు కాబట్టి అది కూడా పరిశీలించాలని మనవిచేస్తున్నాను. మహబూబా పద్ధతిని ఎత్తివేయాలని కోరుతున్నాను. అంతేగాకుండా చెట్లను సంరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసి ఉంటుంది. చెట్ల సంరక్షణలో రెండు రకాలైన ప్రమాదాలు ఉన్నాయి. ఒకటి—చెట్లు ఇప్పటికే ఎండి జబ్బులు వచ్చి పోతున్నాయి. వాటికి ఏ రకమైన మందులు కనిపెట్టడం లేదు. రెండవది—గీత కార్మికులు దశాబ్దాల తరబడి కష్టపడి పెంచుకొన్నటువంటి చెట్లను పూర్తిగా కొట్టి పారేసి వాటిని నిర్మూలన చేస్తున్నారు. అందులో రాజకీయ కక్షలు కూడా పనిచేసి నానా రకాలుగా ధ్వంసం అవుతున్నాయి. కాబట్టి ఏ చెట్లు అయితే ఇదివరకు బాగా పెరిగి ఉంటున్నాయో, ఫలసాయానికి వచ్చే పరిస్థితులలో ఉంటున్నాయో వాటిని ధ్వంసం చేయకుండా కాపాడవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. రంగబాబు (ఇచ్ఛాపురం) :—అధ్యక్షా, ఈ ఎక్సైజు చట్టం అమలులో చాలా అనామలీసు ఉన్నాయి. ఈ విషయాలను గురించి చాలామంది సభ్యులు చెప్పారు. మన ప్రభుత్వం కాన్‌ట్రాక్టర్లకు అమ్మినప్పుడు మన గవర్నమెంట్ డిస్టిలరీసు దగ్గర 4 అణాలకి ఒక లీటరు కొంటూ దానిమీద 4 రు.లు డ్యూటీ, 6 రు.లు రెంటల్ ఫీజు చేసి అమ్ముతున్నారు మా శ్రీకాకుళం జిల్లాలో. శ్రీరామనాథంగారు ఆ విషయాలను గురించి చెప్పారు. కంట్రాక్టర్లు ఎవరైతే పాడుతారో వారు వస్తున్నారా? రావడం కష్టమే, ఎమ్.జి.క్యు. అని ఉంటుంది. ఈ ఎమ్.జి.క్యు. సిక్స్టేషనులోనే ఇటు కాంట్రాక్టర్లుకు కష్టం ఉన్నా లాభం ఎందుకు వస్తున్నదీ తెలుస్తున్నది. ఎమ్.జి.క్యు. పెట్టడంవల్ల ఉద్యోగస్థులకు లాభం అని చెబుతున్నాము. ఒక ప్రాంతంలో కన్‌స్యూమింగు కెపాసిటీ 36,000 లీటర్లు ఉంటే అక్కడ కన్‌స్యూమింగు కెపాసిటీ 12 వేల లీటర్లే మినిమమ్ గ్యారంటీ క్వాన్టిటీ ఉందని పెడతారు. అలా పెట్టినందువల్ల కాంట్రాక్టర్లు దాని పాటకు వస్తారు. ఆ ప్రకారంగా కన్‌స్యూమింగు కెపాసిటీ ఎక్కువ అయింది కాబట్టి ఐ.డి.సి.

సేల్ ఎక్కువ ఉంటుంది కాబట్టి, ఇల్లీగల్ డిస్టిలేషనుమీద వాళ్ళకు కంట్రోలు హెచ్చు ఉంటుంది కాబట్టి ఆ రకంగా రాబడి సాగించడానికి అవకాశం ఉంటుంది. అందుకని వాళ్ళు ఆ రకంగా ఆస్కారం కల్పిస్తారు. ఇవన్నీ కూడా జరుగుతున్నాయి. గవర్నమెంట్ కూడా జరుగుతున్నదని ఒప్పుకున్నది. ఇతర రాష్ట్రాలనుంచి దొంగ సారా రవాణా అవుతున్నది. ఒరిస్సాలో గవర్నమెంట్ డిస్టిలేషను ఆ కాంట్రాక్టర్సుకే అప్పగిస్తారు. అంతేగాని వాళ్ళకు మనలాగ ఫిక్సేషను అవీ లేవు. కాబట్టి ఆ పాడిన కాంట్రాక్టర్సు ఆ అరక్‌ను మన ప్రాంతాలకు రవాణా చేస్తూ ఉంటారు. ఆ విధంగా ఇప్పుడు కూడా జరుగుతున్నది. ఇందులో ఎమ్.జి. డిస్టిలరీ అన్నది ఉంది. దీనివల్లనే ఈ ఉద్యోగస్థులకు కరప్షను దొరుకుతున్నది. కాబట్టి గవర్నమెంట్ ఏ ప్రాంతంలో ఎంతమంది త్రాగుతారు, వాళ్ళకు ఏమి గిట్టుబాటుగా ఇవ్వాలి, దాని కెపాసిటి ఎంత ఉండాలి అనే నిర్ణయం చేసుకోవాలి. తరువాత ఆ రెంటల్ వాల్యూ కూడా 4 రు.లను 2 రు లకు తగ్గించి, గవర్నమెంట్ డ్యూటీ కూడా 2 రు.లు తగ్గించి పాటదార్లకు 4, 5 రు.లకు అప్పగించినప్పుడు ఒక ప్రక్క ఎమ్.జి. కూడా ఎక్కువ చేయడానికి అవకాశం ఉంటుంది. కన్‌స్యూమ్ చేసేటటువంటి వాళ్ళు కూడ హెచ్చుగా వుంటారు. గవర్నమెంట్ లిక్కర్‌లో డెల్యూషను సగం చేసినప్పటికైనా ఐ.డి. కంటే ఎక్కువ ఇన్‌టాక్సిగేట్ ఉంటుంది. కాబట్టి గవర్నమెంట్ కొంతవరకు ఉద్యోగస్థుల తాలూకు కరప్షను లేకుండా చేయవచ్చు. మన డబ్బు కూడా నష్టం కాకుండా చూసుకోవచ్చు. గవర్నమెంట్ ప్రొహిబిషను యాక్టులో 2 ఇయర్సు ఇంప్రిజన్‌మెంట్ అని కొత్తగా పెట్టారు. ఇది పెట్టినా కూడా ఈ ఎన్‌ఫోర్సు మెంట్ స్టాఫ్ ఏమీ పని చేయడంలేదు. జిల్లా జడ్జీలు కూడా ఐ.డి. పెట్టుకొని ఈ విషయంలో లీనియంట్‌గా ఉంటున్నారు. తరువాత స్టాఫ్ విషయంలో — ఒక స్టేషనులో ముగ్గురినే పెడుతున్నారు. వీళ్ళు కూడా ఎన్‌ఫోర్సుమెంట్ చేయలేక పోతున్నారు. కాబట్టి స్టాఫ్ ఖర్చు ఎక్కువ అవుతున్నదని చెప్పి దానిని తక్కువ చేసి చట్టంలో శిక్షలు హెచ్చుగా విధిస్తే పోతుందని అనుకొనడం మొదలైన ఎనామలీస్ ఉన్నాయి. కాబట్టి ఇటువంటి విషయాలను గురించి సమగ్రంగా పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. తరువాత హనుమంతరావుగారు ప్రొహిబిషను స్టాఫ్‌తో చాలా అవకతవకలు వస్తున్నాయని చెప్పారు. స్కైంగ్సు పాటరన్ 1948 లో జరిగింది. 1961 నుంచి ఇంక్రిమెంట్సు లేవు. అక్కడ రిటైర్ అయినవాళ్ళు పెన్షన్‌కోసం వెళితే మీకు కన్‌ఫర్మేషన్సు లేవని ఎ.జి. రిమార్క్సు చేస్తున్నారు. కాబట్టి ఇటువంటి ఎనామలీసు అన్నీ సవరింపచేసి దీనికి ఒక రివల్యూషనరీ మెథడ్‌గా పెట్టడం మంచిదని నేను విశ్వసిస్తున్నాను.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :— అధ్యక్షా ఎక్సైజు మినిష్టరుగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటులో కొన్ని సూచనలు చేయదలచాను. ఇందులో ముఖ్యంగా పట్టేదార్లను తప్పించేదానికి అటువంటి రిజర్వేషను ఉంచేదానికి చట్టాలను సవరించాలని అంటున్నారు. పట్టేదార్లను ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం చేయడం ఎందుకు ? దానికి కారణం ఏమిటి ? మనం ఏ చెట్టునుంచి అయితే కల్లు గీసి ఇంత అమ్మి ఆ చెట్టు మీద ఇంత ప్రోగ్రాం పెట్టి సాధిస్తున్నామో అటువంటి యజమానికి మనం ఇస్తున్నటువంటి

ప్రతిఫలం ఏమిటి? తాడి చెట్టుకు 2-50 రూ. లు, ఈత చెట్టుకు 1-75 ఇస్తున్నారు. ఎందుకు అంత తక్కువ ఇవ్వడం? ప్రభుత్వం చెట్టుకు 10 రూ. లు, 12 రూ. లు తీసుకొంటుంది. మళ్లీ ప్రతి ఒక చెట్టుపైన వచ్చే ఉత్పత్తి 35, 40, 50 రూ. ల దాకా అమ్ముడు పోతుంది మళ్ళీ అదే వృత్తిపైన కార్మికుడు 150 రూ. లు సాధిస్తాడు. అంతమంచి చెట్టుకు ఇంత మినిమం 1-75, 2-50 రూ. లు ఇవ్వడం ఏమి భావ్యమని అడుగుతున్నాను. గవర్నమెంటు చెట్టును 10 రు. లకు కొనుగోలుదారునికి అమ్మినప్పుడు ఆ చెట్టు ఎవరిది? ఆ చెట్టు రైతుది కాదా. అది రైతుకు అందడం లేదు. ఆ పైసలు ఇస్తున్నప్పుడు 30 పైసలు మేనేజిమెంటు చార్జి అని తీసుకుంటారు. మేనేజిమెంటు దేనికొరకు? వాళ్లకు ఇచ్చే భిక్షం లోపల ఇంకా 10 పైసలు కొసరాలని ఈ ప్రభుత్వం అనుకొంటున్నదా? అటువంటి పట్టేదార్లను పీడించి ఆ చెట్లను ఎట్లా రక్షించాలని అనుకొంటున్నదా? చట్టాలతో వాటిని సవరించలేము. పట్టేదారుకు సరైన ప్రతిఫలం చేకూర్చినప్పుడే ఈ చెట్లకు సరైన రక్షణ ఇవ్వగలమని మనవిచేస్తున్నాను. ఈ కల్లు దుకాణాలు ఏవైతే గ్రూపులుగాచేసి ఆక్షను పెడుతున్నాం అవి తీసివేసి ఇండిపెండెంటుగా విలేజస్‌కే వేరు వేరు దుకాణాలుగా అమ్మితే మనకు ఎక్కువ లాభం వస్తుందని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ఈ పెద్ద పెద్ద గ్రూపుల విధానము తీసివేయాలి. అది పెద్ద పెద్ద పెట్టుబడిదార్లకు తగు సాధ్యముగాని అందులో పాడేదానికి, చిన్న చిన్నవాళ్లకు సాధ్యము కాదు. ఈ గీత పారిశ్రామికులు ఏవైతే కోరుతున్నారో వెంటనే వారికి సొసైటీ చేసుకోడానికి అవకాశము కల్పించాలని తరువాత ఈ గీత పారిశ్రామికునికి అతని లైపుకు ఏలాటి గ్యారెంటి లేకుండా ఉన్నది. కనుక అతనికి ఏదైన ఇన్సూరెన్సు ఏర్పాటుచేసి వారికి రక్షణ కల్పించాలి. ఈనాడు నాటు సారా ఎక్కువగా అమ్ముడుపోతున్నది. ఎందువల్లనంటే అది తక్కువ ధరకు దొరుకుతున్నది. ప్రభుత్వము సరఫరాచేసేదైతే ఎక్కువ ధరకు దొరుకుతున్నది. కనుక ప్రభుత్వము దానిధర తగ్గించి ఇచ్చినట్లయితే నాటు సారా అమ్మటానికి కావలసిన డిమాండు ఉండదు. ఈ పేద ప్రజలు నాటుసారాకి అలవాటై, మేలుసారా కొనుకోలేక రోగగ్రస్తులై మరణానికికూడ సిద్ధమైతున్నారు. కనుక ప్రభుత్వమువారు సరఫరా చేసేటటువంటి సారాయొక్క ధరను తగ్గించి లేక ఉత్పత్తిని పెంచి అయినా ఏదైనా చేసి ఈ నాటు సారాకు అవకాశములేకుండా చేయాలి.

శ్రీ కె. నరసయ్య (పాలకొండ) :—అధ్యక్షా, అబ్కారీ శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. అబ్కారీ శాఖామాత్యులు యువకులు, లా గ్రాడ్యుయేట్, సమర్థవంతంగా ఈశాఖను నిర్వహించ గలరు. దేశక్షేమాన్ని, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని తగిన మార్పులు తీసుకు రాగలరని ఆశిస్తున్నాను. మనదేశ స్వాతంత్ర్యముతో పాటు ఇది కూడ తీసివేయాలని పూజ్య బాపూజి నాయకత్వమున బ్రహ్మాండమైన కార్యక్రమము జరిగినప్పుడు ఆ కార్యక్రమములో దీనికి అనేకవిధాలుగా పికెటింగ్స్ చేసినాము. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ప్రొహిబిషన్ పెట్టాముగాని అది సక్రమంగా నిర్వహించలేకపోయినాము. దాంట్లో ఏవో కొన్ని లోపాలు ఉన్నాయని అంతేగాకుండా దానికి ప్రజలు ముందుకు రాలేదని, విద్యాధికులు లేరని, మరియు ఈ ప్రొహిబిషన్‌వలన ఇల్లిసిట్ చాలా

తయారై అది ప్రజలను అనేక ప్రమాదాలకు, అనారోగ్యానికి గురి చేస్తున్నదని ఈ కారణాలవల్ల మరల దానిని పునరాలోచించి ప్రొహిబిషన్ తీసివేయడం జరిగింది. కాని ఈ అబ్కారీ విధానములో కొన్ని లోపాలు కూడ ఉన్నాయి. ఇవి ప్రతి సంవత్సరము మనము ఇది పాటకు పెట్టే సందర్భంలో అందులో పాటలో పాల్గొన్నవారికి సాల్వెన్సీ లేకపోవడం మూలానా ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నది. పెద్ద పెద్ద వాళ్లు, కొంతమంది పెట్టుబడిదారులు. కొంతమంది అనామధేయులచేత ఇది పాడించడం జరుగుతున్నది. దానికి కిస్తు మూడు మాసాలకే ఉంటుంది, మిగతా 9 మాసాల కిస్తు ఎగవేయడం జరుగుతుంది. మన ప్రభుత్వము ద్వారా తాకీదులు ఇచ్చినప్పుడు వాళ్లు వెంటనే హైకోర్టుకు వెళ్ళి స్టే తీసుకురావడం, ఒక్కొక్కసారి కోర్టు డిక్రి వచ్చినప్పుడు అతనికి ఆస్తిపాస్తులులేవనే వృక్ప్రభముతో ప్రభుత్వము నష్టపడుతున్నది. కాబట్టి ఈ పాటలో పాల్గొనేటటువంటివారికి సాల్వెన్సీఉండడం తప్పనిసరిగా అవసరము. అంతేకాకుండా, ఈకిస్తు మూడు మాసాలకని కాకుండా ప్రతి మాసానికి ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఆదాయమురాగలదు, లేనప్పుడు ఈ విధంగా నష్టపడడ జరుగుతుంది. ఈ సారే అమ్మే విషయంలో కూడ మనరాష్ట్రములో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు మన ప్రక్క రాష్ట్రములో తక్కువ ధరకు అమ్ముతున్నారు. అందువలన మన రాష్ట్రములో ఈ కూలి ప్రజానీకము పేదవారు ప్రభుత్వము అమ్మేదానిని కొనలేకపోతున్నారు. అందుకనే మన ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము రాకుండా ఉన్నది. తక్కువ ధరకు అమ్మే మద్రాసు రాష్ట్రములో చాలా కోట్లు లాభము ఉన్నది దీనివలన. అందుచేతే ప్రభుత్వము ఈ విషయాన్ని ఆలోచించి తక్కువ ధరకు అమ్మించినప్పుడు ప్రతి ఒక్కరు ఇదే కొంటారు, ఇంకొకదానిని ఆశించరు. ఇంకొక విషయం ఏమిటంటే దీనిని చెక్ చేయడానికిగాను ప్రతి తాలూకాలో కూడ దీనికి స్టాఫ్ లేదు, వెహికల్సు లేవు. కనుక ప్రతి తాలూకాకు ఒక వెహికల్, కొంత స్టాఫ్ ఇన్‌క్రీజ్ చేయవలసిన అవసరం ఉన్నది. అంతేకాకుండా దీంట్లో ఉన్నటువంటి లోటు పోటులను గమనించి, జాగ్రతచేసి, దీనిని ఏ విధంగా చేస్తే సక్రమంగా ఉంటుందో దానినంతా పరిశీలించడానికి పూర్వము ప్రభుత్వము ఒక కమిటీని వేసింది, పార్థసారధి డిప్యూటీ కమీషనర్ కమిటీ. ఆ రిపోర్టు ప్రకారంగా ప్రభుత్వము వారి సూచనలను తప్పని సరిగా అమలు జరపవలసిందిగా కోరుతున్నాను.

డా. వి. చక్రధరరావు (నిజాంబాద్) :— అధ్యక్షా, ఈ అబ్కారీ మన ప్రభుత్వానికి చాలా ఆదాయము కలుగజేసేటటువంటిది. తెలంగాణాకు, ఆంధ్రకు 38కోట్లు రావలసింది. అటువంటి ప్రణాళిక ఒకటి తయారుచేసినప్పుడు, ఈ బడ్జెటు ఎంత అశ్రద్ధతో చేశారో అర్థమవుతుంది. తెలంగాణాలో మూడు ప్రభుత్వ డిస్టిలరీసు ఉంటే రెండే చూపించినారు. బోధన్, కామారెడ్డి, హైదరాబాదు, ఈ మూడు ఫ్యాక్టరీలు ఉన్నాయి, అందులో బోధన్ మరిచిపోయారు. అది విచారకరము. ఈ నాడు ఇందులో అడల్టరేషన్ ఏ విధంగా నడుస్తున్నదో మనము దీర్ఘంగా ఆలోచించవలసిన విషయము. ఈ అడల్టరేషన్‌ను ఆపలేకుండా పోతున్నాము. ఈ అడల్టరేషన్‌ను అరికట్టాలంటే, దీనిని నేషనలైజ్ చేయాలి. అప్పుడే దీనిని అరికట్టగలుగుతాము. లేకపోతే దీంట్లో కాంపిటీషన్ ఎప్పుడూ ఉంటుంది. ఈ రోజు ఎంతమంది కంట్రా

క్టర్సును ప్రభుత్వం శిక్షించింది, ఎంతమంది అడల్టరేటర్సు ప్రభుత్వము పట్టుకొన్నది? ఇదికూడ ఆలోచించవలసిన విషయము. ఇది మన ప్రభుత్వము ఆపలేదు. మరి మనము ఏమో 5 సంవత్సరాలు కూర్చొంటాము. దీనిలో ఎంతమంది పడతారో చూడాలి. కనుక దీనిని దీర్ఘంగా పరిశీలించి దీనిని నేషనలైజ్ చేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. మరి ఈ అడల్టరేషన్‌వలన ఎంతోమంది అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు, ప్రాణాలు కూడ కోల్పోతున్నారు. పోలీసు రిపోర్ట్సు బట్టి చూస్తే నిజామాబాదులో కనీసం మాసానికి 10 హత్యలైనా జరిగి ఉంటాయి. మర్డర్సులో కూడ ఈ కారణము వచ్చింది; త్రాగి చనిపోయాడని కల్పించడం కూడ జరుగుతున్నది. కనుక ప్రభుత్వము ఈ విషయంలో సరియైన నిర్ణయము తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను. తరువాత ఈ గీత కార్మికులకు లాభము వచ్చేటట్లు కూడ చూడాలి. ఈ కోఆపరేటివ్ సొసైటీలలో ఎంతమంది పారిశ్రామికులు లాభము పొందుతున్నారో నాకు తెలుసు. సర్‌పంచ్‌లు, పెద్దవాళ్ళు కూడ ఉండి పైరవీలు చేసి దానిలో వారు లాభము పొందుతున్నారు. టాడీ టాపర్సు లాభము పొందడంలేదు. దీనిని పర్యవేక్షణ చేయడానికి, ఇది సరియైన విధానములో నడుస్తున్నాయా లేదా అని పరిశీలించడానికి ఎం. ఎల్. ఏ. సుతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయం, ఇక్కడనే హైదరాబాదు ధూలిపేటలో ఇలిసిట్ లిక్కర్ ఉంది. అక్కడ మాసానికి రెండు సార్లయినా ఇక్కడ ఫ్లయింగ్ స్క్వాడు అక్కడ పరిశోధన చేస్తారు. అక్కడ ఎప్పుడు కూడ దానిని అటాక్ చేసినప్పుడు ఎప్పుడు కూడ తప్పనిసరిగా ఇలిసిట్ లిక్కర్ దొరుకుతుంది. ఒకవేళ ప్రభుత్వం గట్టి చర్యలు సరైన చర్యలు తీసుకోన్నట్లయితే అటువంటి ఇలిసిట్ లిక్కర్ ఎందుకు ఉంటుంది? తప్పకుండా ప్రభుత్వంలో పనిచేసేవారికి ప్రభుత్వ స్టాఫ్‌కు ఇందులో షేర్ ఉంది. వారు పోయేముందు వారికి చెప్పి అక్కడ ఏదైతే స్టాక్ ఉంటుందో అందులో 80 పర్సెంట్ తీసివేయండి, 20 పర్సెంట్ ఉంచండి అని చెప్పి, ప్రభుత్వానికి చూపించడానికి ఆ 20 పర్సెంట్ స్టాక్ పట్టుకొన్నామని చూపించటం జరుగుతున్నది. ఇది చాలా అంచగొండి విధానంగా ఉంది. జిల్లావైజ్, తాలూకావైజ్‌గా ప్రభుత్వం సారా డిపోలు ఆక్షన్ చేస్తున్నారు. వారు యీ రోజు బాట్లింగ్ చేసి, పావు బాటిల్స్, అరబాటిల్స్, శేరు బాటిల్స్ అని పట్టి సేల్సు చేస్తున్నారు, వారు రిటెయిలర్స్‌కు ఇస్తున్నారు. వారికి ఆ అధికారం వున్నదా? అందులో క్వాంటిటీ తక్కువ, అడల్‌టరేషన్ ఎక్కువ. దానిమీద ప్రభుత్వానికి ఎన్నో కంప్లెయింట్స్ వచ్చాయి. ప్రభుత్వం యీ అబ్కారీ ఇన్‌స్పెక్టర్స్, వారి సూపరింటెండెంట్స్ ఎంతమందిమీద చర్యలు తీసుకొన్నారు? ఇంతవరకు ఎంతమందిని మీరు ప్రాసిక్యూషన్ చేశారు అన్నది ఆలోచించాలని మనవిచేస్తున్నాను. నాకు యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో ఏవైతే ఫాక్ట్సు అండ్ ఫిగర్స్ రావలసి ఉండెనో, ఆ ఫాక్ట్సు అండ్ ఫిగర్స్ మాత్రం రాలేదని చెబుతున్నాను. తెలంగాణాలో డ్రాట్‌వల్ల 7.75 కలెక్టు అయినదని వారు చెప్పారు ఈ ఎరియర్స్ విషయంలో వారు ఏమీ చెప్పలేదు. ఎరియర్స్ ఎంత రావాలో

అందుకు తాము తీసుకొన్న చర్యలు ఏమిటో చెప్పలేదు. తెలంగాణా టాక్సీ బడ్జెట్ 20 కోట్ల రు.లు. అది యీనాడు దిగజారటానికి కారణం ఏమిటి? అన్నది నాకు తెలియటంలేదు. ఆక్షన్‌లో పెద్ద పెద్ద కంట్రాక్టర్స్‌కు ఇస్తారు. ఈ పెద్ద పెద్ద కంట్రాక్టర్స్ లక్షాధికారులు అవుతున్నారు. పేదవాడికి లాభం దొరకటం లేదు. ఈనాడు టేపర్ పరిస్థితి ఎట్లా వున్నదంటే—వాడి భార్య పగలు విధవరాలు, రాత్రి ముత్తయిదువ అవుతుంది. అంటే—ఆ టేపర్ చెట్టు ఎక్కి దిగివచ్చేదాకా—బ్రతికివస్తాడా. లేదా అనే అనుమానం ఉంటుంది. వాడు అంత కష్టపడి శ్రమ పడతాడు. అటువంటివాడికి లాభంలేదు. లక్షాధికారులే లాభపడుతున్నారు. పేద వారికి సరైన సహాయం దొరకటంలేదు. ఎక్కువ ఇండస్ట్రీస్ ఉన్నవి. వాటిని కోపరేటివ్ బేసిస్‌పైన ఎందుకు నడపడంలేదు. కోపరేటివ్ బేసిస్‌మీద నడిపితే ప్రతివాడికి మంచిగా ఉపయోగం కలగడానికి అవకాశం ఉంది. చెట్లు కొంతమంది లాండ్స్‌లో ఉంటాయి వారు ఆ చెట్లు ఇవ్వరు. అటువంటి కష్టాలు టేపర్‌కు ఉన్నవి. కాబట్టి ప్రభుత్వం వీటన్నింటిని నేషనలైజ్ చేస్తే బాగుంటుంది. మన దగ్గర ఎన్నో చెట్లు ఉన్నవి. వాటిని ఏ విధంగా పెంచాలి, ఎట్లా ఆదాయం పెరగాలి అన్నది ప్రభుత్వం ఆలోచించాలి. ఈ డిపార్టుమెంట్‌లో ఎక్కువ ఆదాయం వస్తుంది. ఏదో కొంత ఆదాయం వస్తుంది, పోతుంది అన్న ధోరణిలో ప్రభుత్వం ఉన్నట్లయితే ఆ వచ్చే ఆదాయమంతా ఎవరి పాకెట్స్‌లోకో పోతున్నది. డిపార్టుమెంట్‌లో కొంత మంది ఆఫీసర్స్ ఆనెస్టుగా ఉండవచ్చును. కాని మెజారిటీ ఆఫ్ ది ఆఫీసర్స్ కరప్ట్ ఆఫీసర్స్, క్రిందినుంచి పైవరకు ఇది కరప్టు డిపార్టుమెంట్ అని అందరికి తెలుసు. కొంతమంది మంచి ఆఫీసర్స్ ఉంటే ఉండవచ్చును. కాని చెట్టుక్రింద కూర్చొని పాలుత్రాగినా, పాలుత్రాగినారని అనుకోరు. కల్లు త్రాగినారని అనుకొంటారు. కాబట్టి ఆ డిపార్టుమెంట్‌లో ఎంతమంది మంచి ఆఫీసర్స్ వచ్చినా—ఆ డిపార్టుమెంట్ కరప్టు డిపార్టుమెంట్ అని పేరు ఉన్నది. ఆ కరప్షన్ తీసివేయాలి. ఈ డిపార్టుమెంట్‌కు పోలీస్ ఆఫీసర్స్‌కూడ ఉంటారు. వీరికి ఒక్కొక్క ఏరియాలో కొన్ని ఇండ్లు ఉంటాయి. గుడంబా దుకాణాలు ఉంటాయి. బట్టీలు ఉంటాయి. అక్కడ ఆడవారు, చిన్నవాళ్లకూడ త్రాగడం అనే అలవాటు ఉంటుంది. దానివల్ల సంసారాలు పాడయిపోతున్నాయి. ఎందుకు ప్రభుత్వం వీటిని పట్టుకోవటం లేదు? ధూల్‌పేటలో ఇటువంటివి జరుగుతున్నట్లు ప్రభుత్వానికి తెలియదా? ప్రతి రోజు ట్యూబ్‌లలో, గడ్డిలో పెట్టుకొని తీసుకొనిపోతున్నారు ప్రతి ఇంటికి సప్లయి అవుతున్నది. దీనిని చక్కబెట్టకుండా, ఎక్కడో ఆఫీసర్స్ ఏదో పట్టుకొన్నారని గొప్పగా చెప్పుకొంటున్నారు. ఆ డిపార్టుమెంట్ కరప్టు డిపార్టుమెంటూ అని మళ్ళీ చెబుతున్నాను. ఈ కల్లులో అన్ని రకాలు కలుపుతున్నారు, అని ప్రతి మెంబర్ చెబుతున్నారు. దానిని త్రాగి చాలామంది చనిపోతున్నారు. ప్రభుత్వం ఎంతమందిని పట్టుకొన్నారు, ఎంతమందిపైన యాక్షన్ తీసుకొన్నారు? దాని విషయంలో ఏమి చర్యలు తీసుకొన్నారు? ఆ సంగతి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రంగదాస్ (కొల్లాపూర్) :— అధ్యక్షా, మన మంత్రిగారు ప్రవేశపెట్టిన భూ అనర్గాల శాఖ డిమాండ్ విషయంలో కొన్ని విషయాలు మనవిచేయవలసి ఉంది.

ఇది అబ్కారీశాఖ డిమాండ్ అనేదానికంటె అనర్థాలశాఖ డిమాండ్ అనటం సబబు అని నా ఉద్దేశ్యము. ఆనాటి మహేంద్రుడు అమృతానికి అధిపతి అయితే, యీనాటి మహేంద్రుడు హాలాహలాన్ని మించినటువంటి మత్తుపదార్థాలకు అధిపతి. ఇది అబ్కారీకాదు; డిమాండ్ కాదు అబ్కారీ అంటే వెనుకటి రోజుల్లో మా చిన్నతనంలో మేము వింటున్నాము. ఏదో కల్లు, ఈత చెట్లు తాటిచెట్లు గీయటం కల్లు తీసుకువచ్చి త్రాగటం అన్న సాంప్రదాయం ఉంది. దాదాపు 30 సం.ల నుంచి నిర్దాక్షిణ్యంగా నరికివేయబడిన ఈత తాటిచెట్లు ఏవైతే ఉన్నవో—అనాటి చెట్లలో ఇపుడు 10 పర్సంట్ కూడ లేవు అన్నది ప్రభుత్వానికి తెలుసు; మనకు తెలుసు. అయినా, మనకు డబ్బు కావాలి. ఆ డబ్బుకొరకు కంట్రాక్టర్స్ ఎంత హెచ్చు రెంటర్స్ అయినాసరే పెంచి తీసుకొని—బావులలో నీరు తెచ్చి టబ్‌లలో పోసి చేస్తే తొందరగా అవుతుందని, ఆయిల్ ఇంజన్స్‌ద్వారా నీరు పెట్టి లారీలలోనికి నీరుకొట్టి ఏదో కాంపౌండ్‌లో తీసుకువచ్చి—అవన్నీ హౌజ్‌లలో పోసి మత్తుపదార్థాలు కలిపి అది కల్లుగా చేసి విక్రయిస్తున్నారన్న సంగతి మంత్రిగారికి తెలుసు; కమీషనర్ దగ్గరనుంచి క్రింది ఉద్యోగస్థులవరకు తెలుసు. ఈ అనర్థాలకు అంతా దారితీస్తున్నది ఈ కల్లు. మహేంద్రనాథ్‌గారు—పాపం-ఎట్లా ఈ శాఖలోపడ్డారో కాని — మొదట వీరు కల్లు నిరోధం కావాలి అనేవారు. అది అయినతర్వాత కొంచెంతగ్గి, కనీసం కల్తీకల్లు అయినా నిరోధం చేయటానికి చాలా కృషిచేశారు. అపుడు ఆ కల్లు నిరోధం లేదు; యీ కల్లు నిరోధం లేదుకదా—దినదినానికి యీ కల్తీలో ఒక డిగ్రీ పెరుగుతున్నది. వారు మంత్రి అయిన తర్వాత వారి పరిసరాలలోనే బ్రహ్మాండమైన కాంపౌండ్స్ ఏర్పడ్డాయి. ఆ కాంపౌండ్స్ కేవలం కల్తీ కల్లు తయారు చేయడానికే. మహబూబ్‌నగర్ దగ్గర రెండు లారీలు ఊరి వెలిపలి బావి దగ్గరకు వెళ్లి పంప్ చేసి తీసిన నీటిని తిత్తులలో పోసి ఆ కాంపౌండ్‌లోకి తీసుకువచ్చి పోసి మత్తుమందు కలిపి కల్లుగా తయారు చేసి విక్రయిస్తున్నది. నాగర్ కర్నూలులో అదేవ్యవహారం. ఎక్కడెక్కడైతే పెద్ద కంట్రాక్టర్స్ ఉంటారో వారంతా లారీస్‌తో నీళ్ళు తీసుకుపెడుతున్నారు. వేసవి కాలంలో ఒక బావి సరిపోదు.

శ్రీమతి సుమిత్రాదేవి (మేడ్చల్) :—ఆ కాంపౌండ్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో పేరు చెపితే బాగా ఉంటుంది. మంత్రిగారు చర్య తీసుకోడానికి వీలు ఉంటుంది.

శ్రీ కె. రంగదాస్ :—మహబూబ్‌నగర్‌లో నేను చూసినది ఒకటి నాగర కర్నూలు ఒకటి. హైదరాబాద్ నుంచి కర్నూలుకు పోయేదారిలో బిజినపల్లి దగ్గర బ్రహ్మాండమైన క్రొత్త కాంపౌండ్ నిర్మాణం అయింది. అది మంత్రిగారు ప్రతిరోజు పెడతూ చూస్తూనే యున్నారు. మిగతా చోట్ల వాళ్ళకు స్వంతం కాంపౌండ్స్ ఉన్నాయి. ఆ స్వంత కాంపౌండ్స్‌లో చేస్తూ ఉంటారు. లారీస్ ద్వారా నీళ్ళు తెస్తూ ఉన్నాయి. నేను చూసినది ఆ రెండు కాంపౌండ్స్. ఇవి మాబోటివారికి కనబడతాయేగాని మంత్రిగారికి, వారి అధికారులకు కనబడటం లేదా? రోడ్లపైన యింత విచ్చలవిడిగా జరుగుతున్న వ్యవహారాలను అరికట్టకపోతే మనం ఏదో చేస్తున్నాము. మా శాఖలో అవినీతి లేదు, మంచిగా ఉన్నాము అని చెప్పుకుంటే అది యదార్థానికి

విరుద్ధమైన విషయమేమోనని తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. హైదరాబాద్ వ్యవహారం మనం చూస్తున్నాము. ధూల్‌పేట వ్యవహారం యివ్వాళ నిన్న వచ్చినది కాదు. ధూల్‌పేట పుట్టినప్పటి నుంచి ఆ వ్యవహారం నడుస్తూ యున్నది. ప్రభుత్వం ద్వారా ఎంత అయితే సారా తీసి సరఫరా చేస్తున్నారో ప్రజలకు, దానికి పదింతలు ఉత్పత్తి చేయగల శక్తి వారిలో యున్నది. అదీ మీ కోపరేషన్ ద్వారా జరుగుతున్నది. మీ శాఖ కోఆపరేషన్ లేకపోతే వాళ్ళు అది కాదుగదా? దానిలో 50 పర్సంట్ కూడ తయారు చేయడానికి వీలు లేదు. ఇక్కడ ఉన్న పోలీసు, ఎక్సైజ్ డిపార్టుమెంట్ యొక్క సహాయంతో ఆ విధంగా చేస్తున్నారు తప్ప వారి సహకారం లేనిది మాత్రం చేయటం లేదు. పోలీసు స్టేషన్స్‌కు 10 వేల నుంచి 35 వేల దాకా నెలసరి మామూళ్ళు. వీరు ఎప్పుడు తిరిగినా హైదరాబాద్, సికింద్రాబాద్ సిటిలలో ట్రాన్స్‌ఫర్స్ కావలసిందేతప్ప, ఈ సబ్‌యినస్పెక్టర్స్, సర్కిల్ యినస్పెక్టర్స్. ఈ లిమిట్స్‌దాటి పోవడానికి వీలు లేదు. ఎ క్లాస్, సి. క్లాస్ అని ఆ పోలిసు స్టేషన్స్‌కు లంచాలు యిస్తూనే పోవాలి. వీరు అప్పుడప్పుడు పేపర్‌లో వేస్తూ ఉంటారు, బ్రహ్మాండంగా ధూల్‌పేటలో పట్టుకొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ వాళ్లుఅని ఇదంతా వీరు చేసే వ్యవహారమే. నెలకు రెండు నెలలకు రెయిడ్ చేస్తాము అంటారు ఫలానా జాగాలో తీసి పెట్టండి అంటారు వాడు సక్రమంగా తీసి పెడతారు. మనుష్యులు చిక్కరు. కాకపోతే ఒకరినో యిద్దరినో లేబరర్స్‌ను పెడతారు. పట్టుకుంటారు. అరెస్టు చేస్తారు, బెయిల్ మీద వదలి పెడతారు. జరుగుతున్న తతంగం యిది. దీనిని కాదంటారా? దీనిని అరికట్టడానికి శక్తిలేదా? ఇదేవిధంగా జరగాలి అనుకుంటే వారి దగ్గరనే ఖరీదు చేయండి. ఏ విశాఖపట్టణమో, గుంటూరుకో కారులలో ట్యూబ్‌లలో వేసుకొని అమ్ముకోడానికి తీసుకువెడతారు. వారికి గిట్టుబాటు ధర అవుతున్నది. కార్లు ఎక్కడైనా జప్తు చేసినప్పటికి ఆ జప్తు చేసిన కార్లను వదలుకొని వచ్చేస్తాడు. ఎంత లాభం ఉంటే, ఎన్ని లక్షల రూపాయలు గిట్టుబాటు అవుతూ ఉంటే వాళ్ళు ఖరీదుగల కార్లనుకూడ వదలిపెటుకొని వచ్చే పరిస్థితి ఉన్నదో తమరే ఆలోచించాలి. దీనిని అరికడతారా? మీ చేతిలో బలం ఉన్నది. మీకు పవర్ ఉన్నది. అరికట్టదలచుకోలేదా? మీ అందరికి దీనిలో భాగస్వామ్యత యున్నది. ప్రభుత్వ పక్షాన కఠినమైన చర్య తీసుకొని వాటిని అరికట్టే ప్రయత్నం చేయాలి. ఈ గుడుంబా త్రాగుతూ చాలవరకు ప్రజలు చస్తున్నారని అనుకుంటే ప్రభుత్వం సరఫరా చేసే ఈ సారా త్రాగికూడ చావడం ప్రారంభం అయింది. ఎక్కడ మిస్టేక్ జరుగుతున్నది, ఏమి జరుగుతున్నదనేది తెలుసుకోవాలి. ఏదైతే సారా తహసీల్‌కు సప్లయి చేస్తున్నారో, అక్కడ డిప్యూటి తాసిల్దారు దానికి అధిపతిగా ఉంటాడు. ఆ డిప్యూటి తాసిల్దారు బాధ యింత అంతా అని చెప్పుకోడానికి వీలులేదు. అక్కడ గెజిటెడ్ ఆఫీసర్‌లకు కొన్ని సీసాలు మామూళ్లు యివ్వాలి. మామూళ్లు యిచ్చిన తరువాత తరుగు క్రింద కొంత యిస్తారట. అవికూడ పుచ్చుకోకపోతే జేబు నుంచి అయినా పెట్టాలి, లేదా కాంట్రాక్టర్స్ యిచ్చే దానిలోనూ వాళ్ళకు ఏదో ముట్ట చెప్పాము, మీ దానిలో తక్కువ చేసుకోండి అని డబ్బు యిచ్చిన వాడిదగ్గర నుంచి భిక్షమెత్తి అయినా దానిని భర్తీ చేయాలి. ఈ పరిస్థితి ప్రభుత్వం సప్లయి చేస్తున్నటువంటి డిపోలద్వారా

జరుగుతున్న వ్యవహారం. ఎక్కువకు ఎక్కువ ఖర్చు అయినప్పుడు నీళ్లు కలపాలి. ఈ వ్యవహారం మనం బాగా చేస్తాము అనుకుంటే మనం ప్రైవేట్ కంట్రాక్టర్స్ కంటె అధ్వాన్నంగా చేస్తూ, మనం ఏదో బాగా చేస్తున్నాము అనుకోవడం పొరపాటు. దీనిని సవరించేదానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం ఆంధ్రలో 8 ప్రైవేట్ సారాబట్టీల వారితో కంట్రాక్టు చేసుకొన్నది. డిమాండ్‌లో చెప్పినట్లు రెండుగాక మూడు ఉన్నట్లు చక్రధరరావుగారు చెప్పారు. ఖోడన్‌లోకూడ ఉన్నది. 11 డిస్టిలరీస్‌లో తయారైన సారా చాలక అంతకు పదింతలు బ్లాక్‌గా తయారుచేస్తున్నటువంటి సారాకూడ త్రాగడం జరుగుతున్నది. దీనివల్ల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. క్లోరోఫారం వగైరా కలిసిన కల్లు త్రాగి అనేకమంది చస్తున్నారు ప్రత్యేకించి ఎక్కడైనా జాతరలు జరిగినచోట యింకా కాస్త సప్లయి చేయలేకపోరారు. కాబట్టి యింకా బాగా మత్తు రావడానికి కలపడం, పాపం అమాయకులు వెళ్ళి త్రాగడం, చావడం యిటువంటి సంఘటనలు ఉన్నాయి. నేను తమాషాగా చెప్పడం కాదు. కొల్లాపూర్‌కు 5 మైళ్ళ దూరంలో ఉన్న సింగపట్నం జాతరలో ఈ కల్లు త్రాగి అ మత్తుకు తట్టుకోలేక చచ్చిన ఉదంతాలు ఉన్నాయి. పోలీసు కేసుకూడ రిజిష్టర్ అయింది. ఇవన్ని మంత్రిగారికి తెలుసు. అధికారులకు తెలుసు. ఎప్పుడు అరికడతారు, ఏ విధంగా అరికడతారు, అరికట్టడానికి ఏమైనా ఆలోచించారా ? ప్లాన్స్ వేస్తారు. జనాభా తక్కువ అయిన కొద్ది యింకా ప్లాన్స్ వేసి ఈ రకంగా తక్కువ చేయాలి అనుకొన్నారా అని నేను అనుమానపడవలసి వస్తున్నది. ఈ అవినీతి ప్రబలడానికి సబ్ ఇనస్పెక్టర్స్ మొదలుకొని కమిషనర్ వరకు అన్నీ మామూళ్లు. ఏ దుకాణాన్ని చెక్ చేయరు. ఏ దుకాణాల దగ్గరకు వెళ్ళి ఏమి జరుగుతున్నదో చూడరు ఎవరైనా యిట్లా జరుగుతున్నదని షికాయత్ చేస్తే లోకంలో సహజంగా జరుగుతూ ఉంటుంది అంటారు. ఈ రకంగా ఒకరికొకరు తోడు దొంగలుగా తయారై ఈ శాఖను కేవలం ప్రజల ప్రాణాలు తీసేవిధంగా తయారుచేసి 9 కోట్లు, 10 కోట్లు ప్రభుత్వానికి వచ్చినదని సంతోషపడి ఆ శాఖ క్రింద ఈ రోజు రు. 3,30,00,000 పైచిల్లర ఖర్చు పెడుతూ రెండింతలు మాకు వచ్చినదని సంతోషపడినట్లయితే అది ఎంత ఘోరమో ఆలోచించండి. సాధ్యమైనంతవరకు దీనిని అరికట్టేదానికి ఏదైనా మార్గం అన్వేషించాలి. ఆ మార్గాలు మీకు తెలుసు. కాని అమలులో పెట్టేదానికి జంకుతారు. మీతో అధికారులు కోఆపరేట్ చేయరని భయమా ? కోఆపరేట్ చేయని అధికారులు వెడితే ఆ శాఖయొక్క విలువలు తెలిసినవారు యింకెవరు రారని భయమా ? ఆ విషయాలు జాగ్రత్తగా ఆలోచించాలి. ఈ శాఖమీద యింతకుముందు కొన్ని. ప్రశ్నల సందర్భంలో మంత్రిగారు శెలవిచ్చారు. 5 1/2 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ఈ 5 1/2 కోట్ల రూపాయలు బకాయి వసూలు చేసేదానికి త్వరలోనే సముచితమైన చర్య తీసుకుంటాము అన్నారు. మంత్రిగారు సభకు ఏదైతే హామి యిచ్చారో, ఆ హామి ప్రకారం వచ్చే సెషన్‌లో ఎంత మేరకు కలెక్టు చేయగలిగారో చూపించవలసిన బాధ్యత కూడ వారి మీద ఉంటుంది. సామాన్య రైతును పీడించి 100 నుంచి 400, 500 వరకు అప్పు ఉన్నవాడిని నానా అగచాట్లు పెట్టి పీల్చి పిప్పిచేసి వసూలు చేస్తున్నారు. ఇక్కడ లక్షలు బకాయిపడిన కంట్రాక్టర్స్ ఈ రాష్ట్రంలోనే కాకుండా యితర రాష్ట్రాలకుకూడ

వెళ్ళి ఆ మామ్లూల మీద ఆ డబ్బు పెట్టించి మీ కింప్లో దుక్కుకొట్టి అక్కడ వ్యాపారం చేస్తున్నారు. అలాంటివారి విషయంలో ఎందుకు చర్యతీసుకోరు. ఈ విషయం మీ దృష్టికి రాదా ? రెండు మూడు రాష్ట్రాలలో, యీ రోజున, ఈ ఆబ్కారీ శాఖపై పెత్తనంచేస్తున్న పెద్దలు యీ ఆబ్కారీ ఆక్షన్ ఎక్కడయినా పెడితే, తమకు అనుకూలమైన సమయం గనుక కాకపోయినట్లయితే, అక్కడకు వెళ్ళి, ఆ ఆక్షన్స్ ఆపుదల చేయించే శక్తి గలిగిన కాంట్రాక్టర్సు యీ రోజున వున్నారు. వారు పెద్ద పెద్ద బకాయిలు చెల్లించవలసి వున్నప్పటికి, వారి నుండి యీ ప్రభుత్వం బకాయీలు వసూలు చేయవలసిన అవసరం లేదా ? లక్షలకు లక్షలు వారు బకాయీలు చెల్లించవలసి వుంది. వారిపై మాత్రం ఎందుకని చర్య తీసుకోరు. లక్షలకు లక్షలు వారు పెట్టుబడి పెట్టి, యీ విధంగా చేసే వారిపై కనీసం డబ్బు వసూలు చేయడం కొరకు ఎందుకు ప్రయత్నం చేయరు ? ఆ విధంగా చేయకుండా, సామాన్యమైన ప్రజలపై వత్తిడి తీసుకురావడానికి మాత్రం ప్రభుత్వానికి శక్తి సామర్థ్యం వున్నవని చూపిస్తున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం. ఈ విధంగా వసూలు కావలసినవి, పెద్ద వారి నుండి వసూలు చేయవలసినది చాలా పెద్ద మొత్తాలలో వున్నది కాబట్టి ఏ మాత్రం కూడ యిందులో అశ్రద్ధ చేయవద్దని నేను మనవిజేస్తున్నాను.

ఇంక, టాపర్స్ కో-ఆపరేటివ్ సొసైటీస్ యిదివరకు చాలా పరిమితంగా వున్నాయి. కనీసం ఆ సొసైటీ విడదీసి, ఒక్కొక్క గ్రామానికి సొసైటీ ఏర్పాటు చేసి, ఎక్స్‌పెరిమెంటల్‌గా చేసే ప్రయత్నం చేయాలి. ఇదివరకు చేసినవి చాలా తక్కువగా ఉన్నాయి. జిల్లాలలో వాటిపై కూడ ఖచ్చితమైన నిగరాణి పెట్టి, ఆ టాపర్స్‌కు అవకాశం కల్పించడానికి ప్రయత్నం చేయాలి. ఇంతకు ముందు వున్నవారికేగాక, ఇప్పుడు ఆక్షన్ చేయబోతున్నాం కాబట్టి, కనీసం వెయ్యి దుకాణాలకైనా తెలంగాణా ప్రాంతంలో టాపర్స్ కో-ఆపరేటివ్ సొసైటీస్ స్థాపించుకున్న వారికి ఇవ్వాలి. ఎవరయినా, ఏ కారణాలచేతనయినా — ఇంతకు ముందువున్న సొసైటీస్ ఒకవేళ ఫంక్షన్ గాకుండా నిలిచిపోతే, లేదా ప్రభుత్వానికి వారు బకాయి పడి వుంటే, బకాయీలు చెల్లించుకున్న వారికి రెన్యువల్ చేసి, కోరిన వారికి యివ్వాలని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సోషలిజం అని మనం వల్లిస్తున్నాం. ఆ సోషలిజంలో యిదొక భాగంగా గ్రహించి, కనీసం దీనివలన కొంతమంది నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుంది కాబట్టి, మంత్రిగారు తమ సమాధానంలో కనీసం ఎన్ని సొసైటీస్‌కు మీరు యీ అవకాశం యివ్వదలచు కున్నారో సెలవివ్వవలసినదిగా నేను కోరుతున్నాను. మొత్తంమీద, యీ ఆక్షన్ సందర్భాలలో ప్రభుత్వానికి సక్రమంగా డబ్బు రాకుండా కొంతమంది పెద్దలు గట్టి ప్రయత్నం చేసి, ఒక యూనిట్‌గా ఏర్పడి, ఆ పెద్దవారంతా చిన్నవారిని—మా దయా దాక్షిణ్యాలపై ఆధారపడింది, మేము యిస్తాము, యిచ్చినట్లు తీసుకోండి, మాకు మీకు పోటీ రావద్దు పోటీ వస్తే మీకు ఏమీ దక్కకుండా చేస్తాం అని అక్కడ వుండే ఆక్షన్ చేసే అధికారులను కట్టుకుని, వారికి యింటరెస్టు వున్న దుకాణాలను తీసుకుని, అమాయకులైన పేదవారికి ఏ మాత్రం అవకాశం లేకుండా చేస్తున్నారు. బహుశా

మంత్రిగారికి యీ విషయం తెలుసో, తెలియదో. మంత్రిగారిని బ్లేమ్ చేయలేనుగాని, ప్రతి జిల్లాలలోను యీ విధంగా పెద్దమనుషులు, పొడుగు చేతల పెద్దమనుషులు వాటిని వాళ్ళ చేతుల్లో పెట్టుకుని, అటు ప్రభుత్వానికి నష్టం కలగజేస్తున్నారు ; ఇటు టాపర్స్‌కు, చిన్న దుకాణాదారులకు నష్టం చేస్తున్నారు, కాబట్టి దీనిని తొలగించడానికి జాగ్రత్తగా ప్రయత్నం చేసి, తగు చర్యలు తీసుకుని, సక్రమమైన వారిని ఆ ఆక్షన్ సందర్భంలో పెట్టి, ఆక్షన్స్ సక్రమంగా నడిపించడానికి ప్రయత్నించవలసినదిగా కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అధ్యక్షా, ఈ పద్దుపై ఇంతవరకు 25 మంది మాట్లాడారు. మాట్లాడినవారందరిలో చాలావరకు, సహకారసంఘాలు స్థాపించి, యీ గీతకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకుని, ఒకవైపున బలహీనవర్గాలకు లాభం చేకూర్చమేగాక, మరొకవైపున యీ ఆబ్కారి వ్యవహారాలలో ఏ అవినీతి ప్రబలిందని అనుకుంటున్నారో. దానిని తొలగించడానికి దోహదం చేయవలసినదిగా వారు కోరారు. చాలా సంతోషం. ప్రభుత్వంకూడ ఇంచుమించుగా యీ విషయాలన్నింటినీ దృష్టిలోపెట్టుకుని, యిటీవల అనేకసార్లు యీ సమస్యలను పరిశీలించిన తరువాత, యీ సంవత్సరం తెలంగాణాప్రాంతంలో 900 సహకారసంఘాలు, ఆంధ్రప్రాంతంలో 500 సహకారసంఘాలు వేలంలేకుండా యీ కల్లు దుకాణాలకు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. అదేప్రకారంగా వేలంద్వారా అమ్మబడే దుకాణాలలోకూడ వీలయినంతవరకు యీ పెద్ద గ్రూప్స్‌ను విడదీసి, చిన్న కాంట్రాక్టర్స్, సామాన్య ప్రజలుకూడ యీ పోటీలో పాల్గొనడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చాలామంది చెప్పారు-కొందరు పట్టేదార్లు, అక్కడక్కడ తమ పట్టా భూములలో వుండే ఈతచెట్లు, తాడిచెట్లను ఎలాంటి కారణంలేకుండా, గీతపనివారు వాటిని వుపయోగించుకోకుండా వుండాలనే ఉద్దేశంతో, కొన్ని అన్యాయాలు చేస్తున్నట్లుగా కొన్నిప్రాంతాలలో వారికి ఉపాధికూడ లేకుండా చేసిన ఉదంతాలు ప్రభుత్వానికి తెలిసినవి. అందుకొరకు, ప్రభుత్వం ఎక్సైజ్ యాక్టులోని సెక్షన్-24ను సవరించి, యీ హక్కును చాలావరకు పరిమితంచేయాలనే నిర్ణయం తీసుకున్నది. అప్పుడే యీ సవరణ చట్టాన్ని రూపొందించడం జరుగుతున్నది. చాలామంది సభ్యులు చెప్పారు- యీ గీతపనివారి సంక్షేమంకొరకు ఒక సలహాసంఘాన్ని ఏర్పాటుచేసి, వారికి అనుదినం ఎదురయ్యే సమస్యలను పరిశీలించి, న్యాయం చేకూర్చాలని చెప్పారు. ఆ విషయం ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది. తీవ్రంగా ఆలోచనచేయడం జరుగుతున్నది. ఈత చెట్లను, తాడిచెట్లను, ఇప్పుడే మన రంగదాసుగారు చెప్పినట్లుగా, చాలావరకు పోషణలేక, దానికి కావలసిననిగరాణి లేక, రాష్ట్రంలో సంఖ్య తగ్గిపోతున్నది. వాటి రక్షణ ఏర్పాట్లు చేయవలసినదిగా కొందరు కోరారు. ఆ విషయంకూడ మంత్రివర్గ ఉపసంఘం పరిశీలనచేస్తున్నది. దానికి వీలువుంటే, ఏదయినా ప్లాంటేషన్ స్కీము ప్రభుత్వం చేపట్టి, దానిని ఏర్పాటుచేయడానికి వీలువుందా, లేదా అనే ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. మొత్తంమీద సభ్యులందరూ ఒక మాట గట్టిగా చెప్పారు- రాష్ట్రంలో ఒకవైపున యీ అక్రమసార తయారవుతున్నది; మరొకవైపున కల్తీ

కల్లు వ్యాపారం విపరీతంగా జరుగుతున్నది; దీనిని అరికట్టడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవలసినదని సభ్యులందరూ కోరారు. ఈ విషయం మంత్రివర్గ ఉపసంఘం పరిశీలనలో వున్నది. ఇంతవరకు రెండుమూడుసార్లు సమావేశమై, ఈ విషయాన్ని పరిశీలించి, ఎక్సయిజ్ పోలీసు ఉన్నతాధికారులను సమావేశపరచి యీ అక్రమ సారా తయారీ, యీ కల్తీకల్లు వ్యాపారాన్ని కఠినంగా అణచివేయవలసినదిగా ఆదేశాలు యివ్వడం జరిగింది. దానిప్రకారం, ఆయాజిల్లాలలో వుండే యీ ఎక్సయిజ్ సూపరింటెండెంట్సకు, సంచార దళాలను ఏర్పాటుచేయించాము. దానికి కావలసిన వసతులు, వెహికిల్స్ వగైరాలు ఏర్పాటుచేయడం జరిగింది వారు అక్కడక్కడ టూర్లు తిరిగి పట్టుకుంటున్నారు. ఇటీవల ఒక ప్రశ్న సంపర్భంలో సభకు తెలియజేయడం జరిగింది—ఆయాజిల్లాలలో కొన్నికేసులు రిజిష్టర్ చేయించడం నేరస్థులకు విరుద్ధంగా శాసనరీత్యా చర్యలు తీసుకోవడం జరిగినది. ఇప్పుడే ఒక మిత్రులు చెప్పారు. నిజామాబాదుజిల్లాలో చాలా విపరీతంగా యీ కల్తీ వ్యాపారంవల్ల ప్రజలు చనిపోతున్నారని- వారు చెప్పడమేకాదు, నిజామాబాదుజిల్లా సెషన్స్‌జడ్జిగారు తమ తీర్పులో చెప్పారు- ఈ జిల్లాలో యీ పరిస్థితి చాలా దారుణంగావున్నదని, ప్రభుత్వం వెంటనే దృష్టిలోకి తీసుకోవాలని సెషన్స్ జడ్జిగారు వ్రాశారు, వారేకాదు, మనగవర్నరుగారు ఆ ప్రాంతం సందర్శించినప్పుడు, అక్కడి ప్రజలు ఒక మెమోరాండంద్వారా సెషన్స్‌జడ్జి వెలిబుచ్చిన దానిని గవర్నరుగారికి అందజేయడం జరిగింది. గవర్నరుగారు యీ విషయాన్ని పరిశీలించమని ప్రభుత్వాన్ని ఆదేశించారు. వెంగళరావుగారు ఇంతకుముందు హోంమినిస్టర్‌గా వున్నప్పుడు ఎక్సయిజ్ శాఖాధికారులను, పోలీసు అధికారులను సమావేశపరచి కఠినంగా ఆదేశాలుయిచ్చారు. ఆ ఆదేశాలు ప్రతిసంవత్సరం 3, 4 మాసాలు ఒకసారి ఎంతవరకు అమలుజరిగింది లేనిదీ జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో సమావేశంలో పరిశీలనచేయడం జరుగుతుంది. ఈ అక్రమ కల్తీ వ్యాపారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం తన శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నదని మనవిజేస్తున్నాను.

రామశర్మగారు మాట్లాడుతూ, యివే విషయాలు చెప్పారు. సహకార సంఘాలను స్థాపించవలసినదని, యీ సహకార సంఘాలు ప్రతిసంవత్సరం అయిదు పర్సెంట్, ఆరుంపావు పర్సెంట్ చొప్పున రెంటల్ హెచ్చింపు చేయడం న్యాయం కాదని, పరిశీలించమని చెప్పారు. ఆ విషయం మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో పరిశీలనచేయడం జరుగుతుంది. ఈ విషయమై యింతవరకూ ఏ నిర్ణయం తీసుకోబడలేదు. అబ్కారీ చెట్ల రిజర్వేషను రైట్సు పట్టాదారులకు లేకుండా చేయమని చెప్పారు అది ప్రభుత్వ ఆలోచనలోఉన్నది. సవరణ చట్టం సిద్ధంచేయడం జరుగుతోంది. నాటుసారా తయారీని అరికట్టాలంటే— ప్రభుత్వ సారా యిస్యూ ప్రయిస్‌ను కొంచెం తగ్గించినట్లయితే నాటుసారా దానంతటదే తగ్గిపోతుందని చాలామంది సభ్యులు, అనుభవం వున్నవారూ చెప్పడం జరుగుతోంది. ఈ విషయాన్ని మంత్రివర్గం ఉపసంఘం ఎజెండాలో చేర్చడం జరిగింది. పరిశీలనలో ఉన్నది. బహు తొందరగా యీ విషయంపై ఒక నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను. గ్రూపులను విడదీయమని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెద్దగ్రూపులను

విడదీసి చిన్న గ్రూపులుగా చేయాలనే నిర్ణయం చేయడం జరిగింది. గీతపారిశ్రామికులకు వారిచేత పనిచేయించుకునే కాంట్రాక్టర్లనుంచి నష్టపరిహారం యిచ్చేటట్లుగా శాసనం చేయవలసిందని కోరారు. అది ఎంతవరకూ సాధ్యమో పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను. కొసా నారాయణగారు గ్రూప్స్ విడదీసి చిన్నతరహా కాంట్రాక్టర్లుకు యీ వేలంలో పాల్గొనే అవకాశం కల్పించాలని చెప్పారు. దానిని ప్రభుత్వం అంగీకరించింది. యడ్ల గోపయ్యగారు, వెంకటరత్నంగారూ, నాగేశ్వరరావుగారూ కూడా చెప్పారు. వెంకటరత్నంగారు గాంధిగారు దేశంలో అమలుచేసిన మద్యపాన నిషేధాన్ని యీనాడు ఎత్తేశారు, అది న్యాయంకాదు, పునరాలోచనచేయాలని కోరారు. ఈ విషయాన్ని చాలాతీవ్రంగా పరిశీలించినతరువాత ఈ రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం చాలాకాలం అమలులోవున్నతరువాత దీని సక్రమనిర్వహణ సాధ్యంకాదని అక్కడకూడా మద్యనిషేధాన్ని తొలగించాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఈ స్థితిలో మూడు సంవత్సరాలు గడిచాయి. నిజంగా కాంగ్రెసువాదులకు కాంగ్రెసు ప్రభుత్వాలకు మహాత్మాగాంధిగారి సందేశాలను మరచిపోవలసిన అవసరం లేదు. కాని సమయసందర్భాలను దృష్టిలోపెట్టుకొని, సమాజంలో వస్తున్న దిగజారుడు వ్యవస్థను—ప్రభుత్వ శాసనాలనుకూడా సక్రమంగా అమలుపరచలేని దుస్థితి వచ్చిన తరువాతనే ఈ మద్యనిషేధాన్ని తొలగించడం జరిగింది.

శ్రీ సి.వి.కె. రావు :—కాంగ్రెసు ప్రభుత్వం నిస్సహాయస్థితిలో ఉన్నదన్న మాట.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—కాంగ్రెసు ప్రభుత్వం నిస్సహాయ స్థితిలోలేదు. కాంగ్రెసుప్రభుత్వం కూడా దేశంలో వుండే ప్రజల మనస్తత్వాన్ని, నైతికస్థాయిని దృష్టిలోపెట్టుకొని పరిపాలన చేయవలసివుంటుంది. దేశంలో అధికసంఖ్యాకులు........

శ్రీ సి.వి.కె. రావు :—కాంగ్రెసుప్రభుత్వం దాని మనస్తత్వాన్ని అది అర్థం చేసుకుందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ప్రజల మనస్తత్వాన్ని అర్థం చేసుకున్న తరువాతనే మూడు సంవత్సరాల క్రితం మద్యనిషేధాన్ని తొలగించవలసిన అవస్థ ప్రభుత్వానికి వచ్చింది. కిషన్‌రావుగారు ట్రీ టాక్సు పేరుతో 12 రూపాయలు వసూలు చేస్తున్నారు. పట్టాదారులకు రెండు రూపాయల చొప్పున యిస్తున్నారు. అది చాలా తక్కువ, హక్కుమాలికానా పెంచితే బాగుంటుందని సలహా యిచ్చారు. అది పరిశీలన చేయడం జరుగుతోంది. వీరప్పగారు గ్రూప్సు రద్దుచేసి సహకార సంఘాలు స్థాపించాలని, ఎక్సయిజు శాఖలో విపరీతంగా వున్న కరప్షను తొలగించాలని కోరారు. ఆ విషయాలన్నీ పరిశీలనలో ఉన్నాయి. రహ్మతల్లిగారు హైదరాబాదు పట్టణంలో జనం క్రిక్కిరిసి వున్న ప్రాంతాలలో కల్లు దుకాణాలున్నాయి. వాటిని వేరే ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. తప్పనిసరిగా దానిని గురించి పరిశీలన చేయడం జరుగుతుంది. సికిందరాబాదులో కాలేజి దగ్గర ఒక కల్లు దుకాణం ఉన్నదని, దానిని అక్కడనుంచి తీసేయాలని వైస్ ఛాన్సలరుగారు ప్రభుత్వానికి తెలిపినప్పటికి కూడా ఏమి చర్య తీసుకోలేదని వారు

అన్నారు. వైస్ ఛాన్సలరు లెటరు నాకు అందింది. నేను వెంటనే కమిషనరును వెళ్ళి ఆ స్థలం చూచివచ్చి అక్టోబరు ఒకటవ తేదీకి ముందు సన్నరీత్యా తగిన చర్య తీసుకోవలసిందని ఆదేశించడం జరిగింది. మకాప్ చూచిన తరువాత ఆ దుకాణం అక్కడనుంచి ఎత్తేసే విషయం ఆలోచన చేసి తగువైన నిర్ణయం చేస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—బస్తీలలో ఎక్కడెక్కడ యీ షాపు ఉంటాయో అవన్నీ కూడా ఎత్తేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఈశ్వరీబాయమ్మగారు చెప్పిన రీతిగా-ఎక్సైజు యాక్టు క్రింద రూపొందించబడిన రూల్సులోనే దీనిని గురించి చాలా వివరంగా ఉన్నది. ప్రజలు క్రిక్కిరిసి వున్న ప్రాంతాలలో దుకాణాలు ఉండకూడదనీ, వీలయినంతవరకూ ఆబాదీకి దూరంగా యీ దుకాణాలు ఏర్పాటు చేయాలని ఉన్నది. ఎక్కడైనా యిటువంటి విషయాలు సభ్యుల దృష్టికి వస్తే సమీపంలో వుండే ఎక్సైజు అధికారుల దృష్టికి తెస్తే వెంటనే వారు చర్య తీసుకొంటారని మనవి చేస్తున్నాను.

శ్రీమతి టి. సరోజిని పుల్లారెడ్డి :—ఎక్సైజు అథారిటీస్ దృష్టికి తెచ్చినా చర్య తీసుకోరు, ఆ కాంట్రాక్టరు డబ్బు పెట్టి పాడుకుంటాడు. ఆక్షనులో, వచ్చే సంవత్సరంవరకూ ఆగవలసి వుంటుంది. ఏమైనప్పటికీ యీ ట్విన్ సిటీస్‌లో స్త్రీలు, మంచివారు వున్నచోట కల్లు త్రాగి అల్లరులు చేయడం మంచిదికాదు కాబట్టి ఏవిధంగానైనా ఆ దుకాణాలను ఎత్తేసేటట్లు చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—గౌరవసభ్యురాలితో నాకు అభిప్రాయ భేదం లేదు. ఒకసారి ప్రారంభమైన తరువాత తిరిగి సంవత్సరాంతంలోగా వారిని డిస్టర్బ్ చేయడం సాధ్యం కావడం లేదు. ఇప్పుడు యింకా రెండు మాసాలున్నది. అక్టోబరు ఒకటవ తేదీకి కొత్త మామ్లా ప్రారంభమవుతుంది. ఈ లోపల యిటువంటి పరిస్థితులు వుంటే దయచేసి వారు దీనికి సంబంధించిన అధికారుల దృష్టికి కానీ కనీసం నా దృష్టికి కానీ తెచ్చినట్లయితే వెంటనే చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

రత్నసభాపతిగారు యీ ఎక్సైజు శాసనం చేసేటప్పుడు ఏ ఆశయంతో చేయబడిందో ఆ ఆశయం ఎంతవరకూ సాధించబడిందో ఒకసారి పరిశీలన చేయాలని చెప్పారు. నేను నూటికి నూరుపాళ్లు వారితో ఏకీభవిస్తున్నాను. ఆ శాసనం ఉద్దేశాలు, ఆశయాలూ అమలు పరచవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. వారిచ్చిన సలహాను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మనవి చేస్తున్నాను. చెంచురామయ్య గారు ఆబ్కారీ శాఖలో చాలా అవినీతి ప్రబలిందని, దానికి కారణం వర్షాభావం కాదనీ, కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లనేననీ చెప్పారు. కొంతవరకూ వారు చెప్పే విషయంలో సత్యం లేకపోవచ్చు. అధికారుల నిర్లక్ష్యం ఉంటే పరిశీలించి దానిని దూరం చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. బసప్పగారు, చిట్టినాయుడుగారు, గిరిధరరావుగారు కూడా దాదాపు యివే విషయాలు చెప్పారు గిరిధరరావుగారు మినిమం గ్యారంటి క్వాంటిటి లిక్కర్ వేలం పద్ధతులల్లో ప్రవేశ

పెట్టినది. సముచితం కాదు. దానిని పునరాలోచన చేయడం మంచిదని చెప్పారు. దానిని పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను. గిరిధరరావుగారు యిదివరలో డిఫంక్టు అయివున్న సొసైటీలను పొరపాటు వుంటే సరి చేయించి రెగ్యులరైజు చేయవలసినదిగా కోరారు. దానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. వారు మరొక మాట చెప్పారు. డిస్టిలరీలను ప్రయివేటు వ్యక్తుల చేతులలో కాని లేదా, చక్కెర ఫాక్టరీలను అనుబంధంగా కాని ఉంచడం కంటె ప్రభుత్వ పరంగా నిర్వహించడం జరిగితే సముచితంగా ఉంటుందని వారుచెప్పారు. వారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం తొలగించిన తరువాత అక్కడ ప్రభుత్వ డిస్టిలరీలు ఏమీ లేనందువల్ల అటువంటివి వచ్చేవరకు ఈ వ్యవస్థ కొంతకాలం కొనసాగవలసి ఉంటుంది. ఈ సంవత్సరం బడ్జెటులో ప్రభుత్వం 50 లక్షలు కేటాయించి కోస్తా జిల్లాలలో ఒక డిస్టిలరీని విజయవాడ వద్ద ఏర్పాటు చేయాలని నిశ్చయం తీసుకున్నది. ఆ రకంగా మనం ప్రభుత్వ డిస్టిలరీలను నిర్మాణం చేసుకుని ప్రయివేటు వ్యక్తుల సహకారం చక్కెర ఫాక్టరీల సహకారం లేకుండా ఇకముందు డిస్టిలరీలు చేసుకోడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. ఎమ్. ఆర్. న్ గారు మాట్లాడుతూ విశాఖ పట్టణంలో ఎక్సైజు శాఖలో ఉన్న అధికారులు తమ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించడం లేదని అందువల్ల అనేక సామాజిక అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. ఆ విషయం పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను. సయ్యద్‌హసన్‌గారు మాట్లాడుతూ హైదరాబాదులో ఎక్కడ చూచినా గుడంబా విపరీతంగా కనబడుతోందని ఈ గుడంబా వ్యాపారం హైదరాబాదులో కొనసాగడానికి అధికారుల ప్రోత్సాహం

شری بی - مہندر ناتھ - شری سید حسن نے دوران تقریر میں کہا کہ حیدرآباد میں جگہ جگہ گڑمبہ کا وجود محض اکسائز کے بعض عہدہ داروں کے تعاون سے ہے - جب تک حکومت اسبارے میں سختی سے پیش نہیں آتی اسکو دور کرنا ممکن نہیں - اس بارے میں میں انکو یقین دلانا چاہتا ہوں کہ اگرچہ کہ دھول پیٹھ کا گڑمبہ ایک زمانہ دراز سے حیدرآباد میں ہے اور یہ بھی صحیح ہے کہ اس گڑمبہ کے وجود سے ایک طرف تو آبکاری کے عہدہ داروں کی کارکردگی پر بات آرہی ہے - اور دوسری طرف حکومت کو برابر شکایت کا مقابلہ کرنا پڑرہا ہے - اسلئے میں یقین واثق کے ساتھ کہہ سکتا ہوں حکومت بہت جلد اس سمت میں اقدام کریگی - اور گڑمبہ کی اس کثرت کو ختم کردیا جائیگا -

شری سید حسن - ایکٹ میں ترمیم کے متعلق آپ نے کچھ نہیں کہا -

شری بی - مہندر ناتھ - وہ زیر غور ہے - سب آرڈیننٹ لجسلیشن کے ارکان نے موجودہ اکسائیز ایکٹ کے اکثر پراویژنس کی ترمیم کا مشورہ دیا - انکی تجاویز آنے کے بعد اس بارے میں اقدامات کئے جائینگے - اور معزز ممبر کا بھی مشورہ حاصل کیا جائیگا - اور کوئی رائے آپ دینا چاہتے ہیں تو دردعہ تحریر میرے پاس بھیج سکتے ہیں -

తరువాత కాజా రామనాధం గారు మాట్లాడుతూ మనం అనుకున్న ప్రకారం రాష్ట్రంలో మద్యనిషేధం తొలగించినపుడే ఆ విధంగా ఏ ప్రాంతాలలో తొలగిస్తున్నామో ఆ ప్రాంతాలలో అవినీతి పోవడమే కాక రాష్ట్రానికి కొంత ఆదాయం కూడా వస్తుందనే ఉద్దేశంతో తొలగించడం జరిగిందని దాని ఫలితం అనుకున్న ప్రకారం కాలేదని కనుక దానిని పునరాలోచన చేయవలసినదని వారు కోరారు. వేలం పాటలో పెద్ద కంట్రాక్టర్లు బినామీ పద్ధతిని అవలంబించి ఆస్థిపాస్తులు లేని కొందరి వ్యక్తులను ముందు పెట్టి వారి పేర మామ్లాలు తీసుకుని ప్రభుత్వానికి దేశానికి నష్టం చేస్తున్నా ఆ పద్ధతి అరికట్టాలని కోరారు. బినామి పద్ధతి అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తాము. ఈ సమస్య మంత్రివర్గ ఉపసంఘం పరిశీలనలో ఉంది. దీనిని ఆలోచిస్తామని వారికి తెలియచేస్తున్నాను. వారు పెద్ద గ్రూపులను విడదీయాలని అన్నారు. ఆవిధంగా చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మరొక మాట చెప్పారు. రెక్టిఫైడ్ స్పిరిట్‌కు లైసెన్సులు ఇచ్చిన సందర్భంలో లైసెన్సులు తీసుకున్నవారు ఏ పరిశ్రమలకైతే తీసుకున్నారో ఆ పరిశ్రమలను నిర్వహించడం లేదని అక్రమ సారాయి తయారు చేయడానికి ఉపయోగించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని వారు చెప్పారు. వారి అభిప్రాయంతో చాలా వరకు నేను ఏకీభవిస్తున్నాను. అందువల్లనే ఇటీవల పరిశ్రమల శాఖా మంత్రిగారు తమ బడ్జెటు ఉపన్యాసంలో మాట్లాడుతూ ఈ విషయమై చెప్పారు. పరిశ్రమల మంత్రి, నేను ఉభయులం కలిసి ఈ అక్రమ లైసెన్సులు కల వారిని పరిశ్రమల పేరుతో లక్షలాది లీటర్ల రెక్టిఫైడ్ స్పిరిట్‌ను ఏ ఉద్దేశంతో లైసెన్సు పొంది సంపాదించారో ఆ ఉద్దేశం కొరకు కాక మరొక విధంగా ఉపయోగిస్తున్నవారిని అరికట్టడానికి ప్రత్యేకమైన స్పెషల్ బాడీని పెట్టి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారు బడ్జెటు ఉపన్యాసంలో ఒక వాగ్దానం చేసారు. వచ్చే రెండు మాసాలలోగా ఎవరైతే పరిశ్రమలు లేకుండా రెక్టిఫైడ్ స్పిరిట్‌ను లైసెన్సులను పొందుతున్నారో వారిని అరికడతామని వారు చెప్పారు. ఈ వాగ్దానంతో నేను కూడా ఏకీభవిస్తున్నానని తమకు మనవిచేస్తున్నాను. ఓంకారు గారు మాట్లాడుతూ ఆదాయం పెరగాలంటే సహకార సంఘాలు రావాలని ఎవరైతే ఈ వృత్తిపైన బ్రతుకుతున్నారో వారికే వీటిలో అవకాశం ఉండాలని అన్నారు. వారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. అందుకొరకే ఈ సంవత్సరం తెలంగాణా ప్రాంతంలో 900 సహకార సంఘాలు క్రొత్తగా ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఈ సంఘాలలో చాలా వరకు గీత గీసే వారికే ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సంఘాలలో కూడా కొంత మధ్యదళారీలకు ఉపయోగపడుతున్నాయని వీటివల్ల గీత గీసే వారికి ఉపయోగం కలుగుతున్నదో లేదో పరిశీలించాలని కొంతమంది సభ్యులు తమ ఉపన్యాసాలలో చెప్పారు. అది కూడా పరిశీలిస్తున్నాము. ఈ సారి ఏ సంఘాలైతే ఏర్పాటు చేస్తున్నామో వాటిలో నూటిలో నూటికి నూరు పాళ్లు గీత కార్మికులకే అవకాశం వచ్చేట్లు చేస్తామని వారికి మనవిచేస్తున్నాను. వారు మరొక మాట చెప్పారు.

శ్రీ ఎ. వీరప్ప :—తెలంగాణాలో 900, ఆంధ్రలో 500 మాత్రమే సహకార సంఘాలు నిర్మాణం చేయడానికి కారణం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఆంధ్రలో మద్యనిషేధం పోయి మూడు సంవత్సరాలైనది. 1969 లో తీసివేసాము. తెలంగాణా ఏర్పడినప్పటి నుంచి జరుగుతోంది. అందువల్ల ఆంధ్రలో 500 సంఘాలే పెడుతున్నాం. కొందరు సభ్యులు చెప్పినట్లు, సీరా సంఘాలు పేరుతో ఇతరత్రా గీత కార్మికుల సంక్షేమార్థం ఏర్పాటు చేయబడిన సహకార సంఘాలు ఏవైతే ఉన్నాయో వాటి మార్పి టాపర్ కోఆపరేటివ్ సొసైటీలుగా ప్రోత్సహించడానికి ఎంతవరకు ఉపయోగ పడతాయో అని ఎక్స్పెరిమెంటల్ బేసిగా 500 సహకార సంఘాలు ఆంధ్రలో ప్రవేశపెట్టడం జరుగుతోంది. దీని ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి, ఉపయోగకరంగా ఉన్నాయనుకుంటే వచ్చే సంవత్సరానికి పెంచుకోవచ్చు.

శ్రీ ఎ. తిమ్మప్ప :— ఎక్స్పెరిమెంటల్‌గా కూడా అదే విధంగా డిస్ట్రిబ్యూట్ చేయవచ్చును కదా. రాయలసీమను, ఆంధ్ర రెండూ కలిపి సమానంగా రాని పరిస్థితి ఉంది.

శ్రీ ఎ. హనుమంతరావు :— ఇంతకు ముందు మద్యపాననిషేధం అమలులో ఉన్నప్పుడు కూడా ఆంధ్రప్రాంతంలో దాదాపు వేయి సహకార సొసైటీలున్నాయి. మద్యపాననిషేధం రద్దు అయినప్పుడు కూడా వాటికి అవకాశం కలుగలేదు. ఇప్పుడు ఎక్స్పెరిమెంటల్‌గా కాకుండా రాష్ట్ర తాటిబెల్లం ఫెడరేషను నుంచి అప్పులు యివ్వడం కట్టు చేయడం నష్టం కాకుండా ఉన్న సొసైటీకు ఎక్స్పెరిమెంటల్‌గా కాకుండా శాశ్వతబేసిస్ పైన అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారి అభిప్రాయంతో మాకు భేదం లేదు. ఆంధ్ర ప్రాంతం నుంచి సొసైటీలు పెట్టవలసినదని కోరుతూ వచ్చిన అర్జీల సంఖ్య చాలా తక్కువ. 500 సహకార సంఘాలు పెడదామంటే 5 వందలకంటె ఎక్కువ అర్జీలు రాలేదు. సభ్యులు చెప్పిన దానితో మాకు అభిప్రాయంభేదం లేదు. ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకుంటున్నాం. గుత్త పద్ధతి కంటె గ్రూప్ విధానం అంటె సహకార సంఘాలు అమలులోకి వస్తే ఒకవైపు అవినీతి తగ్గడమే కాకుండా కష్టజీవులు గీత కార్మికులకు న్యాయం చేకూరుతుంది అని నమ్మేవారిలో నేను ఒకడను. సంఘాలు పెట్టాలని గీతపనివారలు కోరినట్లయితే అర్జీలను పెడితే సానుభూతితో పరిశీలన చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :— అధ్యక్షా, సహకార సంఘాలను పద్ధతిని ఏర్పరుస్తున్నారు? ఎవరు ఈ గ్రామాలను సెలెక్టు చేస్తారు? డిపార్టుమెంటువారు సెలెక్టు చేస్తారా లేకపోతే కాంగ్రెసువారే సెలెక్టు చేస్తారా? ఏ పద్ధతిలో జరుగుతుంది సహకారసంఘాలను స్థాపించాలనుకున్నారు కదా ఎప్పుడు ఏర్పరుస్తారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పుడే మనవిచేశాను. సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి కొన్ని క్రయిటేరియా ప్రభుత్వం నిర్ణయించింది. క్రయిటేరియా ఏమిటంటే ఏ ఊరిలోనైనా కనీసం చెప్పుకోతగ్గ సంఖ్యలో గీతకార్మికులున్నారో ఏ ఊరికి సమీపంలో 7 మైళ్ళ లోపుగా వారికి కావలసినన్ని ఈతచెట్లుగాని తాటి చెట్లుగాని ఉంటే గీత కార్మికులు సహకార సంఘాలు పెట్టాలని ప్రభుత్వాని

కోరితే యిస్తామని ఒక పద్ధతి ఏర్పాటు చేశాము దాని ప్రకారం ఏ ప్రాంతంలో ఈ క్రియేటివిటీ క్రిందికి వస్తాయో ఆయాచోట్ల సొసైటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. సలహాసంఘం గురించి కర్తవ్య ధర్మాలు జరుగుతున్నాయి అది యిప్పుడు ప్రభుత్వ ఆలోచనలో ఉంది. మన మంత్రివర్గ ఉపసంఘ పరిశీలనలో ఉంది సలహా సంఘం గురించి నిర్ణయం తీసుకోబడుతుందని మనవిచేస్తున్నాను. చంద్రశేఖరరావుగారు శలవిస్తూ డిస్టిలరీస్ మూడు వుండగా వివరాలలో 2 మాత్రమే చూపించినారు. వారు పొరపాటు పడ్డారు. డిస్టిలరీస్ రెండే వున్నాయి. ఆల్కహాలిక్ ఫ్యాక్టరీ డిస్టిలరీ నిర్వచనం క్రిందకి రాదు కనుక డిస్టిలరీలో చేర్చలేదని మనవి చేస్తున్నాను. నిజామాబాదు జిల్లాలో కల్తీ వ్యాపారం జరుగుతున్నది. దానివల్ల అనేకమంది చనిపోయినారని చెప్పారు ఆ విషయం పరిశీలనకే తగు చర్యలు తీసుకోబడ్డాయి. రంగదాసుగారు మాట్లాడుతూ ఎక్సైజుశాఖ అనర్థాలశాఖ అని సెలవిచ్చారు. అది అనర్థాలశాఖ అని చెప్పడంలో వారి అభిప్రాయంలో బోధపడలేదు. అనర్థాలని ఏ కారణంవల్ల అంటున్నారో వివరాలు చెబితే ప్రభుత్వం తన శక్తి వంచన లేకుండా పరిశీలన చేస్తుందని వారికి మనవి చేస్తున్నాను. ఈడిగ పాయింటు ఈతచెట్ల సంఖ్య చాలా తక్కువయిపోయింది. 10% కూడా లేదు, వాటిని పెంచే ఏర్పాటు చేయవలసినదని చెప్పారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అది మంత్రివర్గ ఉపసంఘ పరిశీలనలో ఉంది. ఏదయినా ప్లాంటేషను స్కీము ఎక్సైజ్ డిపార్టుమెంటు పక్షాన తీసుకుని ఎక్కడయినా పనికిరాని భూములు గవర్నమెంటువి ఉంటే ఈ చెట్లు పెంచి ఫారెస్టు డిపార్టుమెంటులో మాదిరి గార్డులను పెట్టి చెట్ల పోషణ చేయడానికి ఎంతవరకు వీలుందో పరిశీలన చేయవలసినదని అధికారులను కోరడం జరిగింది. వారు డేటా కలెక్టు చేస్తున్నారు. తొందరగా నిర్ణయం తీసుకోబడుతుందని మనవి చేస్తున్నాను.

Sri C. V. K. Rao :—Sir, I rise on a point of order. Under Rule 257-the disposal of outstanding matters must be carried on at the appointed hour and under rule 258 no variation in the allocation of Time Order shall be made except on the request of the Leader of the House shall notify orally to the House . " The Chief Minister is absent in the House. Rule 257 reads as follows (Page 77)

> " At the appointed hour in accordance with the Allocatio nof Time Order, for the completion of a particular stage of Brill or other business the Speaker shall forthwith put every question necessary to dispose of all the outstanding matters in connection with that stage of the Bill or other business."

Now from 1-30 p. m. to 2-00 p. m. we have got to take up another subject. By 1-30 the previous business should be completed. That item is not completed. It is past 1-30 already. If the variation is to take place, under Rule 258 no variation in the Allocation of Time Order shall be made except on the request of the Leader of the House who shall notify orally to the House that there was general agreement for such variation which shall be enforced by the Speaker after taking the sense of the House. Now I come to the second point. The

Leader of the House is absent from this House and he has not made any request and therefore the Minister concerned cannot extend himself into the other business, i. e., half-an-hour discussion. That is my point of order. When once I have raised a point of order Sir, you have got to give your ruling. The Minister is encroaching into the time of the other subject. Therefore it should not be permitted.

Sri Ch. Parasuram Naidu :—Until the Leader of the House makes a request and the hon. Speaker permits he cannot speak.

Mr. Speaker :—The Leader of the House has not made any request. So that item has lapsed. It won't be there. It has automatically lapsed. So the minister is continuing.

Sri C. V. K. Rao :—Sir, the Minister cannot make two wrongs. First there is no request of the Leader of the House. Secondly he cannot encroach into the time of the other subject.

Mr. Speaker :—There is no other subject.

Sri C. V. K. Rao :—The Minister has made two mistakes. The Speaker has got to take action on that. The Speaker cannot permit a member who makes two mistakes.

Mr. Speaker :—No mistake is committed. (To the Minister) Please conclude.

Sri C. V. K. Rao :—How is it possible, Sir? Here you have to give a ruling on the point I have raised.

Mr. Speaker :—What is the point? There is no point now.

Sri C. V. K. Rao :—Under Rule 257-at the appointed hour the Speaker has got to close the subject, The Speaker has to dispose of all the outstanding matters or any other business. So 1-30 is the appointed hour. If a variation is needed then the Leader of the House must be present in the House and the Leader of the House must request the Speaker that the variation may be permitted. Then only the Speaker has got to put to the House. That is the practice which has been followed in the previous times and also the rules are very clear.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—రంగదాసు ఆఖరులో మాట్లాడుతూ అయిదున్నర కోట్ల బకాయీలను గురించి చెప్పారు. ఆ బకాయీల వసూళ్ళ విషయములో ఖచ్చితమైన ఆదేశాలు యివ్వడము జరిగింది. తప్పక వసూలుచేస్తామని మనవిచేస్తూ గౌ. సభ్యులు తమ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని యీ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker :—I shall look into the matter in detail.

Smt. J. Iswari Bai :—The rule is clear.

Mr. Speaker :—First of all you are not following the rules. You should not stand without my permission. Do not do it.

Sri C. V.K. Rao :—It is a matter of principle. Here a matter of principle is involved : whether the rule can be violated like this. The matter is very simple. You can call the Chief Minister, the Leader of the House and you remedy it. But the right to permit the rule to be violated is not fair So, you can call the Leader of the House into the House. He can seek your permission.

Smt. J Iswari Bai : –The Minister has not taken your permission and he is proceeding further.

Mr. Speaker : –I shall now put the cut motions to vote.

Sri C.V K. Rao —You call the Leader of the House and let him seek permission Why this rule should be violated? The rules cannot be made scrap of paper·

Mr. Speaker :—No rule was violated This point of order would have been valid had the Member raised it exactly at 1 30. It was not done so.

Sri C. V· K· Rao :—I am not able to understand that thing. Because 2 8 is obligatory on the part of the Leader of the House and the leader of the House cannot be condoned I have been insisting it. When the Hon'ble Speaker is here, no Member can violate the rule and the Leader of the House has not sought the permission of the Speaker and let not the Speaker give permission to the Member to violate the rule.

Mr· Speaker :—We shall see.

Sri C· V. K. Rao :—You can ask the Leader of the House to be present in the House and let him seek your permission·

Mr· Speaker :–Now I shall put the cut motions to vote.

Sri C. V. K. Rao —If that is the position I have got to protest. Are you over-ruling my contention—the contention of application of Rule 2 8? If that is so, naturally I will be permitting myself to be subjugated to get the rule violated.

Mr. Speaker :—No rule was violated in my opinion.

Sri C. V. K. Rao :—Rule 258 was violated.

Mr. Speaker :—How?

Sri C. V. K· Rao :—With due respect to the Chair .

Sri Ch. Parasurama Naidu :—If the Hon'ble Speaker permits me I will make a statement. It can kindly be seen that there is an obvious breach of the rule or violation to observe the rule. When that is so, it cannot be said that no rule is violated. If it is so, it is pattent on the face of the record, that it is an error to be corrected and it is not one to be ignored. No doubt, It has been brought a little late. But the more fact that none of us has observed or taken cognizance of it' does not give sanctity to it Hence, even now the matter can be revived and the rule may be respected. There is nothing very big. It is a matter of procedure. The Hon'ble Chief Ministe.

may be called in-and law can be made with retrospective effect—permission can also be given with re-respective effect. Therefore, we will be pleasing both the rule and also the convenience.

శ్రీ వసంతనాగేశ్వరరావు :— కాలహరణము అంతా వారే చేస్తున్నారు అధ్యక్షా,

శ్రీ సి. వి. కె. రావు :— కాలహరణము ఏమీ లేదు. ఇది చాలా ముఖ్యమైన విషయము. ముఖ్యమంత్రిగారు వచ్చి ఎక్స్‌టెన్‌షన్ ఆఫ్ టైమును కోరవచ్చును అని మొదటినుంచి నేను తమకు విన్నవిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ హౌస్ అంటే లెక్కలేనట్లు, వారి ఆర్డరు ప్రకారము నడవాలి అనేటట్లు వారు ప్రవర్తించకూడదని చెబుతున్నాను. మీరు కొన్ని సమయాలలో కన్సిడ్ చేయలేదు. అప్పుడు నాకు అవకాశము లేదు. కాని ఇప్పుడు రూ. లు 253 వయొలేట్ అవుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రత్యేకముగా ఆ వేరియేషను కోరినపుడు నేను ఊరుకొంటే ఉన్న నియమాలను కొలతప్పినట్లు అవుతాను కాబట్టి దానికి నేను బాధ్యుడు కాకుండా చూడాలని కోరుతున్నాను.

Mr. Speaker :—What is the procedure to be followed? Mr. C. V. K. Rao you better suggest.

Sri. C V. K. Rao :—Under 25³ no viriation in the allocation of time order shall be made except on the request of the Leader of the House who shall notify orally to the House that there was general agrement for such variation, which shall be enforced by the Speaker after taking the sense of the House. దీనిప్రకారము గం. 1-30 తరువాత మిగతా బిజినెస్ చేయడానికి వీలుగా అది పూర్తి అవాలి. 1-30 నుంచి అర్థగంట చర్చ పెట్టుకొన్నాము. ఏదో ప్రశ్నకు సంబంధించి చర్చకు తీసుకోవాలి. పూనుకోలేదు. అదు ఎందుకు అని ఊరుకొన్నాము. ముఖ్యమంత్రిగారు లేరు. ముఖ్యమంత్రిగారు వేరియేషను కోరినట్లయితే, దానికి తాము అంగీకరిస్తే, హౌస్ అంగీకరిస్తే తమరు పెర్మిషన్ ఇవ్వవచ్చును. అది నియమము అని మనవి చేస్తున్నాను.

Sri P. V. Narasimha Rao .—I beg to orally inform to the House that there was very general agreement for this variation and it may kindly be granted.

Mh. Speaker :—Tee House agrees, is it not?

Now I shall put the cut motions to vote.

Smt. J. Iswari Bai :—(Interruption)

Mr. Speaker :—Please resume your seat.

Mr. Speaker :—The questions is :

To reduce the allotment of Rs. 2,76,23,000 for Excise Dept by Rs. 100 For failure of Government in not putting down and eradicating the evil of production of illicit liquor and other malpractices.

Mr. Speaker :—The cut motion was negatived.

Mr. Speaker :—The question sl.

To reduce the allotment of Rs. 2,76,23,000 for Excise Dpt. by Rs. 100

ఎక్సైజ్ డిపార్టుమెంట్‌లో అవినీతి పెరిగిపోయినప్పటికి అరికట్టుటకు తగు చర్యలు ప్రభుత్వం తీసుకోనందులకు—

To reduce the allotment of Rs. 2,75,23,000 for Excise Dept. by Rs. 100/-

నాటు సారాయి తయారీని, అమ్మకాన్ని అరికట్టనందుకు—

To reduce the allotment of Rs. 2,75,23,000 for Excise Dept. by Rs. 100/-

కల్లు—సారాయి షాపులు జిల్లా కేంద్రంలో పెట్టక పోవడం తాలూకా కేంద్రాలలో పెట్టనందుకు—

To reduce the allotment of Rs. 2,75,23,000 for Excise Dept. by Rs. 100/-

గ్రూపు ఆబ్కారి ముస్తాజర్లు అక్రమంగా కల్లు అమ్మకాన్ని ప్రోత్సహించుచున్న ప్రభుత్వ చర్యకు నిరసనగా—

The cut motions were negatizved.

Mr. Speaker :—The question is.

To reduce the allotment of Rs. 2,75,23,000 for Excise Dept. by Rs 100/-

ముస్తాజర్ల బాధల లక్షలాది గీత కార్మిక కుటుంబాలకు రక్షణ కల్పించి గీత కార్మిక సహకార సంఘాలకు కల్లు మామూలా యివ్వక ముస్తాజర్లతో డప్పుడుతున్న ప్రభుత్వ చర్యకు నిరసనగా—

Mr. Speaker :—The cut motion was negatived.

Mr Speaker :—I shall now put the Motions to vote. The question is :

"That the Government be granted a sum not exceeding Rs 2,7523,000 unPer Demand No. II"—Excise Department".

"That the Government be grantep a sum not exceeding Rs. 51,69,800 under Demand No. LII—Other works.

The Motions were adepted.

Mr. Speaker :—Shall we take up the half-an-hour discussion? There would not be half au-hour discussion. Tomorrow the House will meet at 6 P. M. and there will not be question hour and even call attentions. We would discuss the Demand which is posted for temorrow. you will get the Agenda.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, స్టాఫ్ రోజూ ఉదయము 7-30 గంటలకు వస్తున్నారు. గం. 8-30 మీటింగు అయితే ఒక గంట ముందు వస్తున్నారు. రేపు 6 గంటలకు మీటింగు కాబట్టి సాయంత్రము 5 గంటలకు రావడానికి అవకాశమును కలుగజేయాలి.

Mr. Speaker :—The House now stands adjourned till 6 P. M. tomorrow.

(The House then adjournd till Half Past six of the clock on Wednesday the 26th July, 1972.)

కూడా ప్రభుత్వం నిర్ణయించింది. పునర్నవీకరించే విధానంకూడా సులభతరం చేయబడింది. సహకారసంఘాల విషయంలో సాలుసాలుకు దుకాణాల బాడుగను $6\frac{1}{4}$ శాతం చొప్పున కాకుండా 1970-71 లో 5% చొప్పున విధించటానికికూడా ప్రభుత్వం నిశ్చయించింది. అంతేకాకుండా ప్రత్యేక సౌకర్యంగా దుకాణాలను 1969-70 లో కౌలుకు ఇచ్చి 1970-71 లో సాంకేతిక కారణాలమీద పునర్నవీకరణ చేయటానికి వీలులేకుండా వున్న సంఘాలపై ప్రతికూల సమాచారం ఏదీలేనప్పుడు 1971-72 లో వాటి తేళ్ళ విషయాలన్ని పరిశీలించటానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ఆ ప్రకారంగా 1971-72 లో 1,410 దుకాణాలు గీతపనివారి సహకారసంఘాలకు కౌలుకు ఇవ్వబడ్డాయి. అందుమూలంగా లభించిన సాలుసరి మొత్తం రూ. 1.35 కోట్లు.

4. పట్టాదారులు కల్లుగీసే చెట్లను ప్రత్యేకించుకోవడం :

1968 అబ్కారీ చట్టం 21వ విభాగపు నిబంధనలను ఆధారంగా చేసుకొని చెట్ల సొంతదారులు సబబయిన కారణమేదీ లేకుండానే తమచెట్లను గీయడానికి అనుమతి ఇవ్వడంలేదు. అందుమూలంగా గీతపనివారి జీవనోపాధికి భంగంకలగడమేకాకుండా అబ్కారీ దుకాణాలు సక్రమంగా పనిచేయడానికికూడ వీలుకావడంలేదు. ఈ చిక్కును తొలగించడంకోసం ప్రజాహితందృష్ట్యా చట్టాన్ని తగురీతిగా సవరించడంద్వారా పట్టదారులు యీ హక్కును వినియోగించడంపై సబబయిన నిర్బంధాలు కొన్ని విధించడం అవసరమని భావించబడింది. ఈ విషయంలో తగుచర్య తీసుకోవడం జరుగుతున్నది. శాసనాన్ని సవరించాలని సంకల్పించబడింది.

5. సారా తయారీ, సరఫరా, తాలూకా సారా డిపోల ఏర్పాటు :

ఆంధ్రప్రాంతంలో 8 ప్రయివేటు సారాబట్టీలు ఉన్నాయి. ఇవి ప్రభుత్వంతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వ తాలూకా సారాబట్టీలకు సారా సరఫరా చేస్తున్నాయి. తెలంగాణా ప్రాంతంలోగల తాలూకా సారా డిపోల అవసరాలను తీర్చేనిమిత్తం ఆ ప్రాంతమందు నారాయణగూడా (హైదరాబాదు)లో ఒకటి, కామారెడ్డి (నిజామాబాదు)లో మరొకటి— రెండు ప్రభుత్వ సారాబట్టీలు ఉన్నాయి. కోస్తాజిల్లాలలో కొత్తగా ప్రభుత్వ సారాబట్టీ ఒకదానిని నెలకొల్పడానికి ప్రభుత్వం ఆమోదించింది. ఇందునిమిత్తం రూ. 50 లక్షల మొత్తం మంజూరు చేయబడింది.

సారాయిని రవాణాచేయడానికి, సరఫరాచేయడానికి సంబంధించిన పనులను శాఖాపరం చేయాలనే కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతంలో 107 సారాడిపోలను, తెలంగాణా ప్రాంతంలో 71 సారాడిపోలను ఏర్పాటుచేయడానికి

మంజూరుచేసింది. ఈ డిపోలు తాలూకా ప్రధాన కార్యస్థానంలో నెలకొల్పబడతాయి అప్పటివరకు ఆంధ్రప్రాంతంలో 87 డిపోలు, తెలంగాణా ప్రాంతంలో 69 డిపోలు తెరవబడ్డాయి. ఇందుకు అవసరమైన సరంజామా కొనుగోలు చేయడానికి కృషి జరుగుతున్నది. మిగతచోట్లలో వీలయినంతత్వరలో డిపోలు తెరవబడతాయి. అంతేకాకుండా తాలూకా సారాడిపోలకు క్రమబద్ధంగా ఖచ్చితంగా సరఫరాఅయ్యేట్లు చూడడంకోసం ఏర్పాట్ల పరిస్థితిని మెరుగుపరచేందుకు కూడ చర్యలు తీసుకోబడు తున్నాయి, సాధ్యమయినంతవరకు డిపోలు తాలూకా కార్యాలయ ఆవరణలో నెలకొల్పబడుతున్నాయి. తాలూకా ఆఫీసు ఆవరణలో వసతి లభ్యం కాని సందర్భాలలో అవి ప్రయివేటు భవనాలయందు నెలకొల్పబడతాయి. ఈ డిపోలను డిప్యూటీ తహసీల్దారుల హోదాగల అధికారులు నిర్వహిస్తున్నారు. వాటిపై తహసీల్దారులు పర్యవేక్షణ జరుపుతారు.

సారాబట్టీలనుండి తాలూకా డిపోలకు సారాను రవాణాచేయడంకోసం ప్రభుత్వం ఇప్పటివరకు 29 లారీలను, టాంకర్లను మంజూరుచేసింది. అక్కడ నుండి కంట్రాక్టర్లు తమ అవసరంమేరకు సారా తీసుకుంటారు. 29 లారీలు, టాంకర్లకు గాను 20 వాహనాలు నడుపబడుతున్నాయి. మిగతా 9 వాహనాలు ఇంకా వాడుక లోనికి రాలేదు.

6. భారతీయ మద్యం తయారీ, అమ్మకం :

విదేశీరకం, భారతీయ మద్యం తయారుచేయడానికి 14 డిస్టిల్లరీ యూనిట్లకు, బీరు తయారుచేయడానికి రెండు బ్రూవరీ యూనిట్లకు ఇంతవరకు లైసెన్సులు ఇవ్వబడినాయి. వీటిలో ఇంతవరకు 9 డిస్టిల్లరీలు ఉత్పత్తిని ప్రారంభించాయి. కాగా ఒక డిస్టిల్లరీ తాత్కాలికంగా పనిచేయడం మానివేసింది. మిగతా యూనిట్లు 1972-73 లో ఉత్పత్తిని ప్రారంభిస్తాయని ఆశించబడుతుంది. రెండు బ్రూవరీ యూనిట్లలోను ఒకటి ఇదివరకునుండే పనిచేస్తున్నది. రెండవది 1972-73 లో పని ప్రారంభించనున్నది.

రాష్ట్రమంతటా భారతీయ మద్యం, బీరు అమ్మకం నిర్ణీత రుసుము పద్ధతిక్రింద ఇప్పుడు క్రమబద్ధం చేయబడింది. భారతీయ మద్యం, బీరును అమ్మడంకోసం దుకాణాలకు లైసెన్సును ఇవ్వడంలో ప్రభుత్వం ఉదారవైఖరిని అనుసరిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రం మొత్తంమీద లైసెన్సులు పొందినవారు 800 మందికి పైగా ఉన్నారు. భారతీయ మద్యం, బీరునుండి అంచనావేసిన ఆదాయం మొత్తం

1972-73 లో రూ. 3.62 కోట్లు. (సుంకము, లైసెన్సు రుసుము ఇందులో చేరరాయి.)

7. అబ్కారీ పరిపాలన- అక్రమ సారా తయారీ నిర్మూలన :

అబ్కారీ పరిపాలన విజయవంతంగా నిర్వహించబడడం, అబ్కారీ ఆదాయం సక్రమంగా రాబట్టగలగడం, అక్రమ సారా తయారీని నిర్మూలనం చేయడంమీద ఎక్కువగా ఆధారపడి ఉన్నది. ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం అమలులో ఉన్న కాలంలో అక్రమంగా సారా తయారుచేయడం ఎక్కువయింది. అందుచేత ముఖ్యంగా ఆ ప్రాంతంలో యీ దురాచారాన్ని నిరోధించడానికి, నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం అవసరమైంది. ఇందుకుగాను ప్రత్యేక సంచారదళాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం 'మంజూరుచేసింది. అవి సమర్థవంతమైన సంచారదళాలుగా పనిచేయడానికి వీలుగా ఆంధ్రప్రాంతంలోని అబ్కారీ సూపరింటెండెంట్ ఒక్కొక్కరికి ఒక వాహనాన్ని సమకూర్చడం జరిగింది. ఈ దళాలు డిప్యూటీ కమీషనర్ల ఆధ్వర్యంలోఉన్న సంచారదళాలకు అదనంగా ఉంటాయి. అబ్కారీ చట్టాన్ని సమర్థవంతంగా అమలుజరపడంకోసం 1970 డిశంబరులో ఆంధ్రప్రాంతంలో ప్రభుత్వం 30 మంది సబ్-ఇనస్పెక్టర్లు, 300 మంది కానిస్టేబుళ్ళతో క్షేత్రసిబ్బందిని మంజూరుచేసింది.

అక్రమ సారా తయారీని నిరోధించే విషయంలో దాడులు జరిపేటప్పుడు పోలీసుదళం సహాయాన్ని తీసుకోవలసిందిగా అబ్కారీ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలనుకూడ జారీచేసింది. పోలీసువారి సహాయంతో జరిపే దాడులు రాష్ట్రంలోని అక్రమ సారా తయారుచేయడాన్ని నిరోధించడంలో ప్రోత్సాహకరమైన ఫలితాలను ఇచ్చాయి. అంతేకాకుండ నేరాలను సక్రమంగా దర్యాప్తుచేయడంలో తోడ్పాటు చేయగలందులకు మచ్చులను రసాయనిక విశ్లేషణ చేయడంకోసం గుంటూరు, కర్నూలు, విశాఖపట్టణంలో 3 ప్రయోగశాలలను నెలకొల్పడానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చింది.

8. కల్తీ సరుకు అమ్మకాన్ని అరికట్టడం :

కల్లులో కల్తీని అరికట్టేందుకుగాను, సమర్థవంతంగా అజమాయిషీ చేయడానికి అబ్కారీ చట్టం, నియమావళిక్రింద కఠినచర్య తీసుకోవడంతో పాటుగా, నేరస్థులపై అభియోగం తేవడానికి క్రింది అధికారులకు ప్రభుత్వం ఆదేశాలను జారీచేసింది.

అంతేకాకుండా శాఖ నిర్వహణను మెరుగుపర్చే దృష్ట్యా దీని నిర్వహణను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

# STATEMENT ON EXCISE DEMANDS FOR 1972-73

*Introduction*:

The Excise year 1971-72 (ending on 30th September, 1972) represents the 3rd year after the withdrawal of prohibition:

2. *Sale of Toddy and Arrack shops*:

In Telangana area, auctions were held, as usual for sendhi and arrack shops for the Abkari year commencing from 1st October, 1971. In all, 5,534 Toddy shops and 3,238 Arrack shops were sanctioned for auction. Out of these the number of toddy shops actually autioned was 5,534 and that of arrack shops was 3,235. The combined total rentals for toddy and arrack shops for the year 1971-72 is 11.75 crores against the corresponding figure of Rs. 11.90 crores last year. The decrease in rentals is attributed to drought conditions prevailing in the State.

In Andhra area for the Excise year 1971-72, 5,218 toddy shops and 6,347 arrack shops were sanctioned for auction. Out of these 5,025 toddy and 6.059 arrack shops were auctioned. The total combined rentals of toddy and arrack shops stood at Rs. 8.32 crores as against Rs. 9.55 crores for the previous corresponding period ended on 30th September, 1971. The decrease in rentals in Andhra are in attributed to want of bids in certain cases. Bids at Excise auctions depend on various factors including crop prospects, competition amongst bidders, control of illicit distillation etc. Presently the Government is seized the matter and measures will be taken to the extent possible to remove the causes for last year's comparatively lower bids.

3. *Lease to Co-operatives*:

As a measure of assistance to the toddy tappers a number of sendhi shops in the Telangana area of the State are being leased out to Toddy Tappers Co-operative Societies without putting them to auction. The Government also decided that during the year 1971-72, all the leases in favour of Co-operatives during the previous year should be renewed in their favour except where they had committed mal-practices or had otherwise come to adverse notice. The procedure for renewal has also been simplified. Government have also decided that the annual increment in the rental in respect of the Co-operatives should be limited to 5 per cent as against 6¼ per cent during the year 1970-71. Further as a special concession, Government had decided that societies in whose favour shops had been leased out during the year 1969-70, but in whose favour leases could not be renewed on technical grounds during the year 1970-71 should also be considered for lease during the year 1971-72, subject to the condition that they had not come to adverse notice. Accordingly for the year 1971-72 (1,410) shops were leased out to Tappers Co-operative Societies and the annual rental therefor is Rs. 1.35 crores.

4. *Reservation of the toddy trees by the pattadars*:

It has been found that taking advantage of the provision of section 24 of the Excise Act, 1968, the owners are withholding the use of their trees for tapping purposes without valid reasons thereby depriving the tappers of their livelyhood and affecting the proper functioning of the excise shops. To overcome this difficulty it has been considered necessary in the public interest to impose certain reasonable restrictions on the exercise of this right by the pattadars by amending the Act suitably. Necessary action

is being taken in this regard and it is proposed to amend the law.

5. *Manufacture, supply of arrack and establishment of taluk arrack depots*:

In Andhra area there are eight private distilleries supplying arrack to the Government Taluk Arrack Depots under an agreement made with the Government. In Telangana area, there are two Government Distilleries one at Narayanaguda (Hyderabad) and the other at Kamareddy (Nizamabad district), to cater to the needs of the taluk arrack depots in that region. The Government have approved the setting up of a Government Distillery in the Coastal districts and an amount of Rs. 50 lakhs has been sanctioned for this purpose.

When the Departmentalisation of transport and supply of arrack was taken up by the Government, sanction was accorded for establishment of 107 arrack depots in Andhra area and 71 arrack depots in Telangana area. These depots are located at taluk headquarters. So far 87 depots have been opened in Andhra area and 69 in Telangana area. Efforts are being made to procure the required equipment and the depots will be opened in the remaining places as early as possible. Further, steps are also being taken to improve the arrangements to ensure prompt and regular supply of arrack to the taluk arrack depots. As far as possible the depots are located in the taluk office premises, but they are located in private buildings if no accommodation is available in the taluk office premises. These depots are managed by the officers of the rank of Deputy Tahsildars and are under the supervision of Tahsildars.

Government have so far sanctioned 29 lorries and tankers for transport of arrack from the distilleries

to the taluk depots where from the contractors draw their requirements. Out of 29 lorries and tankers 20 vehicles have been put into operation, while the remaining 9 have yet to be commissioned.

6. *Manufacture and sale of Indian Liuqor and Beer*:

Fourteen Distillery Units for manufacture of Indian made Foreign liquor and two brewery units for manufacture of Beer have so far been licenced. Of these, 9 distilleries have so far gone into production while one distillery stopped functioning temporarily. It is expected that the remaining units will go into production during 1972-73. Of the two Brewery units, one is already functioning and the other is likely to go into production during 1972-73.

Sale of Indian Liquors and Beer throughout the State is now regulated under the fixed fee system. The Government have been following a liberal policy in the licensing of shops for sale of Indian Liquor and Beer. There are at present over 800 licences for the whole State. The total estimated revenue from Indian Liquor and Beer for 1972-73 is Rs. 3.62 crores (including duty and licence fee).

7. *Excise Administration and Eradication of illicit distillation*:

The success of excise administration and the proper realisation of excise revenue depends largely on the eradication of illicit distillation. In the Andhra area of the State, particularly where illicit distillation had taken root during the prohibition period, special steps have been found necessary to control and put down this evil. Government have sanctioned a special flying squad, equipped with a van, to be attached to each Excise Superintendent in the Andhra area of the State to function as an effective mobile striking force,

These are in addition to the flying squads attached to the Deputy Commissioners. In December, 1970, the Government also sanctioned a substantial increase in the field staff consisting of the posts of 30 Sub-Inspectors and 300 Constables in the Andhra area of the State for effective enforcement of the Excise Act.

The Government have also issued the instructions to the Excise Officers to take the assistance of the police force in undertaking joint raids to check illicit distillation. The results of such joint raids have been very encouraging in bringing down the evil of illicit distillation in the State. Further with a view to facilitating the prompt investigation of offences, Government have sanctioned the establishment of three Laboratories for Chemical analysis of samples at Guntur, Kurnool and Visakhapatnam.

8. *Check against sale of adulterated stuff*:

With a view to put down adulteration of toddy, the Government have issued instructions to the subordinate officers for effective supervision as well as to take stern action under Excise Act, and Rules and also to prosecute the offenders.

The Government are eventually reviewing the functioning of the department with a view to effecting improvements in its working.